# భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

జిల్లా ఎస్పీ నితికా పంత్,

- వరద ఉధృతి సమయంలో వాగులు, వంతెనలు దాటొద్దు
- తుంపెల్లి, గుండి వాగుల వద్ద ఎస్పీ అప్రమత్తత సూచనలు
- వరద ముంపు ప్రాంతాల్లో పోలీసులు అప్రమత్తం.. ప్రజలు సహకరించాలి
- వాతావరణ హెచ్చరికల నేపథ్యంలో జిల్లా ప్రజలకు పోలీసు శాఖ కీలక సూచనలు



ఆసిఫాబాద్ ( వుదయం ప్రతినిధి ) : జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలు, వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల దృష్ట్యా జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ నితికా పంత్, సూచించారు.ఆసిఫాబాద్ లోని తుంపెల్లి వాగు, గుండి వాగులను పరిశీలించి, పోలీస్ సిబ్బందికి, రెవెన్యూ సిబ్బందికి వరద తగ్గిన తర్వాతే ప్రజలు దాటేందుకు అనుమతి ఇవ్వాలని వరద అధికంగా ఉన్న సమయంలో రాకపోకలు నిలిపివేయాలని, భద్రత చర్యలకు సంబంధించిన సామాగ్రి అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రానున్న నాలుగు రోజుల పాటు జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యవసరం అయితే తప్ప బయటకు వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వాగులు, వంకలు, చెరువులు, నదులు, కల్వర్టులు, లో-లెవల్ బ్రిడ్జిల వద్దకు వెళ్లకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రాంతాల్లో ప్రయాణాలు చేయవద్దని, పోలీసు శాఖ ప్రజల భద్రత కోసం వరద ప్రభావిత ప్రాంతాలు, లో-లెవల్ బ్రిడ్జిల వద్ద ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే డయల్--100 లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించి పోలీసు సేవలను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.

ప్రజలకు పోలీసు శాఖ సూచనలు

- ఉధృతంగా ప్రవహిస్తున్న నీటిలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ దిగవద్దు.
- చేపల వేట కోసం వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లవద్దు.
- నీటిలో మునిగిపోయిన కల్వర్టులు, వంతెనలు లేదా వాగులను దాటేందుకు ప్రయత్నించవద్దు.
- పశువులను మేతకు తీసుకెళ్లే వారు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలి.
- విద్యుత్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ తీగలకు దూరంగా ఉండి వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలి.
- వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు నీటి ప్రవాహాలు, విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలి.
- శిథిలావస్థలో ఉన్న లేదా కూలిపోయే ప్రమాదం ఉన్న ఇళ్లలో నివసించవద్దు.
- అత్యవసరం కాని దూర ప్రయాణాలను వాయిదా వేసుకోవడం మంచిది.
- వాహనాల్లో అనుమతించిన పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించవద్దు.
- సెల్ఫీలు, రీల్స్ లేదా ఇతర వినోదాల కోసం వరద ప్రాంతాలు, వాగులు, చెరువులు, జలపాతాల వద్దకు వెళ్లి ప్రాణాలను ప్రమాదంలో పెట్టుకోవద్దు.

జిల్లా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండి పోలీసు శాఖ, రెవెన్యూ శాఖ మరియు ఇతర ప్రభుత్వ శాఖల సూచనలను తప్పనిసరిగా పాటించాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



## పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

నీటి మట్టం 1453.10 అడుగులకు చేరిక.. 5,377 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు

నాగిరెడ్డిపేట్, జూలై 29(వుదయం): పోచారం ప్రాజెక్టులోకి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం ఉదయం 6 గంటల నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 1453.10 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం (ఫీ॥) 1464.00 అడుగులు కాగా, ప్రస్తుతం 0.470 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 1.820 టీఎంసీలు. ఇందులో డెడ్ స్టోరేజ్ 0.175 టీఎంసీలు, లైవ్ స్టోరేజ్ 1.645 టీఎంసీలుగా ఉంది.ప్రాజెక్టులోకి సగటున 5,377 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, కాలువలకు ఎలాంటి నీటి విడుదల (కెనాల్) లేదు. అలాగే సర్‌ప్లస్ గేట్ల ద్వారా కూడా నీటిని విడుదల చేయడం లేదు. అధికారులు ప్రాజెక్టు నీటి మట్టాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## పోచారం ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు

నీటి మట్టం 1453.10 అడుగులకు చేరిక.. 5,377 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదు



నాగిరెడ్డిపేట్, జూలై 29(వుదయం):పోచారం ప్రాజెక్టులోకి వరద నీటి ప్రవాహం కొనసాగుతోంది. బుధవారం ఉదయం 6 గంటల నాటికి ప్రాజెక్టు నీటి మట్టం 1453.10 అడుగులకు చేరుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం (ఫీ॥) 1464.00 అడుగులు కాగా, ప్రస్తుతం 0.470 టీఎంసీల నీరు నిల్వ ఉంది. మొత్తం సామర్థ్యం 1.820 టీఎంసీలు. ఇందులో డెడ్ స్టోరేజ్ 0.175 టీఎంసీలు, లైవ్ స్టోరేజ్ 1.645 టీఎంసీలుగా ఉంది.ప్రాజెక్టులోకి సగటున 5,377 క్యూసెక్కుల నీరు చేరుతుండగా, కాలువలకు ఎలాంటి నీటి విడుదల (కెనాల్) లేదు. అలాగే సర్‌ప్లస్ గేట్ల ద్వారా కూడా నీటిని విడుదల చేయడం లేదు. అధికారులు ప్రాజెక్టు నీటి మట్టాన్ని నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

## ఉప్పొంగి ప్రవహిస్తున్న చంద్రుపల్లి వాగు



భూపాలపల్లి జులై 29(వుదయం విలేకరి): భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో మంగళవారం రాత్రి నుంచి కురుస్తున్న ఎడతెరిపి లేని భారీ వర్షాలకు మండలంలోని చంద్రుపల్లి వాగు ఉప్పొంగి ప్రవహిస్తోంది. వాగు నీరు రహదారిపైకి చేరడంతో రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి.వాగు ఉధృతి ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులు, వాహనదారులు ప్రాణాలకు తెగించి వాగును దాటేందుకు ప్రయత్నిస్తున్నారని స్థానికులు తెలిపారు పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకు ఈ మార్గంలో ప్రయాణించకుండా ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించే విధంగా చర్యలు చేపట్టాలని భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వాగులు, వంకలు, చెరువుల సమీపానికి వెళ్లకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

## నేడు పర్వతగిరి మండల పరిషత్ సమీక్షా సమావేశం

- మండల శాఖ అధికారులు వివరాలతో హాజరుకండి
- పర్వతగిరి ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్



పర్వతగిరి, జులై 29 ( వుదయం ప్రతినిధి ): పర్వతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో జులై నెల 30న పర్వతగిరి మండలపరిషత్ నమీక్షా సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఓ మాలోత్ శంకర్ నాయక్ బుధవారం ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 10 మండల ప్రత్యేక అధికారి అధ్యక్షతన సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు మండలంలో నిర్వహించే అభివృద్ధి,సంక్షేమ పథకాల పురోగతి,వివిధ అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహిస్తామని పేర్కొన్నారు. మండలంలోని 33 గ్రామ పంచాయతీల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు, ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా ప్రజాప్రతినిధులు మండల స్థాయి అధికారులు సకాలంలో హాజరు కావాలని ఎంపీడీఓ కోరారు.

## నిల్వ ఉన్న వర్షపు నీరును తొలగింపు చర్యలు చేపట్టిన సర్పంచ్ మోహన్ రెడ్డి



భూపాలపల్లి జులై 29(వుదయం విలేకరి): భారీ వర్షాల కారణంగా కాళేశ్వరం గ్రామంలోని గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టీ కాలనీలో లోతట్టు ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వ ఉండడంతో స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వెంటనే గ్రామ సర్పంచ్ శ్రీ వెన్నపు రెడ్డి మోహన్ రెడ్డి చర్యలు చేపట్టడం జరిగింది జేసీబీ సహాయంతో కాలువలను శుభ్రపరిచి, నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి,

చెత్తను తొలగించి వర్షపు నీరు సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సయ్యద్ ఇమ్రాన్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## అకాల వర్షాలకు వెల్డింగ్ షాప్ పై కూలిన భారీ వృక్షం





మహాదేవపూర్ జులై 29(వుదయం ప్రతినిధి) మహాదేవపూర్ మండలంలో గత ?రెండు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు మహాదేవపూర్ మండలకేంద్రంలో బుధవారం భారీ వృక్షం అకస్మాత్తుగా నేలకూలడంతో రేకులతో నిర్మించుకున్న వెల్డింగ్ షాపు పూర్తిగా ధ్వంసమవ్వగా, దానిని ఆనుకుని ఉన్న నివాస గృహం ముందర అమర్చిన రేకులు కొద్దిగా దెబ్బతిన్నాయి. అదృష్టవశాత్తు నివాస గృహానికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.వర్షం పడుతున్న సమయంలో ఒక్కసారిగా చెట్టు విరిగిపడటంతో వెల్డింగ్ షాపు పూర్తిగా దెబ్బతిని లోపల ఉన్న సామాగ్రి పాడైందని షాపు యజమాని ఆయాజ్ ఆవేదనతో తెలిపారు తన కుటుంబ జీవనోపాధికి ఆధారమైన షాపు కళ్లముందే ధ్వంసం కావడంతో షాపు యజమాని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం స్పందించి తనకు ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరారు

## చంద్రుపల్లిలో డ్రైనేజ్ సమస్య పరిష్కారంకు చర్యలు



మహాదేవపూర్ జులై 29(వుదయం ప్రతినిధి):మహాదేవపూర్ మండలం చంద్రుపల్లి గ్రామంలో చాలా కాలంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న డ్రైనేజ్ సమస్యకు గ్రామ సర్పంచ్ పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టారు గ్రామంలో మురుగు నీరు నిల్వ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుండగా సమస్యను గుర్తించిన సర్పంచ్ స్పందించి జేసీబీ సహాయంతో మురుగు కాలువలను శుభ్రం చేయించి నీటి పారుదలను సక్రమంగా ఏర్పాటు చేశారు.డ్రైనేజ్ వ్యవస్థను పునరుద్ధరించడంతో నిల్వ ఉన్న మురుగు నీరు బయటకు వెళ్లి గ్రామంలో పారిశుద్ధ్య పరిస్థితులు మెరుగుపడ్డాయి.

## గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా నిర్వహించిన దివ్య సాయి ట్రస్ట్



మధిర, జూలై 29 (వుదయం ప్రతినిధి): మధిర మండల పట్టణ పరిధిలోని పలు దేవాలయాల్లో బుధవారం గురుపౌర్ణమి వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ దివ్య షిర్డీ సాయిబాబా దేవాలయంలో నిర్వహించిన వేడుకలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఆలయ ట్రస్ట్ ఆధ్వర్యంలో, ట్రస్ట్ నిర్వాహకులు పబ్బతి వెంకట రవికుమార్ కుటుంబ సభ్యుల సహకారంతో జరిగిన కార్యక్రమాలకు వేలాదిమంది సాయిభక్తులు హాజరయ్యారు.ఉదయం కాగడ హారతితో ప్రారంభమైన వేడుకల్లో మంగళస్నానం, పంచామృతాభిషేకం, ప్రత్యేక పూజలు, వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారికి సర్వాంగ సుందర అలంకరణ నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేసి భక్తులకు స్వామివారి ఆశీర్వచనాలు అందజేశారు.ఈ సందర్భంగా నిర్వహించిన 29వ వార్షికోత్సవ మహా అన్నదానం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. మధిరతో పాటు పరిసర గ్రామాల నుంచి తరలివచ్చిన సుమారు 11 వేల మంది భక్తులు అన్నదానంలో పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. షిర్డీ సాయి ఆలయాన్ని ట్రస్ట్ నిర్వాహకులు పబ్బతి వెంకట రవికుమార్, ప్రశాంత్ ఆధ్వర్యంలో ఘనంగా గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి.ఈ సందర్భంగా పబ్బతి వెంకట రవికుమార్ మాట్లాడుతూ, ప్రతి ఏడాది గురుపౌర్ణమి వేడుకలను సాయిబాబా ఆశీస్సులతో వైభవంగా నిర్వహిస్తున్నామని, భక్తులకు మహా అన్నదానం నిర్వహించడం తమ అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. మధిర పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో సాయిభక్తులు విచ్చేసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారని చెప్పారు.

## సాయినగర్ సాయిబాబా మందిరంలో ఘనంగా గురుపౌర్ణమి - భక్తులకు మహా అన్నదానం





హనుమకొండ టౌన్, జూలై 29 (వుదయం ప్రతినిధి) : గురుపౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని హనుమకొండ సాయినగర్‌లోని శ్రీ షిర్డీ సాయి సేవా సమాజ్ ఆధ్వర్యంలో జూలై 29న మహా అన్నదాన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ (అడ్మిషన్స్) తుంగతుర్తి శేషగిరిరావు, వరలక్ష్మి దంపతులతో పాటు సాయి నిఖిత, సాయి మాన్విత, మౌర్య శశాంక్ ల సహకారంతో భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు.

?ఈ కార్యక్రమంలో సాయి సేవా సమాజ్ సభ్యులు మాట్లాడుతూ... గురుపౌర్ణమి రోజున “అన్నదానం మహాదానం” అనే స్ఫూర్తితో సాయిబాబా భక్తులకు సేవ చేయడం ఎంతో సంతోషాన్ని, తృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఈ వేడుకల్లో సాయి సేవా సమాజ్ ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

## దేవస్థానం పునర్నిర్మాణ టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ పూజలు



మహాదేవపూర్ జులై 29(వుదయం ప్రతినిధి ): మహాదేవపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలోని కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానం పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా శ్రీ శివరామ ఓ కంపెనీ వారు టెండర్ దక్కించు కున్నందున ప్రత్యేక పూజలు నిర్వహించారు అదే క్రమంలో పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి ఎస్. మహేష్, కాంట్రాక్టర్ లు మరియు ఆర్ అండ్ బీ అధికారులు ఆలయ ధర్మకర్తలు జి.సత్యనారాయణ ఎస్.సీతయ్య , దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## సత్తుపల్లి లో ఉమెన్ షెల్టర్ హోమ్ - స్త్రీ శక్తి సదన్ గ్రామ వికాస్ వసతి గృహ భవనం ను ప్రారంభించిన: ఎమ్మెల్యే మట్టా దంపతులు.



సత్తుపల్లి జులై 29 ( వుదయం ప్రతినిధి) సత్తుపల్లి మున్సిపాలిటీలో ఉమెన్ షెల్టర్ హోమ్ - స్త్రీ శక్తి సదన్ గ్రామ వికాస్ వసతి గృహ భవనం ను ప్రారంభించిన .. సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ డాక్టర్ మట్టా రాగమయి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఈ వసతి గృహం లో ఒంటరి మహిళలకు, బ్రతకటానికి ఏటువంటి ఆధారం లేని వారు, మానసిక బాధలు వున్న వారు, దివ్యంగులకు మరియు ఇతర పరిస్థితి లు బట్టి వారికి ఉమెన్ షెల్టర్ హోమ్ ఏర్పాటు చెయ్యటం జరిగింది అని నిర్వాహకులు తెలియజేసారు.....అంతే కాకుండా భార్య భర్తలు మధ్య విబేధాలు ఉన్నట్లు ఐతే వారికి కౌన్సిలింగ్ సెంటర్ కూడా ఇందులో ఏర్పాటు చెయ్యటం జరిగింది అని తెలిపారు..ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహన బేగం, వైస్ చైర్మన్ జొంతు సుమలత, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, 4 వ వార్డు కౌన్సిలర్ గ్రాండ్ మౌలాలి, కౌన్సిలర్ తోట సుజల రాణి, ఉమెన్ షెల్టర్ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, ఫౌండర్ సూర్యనారాయణ, సీఐ రూరల్, ఎస్.వీరప్రసాద్ సెక్రటరీ అసూరి, ప్రభావతి,సత్తుపల్లి మున్సిపల్ కౌన్సిలర్స్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు వల్లగుళ్ల నరసింహ రావు,కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం చెక్కును అందచేసిన సిపి



వరంగల్ క్రైం, జూలై 29 (వుదయం ప్రతినిధి) : ఆకస్మికంగా మరణించిన హోంగార్డ్ కుటుంబానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపిఎస్ చేతుల మీదుగా ఐదు లక్షల ఆర్థిక సాయం చెక్కును బుధవారం సీపీ కార్యాలయంలో అందజేశారు. రాష్ట్ర పోలీస్ శాఖకు సహాయ సహకారాలను అందిస్తున్న హోంగార్డ్స్ ఆకస్మికంగా గాని లేదా ప్రమాదాల్లో మరణిస్తే సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకొని, మరణించిన హోంగార్డ్ కుటుంబాలకు ఐదు లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించాలని రాష్ట్ర పోలీస్ విభాగం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలో హోంగార్డ్ గా విధులు నిర్వహిస్తూ గత ఏడాది ఆకస్మికంగా మరణించిన పి. శ్రీనివాస్ రెడ్డి భార్యకు పోలీస్ కమిషనర్ ఆర్థిక చెక్కును అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు డీసీపీ శ్రీనివాస్, హోంగార్డ్స్ ఆర్ ఐ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# వైభవంగా రమణేశ్వరం గురుపూర్ణిమ మహోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా. 29 జులై 2026 . రమణేశ్వరంలో గురుపూర్ణిమ మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులు విచ్చేసి సిద్ధగురు శ్రీ రమణానంద మహర్షి వారి దివ్య దర్శనం పొందారు. ఈ సందర్భంగా సిద్ధగురు మాట్లాడుతూ, గురుపూర్ణిమకు ఎంతో విశిష్టమైన ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉందని వివరించారు. భగవాన్ బుద్ధుడు జ్ఞానోదయం పొందిన అనంతరం తన తొలి ధర్మోపదేశాన్ని కాశీ సమీపంలోని సారనాథ్‌లో ఈ పౌర్ణిమ రోజునే అందించారని, అందువల్ల ఈ రోజును గురుపూర్ణిమగా కూడా ఆచరిస్తున్నామని తెలిపారు. ప్రతి వ్యక్తి తన సద్గురువును భక్తిశ్రద్ధలతో ఆరాధించడంతో పాటు పరమశివుడిని, భగవాన్ బుద్ధునినీ ఈ పవిత్ర దినాన పూజించాలని సూచించారు. గురుపూర్ణిమ వేడుకల్లో భాగంగా సిద్ధగురు భక్తులతో కలిసి సామూహిక ధ్యానం నిర్వహించారు. అనంతరం పంచకుండాత్మక హవనం, భగవాన్ బుద్ధునికి అభిషేకం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించబడింది. ఈ సందర్భంగా వేలాదిమంది భక్తులకు అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు. కుండపోత వర్షం కురిసినప్పటికీ భక్తుల ఉత్సాహం ఏమాత్రం తగ్గలేదు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా వేలాదిమంది రమణేశ్వరానికి చేరుకుని సిద్ధగురు వారి ఆశీస్సులు స్వీకరించి ఆధ్యాత్మిక ఆనందంతో తమ ఇళ్లకు తిరిగి వెళ్లారు.

# పచ్చలకట్ట సోమేశ్వరాలయంలో గురుపౌర్ణమి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా. 29 జూలై 2026. శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో అంగరంగ వైభవంగా వ్యాస గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి పెద్ద ఎత్తున ప్రత్యేక అభిషేకాలు అలంకరణ కార్యక్రమం శ్రీ పచ్చల కట్ట సోమేశ్వర స్వామి ఆలయంలో ఆలయ కమిటీ చైర్మన్ కొల్లూరి రాజు ఆలయ ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ గారి ఆధ్వర్యంలో వ్యాస గురు పౌర్ణమి సందర్భంగా శ్రీ మేధా దక్షిణామూర్తి స్వామి వారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేశారు ఈ కార్యక్రమంలో 24వ వార్డు కౌన్సిలర్ చల్లగురుగుల కృష్ణవేణి రఘుబాబు గారు దేవరకొండ నరసింహ చారి పోత్నాక్ శ్రీధర్ గారు బెల్లంకొండ సురేష్, ప్రతి సాహో రమేష్ మాచర్ల వినయ్ పల్లెర్ల నవీన్ గారు భక్తులు పాల్గొన్నారు

# ప్రజల భాగస్వామ్యంతో జలసిరి విజయం



యాదాద్రి భువనగిరి జిల్లా. బుధవారం గుండాల మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లడుతూ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపడుతున్న జలసిరి కార్యక్రమంపై అధికారులు, ప్రజాప్రతినిధులకు అవగాహన కల్పించారు. ఎల్ నినో ప్రభావం కారణంగా రాబోయే రోజుల్లో నీటి కొరత ఏర్పడే అవకాశాలు ఉన్నందున ముందస్తు చర్యలుచేపట్టడం అత్యంత అవసరమన్నారు. "ప్రతి ఇంటికి ఇంకుడు గుంత -- ప్రతి రైతుకు పంట కుంట -- ప్రతి అనే లక్ష్యంతో అధికారులు,ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలనిసూచించారు.మండలంలోని ప్రతి ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రతి వ్యవసాయ పొలంలో పంట కుంటల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అలాగే భూగర్భ జలాల మట్టాన్ని పెంచేందుకు బోర్‌వెల్ రీచార్జ్ పిట్స్, గ్రామాల్లో సోక్ పిట్స్ నిర్మాణాన్ని ప్రత్యేక కార్యక్రమంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు జలసిరి కార్యక్రమంలో చురుకుగా భాగస్వాములు కావాలని, గ్రామాల్లో ప్రజలకు నీటి సంరక్షణపై విస్తృతంగా అవగాహన కల్పించాలని కోరారు. నీటి వనరుల పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని, ప్రజల భాగస్వామ్యంతోనే శాశ్వత ఫలితాలు సాధ్యమవుతాయని తెలిపారు.అదనంగా గ్రామాల్లో ఘన వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించేలా అధికారులు, సర్పంచులు ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాణిక్యేశ్వరి మాత పుట్టినరోజును ఆశ్రమంలో ఘనంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు

**నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అశోక్ రెడ్డి**
**ఆశ్రమ ప్రధాన కార్యదర్శి దేశ గంగాధర్ స్వామి**
**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జులై 29**



నల్గొండ పట్టణ కేంద్రంలో గంధంవారిగూడెంలో నిర్వహించబడిన ఓంకార స్వరూపిణి శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత పుట్టినరోజు వేడుకలు ఆశ్రమంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నల్లగొండ రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ ఆర్డీవో అశోక్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆశ్రమ ప్రధాన కార్యదర్శి దేశ గంగాధర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాతగారి దివ్య పాదుకలకు ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. దత్తాత్రేయ స్వరూపిణిగా భక్తులు కొలిచే శ్రీశ్రీశ్రీ జగద్గురు బాలయోగిని మాణిక్యేశ్వరి మాత జీవితం, తపస్సు, ఆధ్యాత్మిక సేవలు భక్తులకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాకర్ రావు, జగ్జీవన్ రెడ్డి, నాగిరెడ్డి, విశాల్, వెంకట్ రాములు, రాజు, విద్యాసాగర్, కంది సూర్యనారాయణ, గోవర్ధన్, చింత ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆశ్రమ కమిటీ సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజా కార్యక్రమాలను విజయవంతం చేశారు. ఈ సందర్భంగా దేశ గంగాధర్ స్వామి మాట్లాడుతూ, మాణిక్యేశ్వరి మాత దివ్య ఆశీస్సులు అందరికీ లభించాలని, ఆధ్యాత్మిక మార్గంలో భక్తులకు శాంతి, సద్బుద్ధి కలగాలని ఆకాంక్షించారు

# వినియోగదారుల మన్ననలు పొందాలి

**–ఎస్ఎస్ వుడెన్ ఫర్నిచర్ షాపు ప్రారంభించిన సర్వోత్తమ్ రెడ్డి, నివేదిత లక్షాధి**



సూర్యాపేట జూలై 29 వుదయం ప్రతినిధి వినియోగదారుల మన్ననలు పొందాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాధి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో 60 ఫీట్ రోడ్డులోని పాత స్నేహ చికెన్ సెంటర్ భవనంలో ఎస్ఎస్ వుడెన్ ఫర్నిచర్ షాపును వారు ప్రారంభించారు. స్థానికంగానే నాణ్యమైన ఫర్నిచర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట పట్టణం వ్యాపార రంగంలో వేగంగా అభివృద్ధి చెందుతోందని, స్థానికంగా నాణ్యమైన ఉత్పత్తులు అందించే సంస్థలకు ప్రజలు మంచి ఆదరణ కల్పిస్తున్నారని తెలిపారు. ఎస్ఎస్ వుడెన్ ఫర్నిచర్‌లో సొంత తయారీతో ఇంటికి అవసరమైన అన్ని రకాల వుడెన్ ఫర్నిచర్ అందుబాటులో ఉండటం అభినందనీయమన్నారు. హైదరాబాద్, విజయవాడ వంటి నగరాలకు వెళ్లకుండానే ఆధునిక డిజైన్లలో నాణ్యమైన ఫర్నిచర్‌ను సూర్యాపేటలోనే పొందే అవకాశం కల్పించడం వినియోగదారులకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. పాల్గొన్నవారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, జహీర్, స్థానిక కౌన్సిలర్ తాహిర్, నాయకులు అబ్దుల్ రహీం, గునగంటి సతీష్, తంగెళ్ల కర్ణాకర్ రెడ్డి, ఫరూక్, ఆలేటి మాణిక్యం, దారపునేని శ్రీనివాస్ రావు, వల్లెం శేఖర్, రేపాల శ్రీనివాస్, వెంకట కృష్ణారావు, శ్రీనివాస్ రెడ్డి, నిర్వాహకులు వేమూరి సింధు కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ పట్టణంలోని ముషంపల్లి సాయి నగర్ కాలనీలో గురుపౌర్ణిమ వేడుకలు

**మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు**
**నల్లగొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి జులై 29**



నల్గొండ పట్టణ కేంద్రంలో శివాజీనగర్, ముషంపల్లి రోడ్డులోని సాయిబాబా దేవాలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువుల ఆశీస్సులు సమాజ అభ్యున్నతికి మార్గదర్శకమని, సర్వ మానవాళికి అమూల్యమైన జ్ఞాన సంపదను అందించిన మహర్షి వ్యాసుడి జయంతిని పురస్కరించుకుని గురుపౌర్ణిమను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు మేయర్ పేర్కొన్నారు. అనంతరం మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి దంపతులు కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ గుమ్ముల మోహన్‌రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, అధ్యక్షుడు స్వర్ణ దామోదర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. సాయిబాబా మందిర కమిటీ చైర్మన్ బుర్రి భూపతిరెడ్డి వైస్ చైర్మన్ గొర్రె సుదర్శన్‌రెడ్డి సిరిగిరి శ్రీనివాస్‌రెడ్డి కార్యనిర్వహణ అధ్యక్షుడు యర్రబెల్లి కోటిరెడ్డి ప్రధాన కార్యదర్శి జాలిపర్తి నాగేశ్వరరావు, గుండగోని పరమేష్, మాదగోని రాములు సంయుక్త కార్యదర్శులు చందా జగదీశ్వర్ నిర్వహణ కార్యదర్శి, బుర్రి వెంకట్‌రెడ్డి కోశాధికారి, కట్టా దశరథరెడ్డి న్యాయ సలహాదారు తదితరులు పాల్గొన్నారు. వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకలు భక్తిశ్రద్ధలతో కొనసాగాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని సాయిబాబా ఆశీస్సులు పొందారు.

# బీజేపీ చండూరు మున్సిపల్ అధ్యక్షుడిగా భూతరాజు శ్రీహరి

చండూరు,జూలై 29(వుదయం): భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చండూరు మున్సిపల్ అధ్యక్షుడిగా భూతరాజు శ్రీహరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆయన నియామకాన్ని ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా భూతరాజు శ్రీహరి మాట్లాడుతూ... తనపై నమ్మకంతో మున్సిపల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగిడి మనోహర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దూడల భిక్షం గౌడ్, దోనూరి వీరారెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధికార ప్రతినిధి బొమ్మరిబోయిన రాజు ముదిరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు శాగా చంద్రశేఖర్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కల రాజు యాదవ్, నాయకులు కోమటి వీరేశం, సోమ నరసింహ, బొబ్బిలి మనోహర్ రెడ్డి, చండూర్ మండల అధ్యక్షుడు ముదిగొండ ఆంజనేయులు, జిల్లా నాయకులు నకరికంటి లింగస్వామి గౌడ్, అనేపర్తి యాదగిరిలకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి నాయకుడి నుంచి పార్టీ మున్సిపల్ అధ్యక్షుడిగా... శ్రీహరికి గతంలో విద్యార్థి విభాగం (ఏబీవీపీ) చండూరు టౌన్ సెక్రటరీగా, బాగ్ కో–కన్వీనర్‌గా, బాగ్ కన్వీనర్‌గా మరియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా విద్యార్థి ఉద్యమాల్లో కీలక పాత్ర పోషించిన అనుభవం ఉంది. ఆ తర్వాత బీజేపీలో చేరి చండూరు మండల ప్రధాన కార్యదర్శిగా, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడిగా, బీజేవైఎం స్టడీ సర్కిల్ రాష్ట్ర కన్వీనర్‌గా మరియు బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యుడిగా విభిన్న హోదాల్లో సేవలు అందించారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తా... పార్టీ బూత్ స్థాయి నుంచి ప్రతి కార్యకర్తను సమన్వయం చేసుకుంటూ చండూరు మున్సిపాలిటీ పరిధిలో బీజేపీని బలోపేతం చేయడానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని శ్రీహరి ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జలకళ సంతరించుకున్న తాలిపేరు ప్రాజెక్టు

**19 గేట్లు ఎత్తివేత..**
**79,017 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల**



చర్ల, జూలై 29: (వుదయం ప్రతినిధి) గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో చర్ల మండల పరిధిలోని తాలిపేరు ప్రాజెక్టుకు భారీ వరద నీరు చేరడంతో ప్రాజెక్టు జలకళ సంతరించుకుంది. ఇటీవల ఎల్‌నినో ప్రభావంతో ఆశించిన స్థాయిలో వర్షపాతం లేకపోవడంతో ప్రాజెక్టులో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టాయి. అయితే వరుసగా కురుస్తున్న వర్షాల కారణంగా ఒక్కసారిగా భారీగా వరద ప్రవాహం చేరడంతో ప్రాజెక్టు కళకళలాడుతోంది. ప్రస్తుతం తాలిపేరు ప్రాజెక్టుకు 68,683 క్యూసెక్కుల వరద నీరు చేరుతుండగా, అధికారులు 19 గేట్లను ఎత్తి 79,017 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. పరిస్థితిని అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. రానున్న రోజుల్లో కూడా ఇదే విధంగా వర్షాలు కొనసాగితే ప్రాజెక్టుకు మరింత భారీగా వరద నీరు వచ్చే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. తాలిపేరు ప్రాజెక్టు గేట్ల నుంచి ఉధృతంగా ప్రవహిస్తున్న నీరు ఆహ్లాదకర దృశ్యాలను తలపిస్తూ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రాజెక్టు జలసౌందర్యాన్ని తిలకించేందుకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారని స్థానికులు తెలిపారు.

# భువనగిరి నేషనల్ హైవేపై వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలి -- తెలంగాణ రాజ్యాధికార పార్టీ ధర్నా



యాదాద్రి భువనగిరి జిల్లా. 29 జూలై 2026. భువనగిరి, జూలై 29:భువనగిరి పట్టణం నుండి రామకృష్ణాపురం, రామచంద్రాపురం, పెంచికల్‌పాడు, చందుపట్ల, కుమ్మరిగూడెం, బండ సోమారం తదితర గ్రామాలకు వెళ్లే ప్రజలు ప్రతిరోజూ నేషనల్ హైవేను దాటాల్సి వస్తోందని, ఈ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఇదే ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భువనగిరికి చెందిన ఓ వ్యక్తి మృతి చెందడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. ఇప్పటికే ఎన్నో ప్రమాదాలు జరిగినప్పటికీ ఇక్కడ ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టకపోవడాన్ని తీవ్రంగా ఖండించారు. తీన్మార్ మల్లన్న గారి సహకారంతో, తెలంగాణ రాజ్యాధికార పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు షేక్ రియాజ్ మరియు పార్టీ నాయకుడు తాళ్లపల్లి శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజలతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పక్క నియోజకవర్గాల్లో నేషనల్ హైవేపై బ్రిడ్జిలు మంజూరు చేస్తున్న ప్రభుత్వం, భువనగిరి నియోజకవర్గాన్ని ఎందుకు నిర్లక్ష్యం చేస్తోందని ప్రశ్నించారు. వెంటనే ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి నేషనల్ హైవే అథారిటీ, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షుడు ఎండి సోయల్, సాజిద్, బాజా కృష్ణ, బాజా మణితో పాటు రామకృష్ణాపురం, రామచంద్రాపురం, పెంచికల్‌పాడు, చందుపట్ల, కుమ్మరిగూడెం, బండ సోమారం తదితర గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డిమాండ్ నెరవేరే వరకు ప్రజలతో కలిసి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

# మునుగోడులో ఓటర్ల జాబితా సవరణపై సమీక్ష

**చండూరు ఆర్డీవో కార్యాలయంలో ఆల్ పార్టీ మీటింగ్**
**ఈఆర్వో, ఆర్డీవో, ట్రైనీ కలెక్టర్ల ఆధ్వర్యంలో సమావేశం**



చండూరు,జులై 29 (వుదయం): మునుగోడు నియోజకవర్గంలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియపై అధికారులు వేగం పెంచారు. చండూరులోని ఆర్‌డీఓ కార్యాలయంలో 93–మునుగోడు నియోజకవర్గానికి చెందిన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ట్రైనీ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, ఆర్‌డీఓ శ్రీదేవిల ఆధ్వర్యంలో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా అందిన ఎన్నికల ఫారాల (జుఖీం) నమోదును వంద శాతం డిజిటలైజేషన్ చేయడంపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆబ్సెంట్, షిఫ్టెడ్, డెత్ (ఆూణ) జాబితా తయారీతో పాటు డూప్లికేట్ ఓటర్ల (ఃూజు) ప్రాసెసింగ్ ప్రక్రియను వేగవంతంగా, పక్కాగా పూర్తి చేయాలని ఆదేశించారు. వీటితో పాటు ఓటర్ల సౌకర్యార్థం పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ పురోగతిపై పార్టీ ప్రతినిధులతో క్షుణ్ణంగా చర్చించారు. ఓటరు జాబితాలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా రూపొందించేందుకు అధికారులు కృషి చేయాలని, ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ఈ సమీక్షా సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల నేతలు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పాఠశాలలకు క్రీడాసామాగ్రి పంపిణీ,

మునగాల జూలై 29 (వుదయం ):- విద్యార్థులు తల్లిదండ్రులపై, ఇంటి మీదకు ద్యాన రాకుండా ఉండేందుకు క్రీడా సామాగ్రి ఉంటే ఆటల్లో మునిగిపోతారని రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు జెట్టి వీరారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బరాఖతూడెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉన్న అంగన్వాడీ సెంటర్కు క్యారమ్, చెన్, క్రికెట్ వంటి ఆట సామాగ్రిని ఉచితంగా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీలో చదువుతో పాటు క్రీడలు ఎంతో శారీరక దృఢత్వంతో పాటు ఉల్లాసాన్ని ఇస్తాయని, అందుకు విద్యార్థులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. దాతల సహకారంతో అంగన్వాడీ భవనంలోని పలు వసతులు కల్పించాలని అంగన్వాడీ టీచర్ కాలె సునిత కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు బోళ్ల ప్రతాపరెడ్డి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి. దీపాదేవి, ఉపాధ్యాయులు, ఆయా ఇందిరమ్మ పాల్గొన్నారు

# సీజనల్ వ్యాధుల నివారణకు అప్రమత్తంగా ఉండాలి



**ఆరోగ్య సేవల్లో నిర్లక్ష్యం సహించం : జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (వుదయం ప్రతినిధి)**

జిల్లాలో సీజనల్ వ్యాధుల నియంత్రణ, ప్రజారోగ్య కార్యక్రమాల సమర్థ అమలు, ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలల పనితీరుపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ వైద్యాధికారులతో దూర దృశ్య సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గౌరవ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ప్రభుత్వ, ప్రైవేటు వైద్యశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ప్రాంతీయ వైద్యశాలలు, బోధన వైద్యశాలలు, జిల్లా ప్రభుత్వ వైద్యశాలలు, వైద్య కళాశాలలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు వైద్య కేంద్రాలు తప్పనిసరిగా కొన్ని కీలక సూచనలు అమలు చేయాలని ఆదేశించారు.ప్రతి వైద్యశాలలో కుక్కకాటు నివారణ టీకాలు అందుబాటులో ఉంచాలని, కుక్కకాటు బాధితుల పర్యవేక్షణ కోసం ప్రత్యేక బాధ్య అధికారిని నియమించాలని, ఆ వివరాలను ప్రజలకు స్పష్టంగా కనిపించే విధంగా సూచన ఫలకంపై ప్రదర్శించాలని సూచించారు.

వైద్యాధికారులు తమ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు వసతి గృహాలను ప్రతి రెండు వారాలకు ఒకసారి తప్పనిసరిగా తనిఖీ చేసి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వసతి గృహాల సిబ్బందికి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, ముఖ్యంగా వంట చేసే సిబ్బంది జుట్టు, చేతి గోర్లు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల్లో ఆశా కార్యకర్తలు, మహిళా ఆరోగ్య కార్యకర్తలు క్షేత్రస్థాయిలో పర్యటించి జ్వరం, విరేచనాలు, వాంతులు, దగ్గు, జలుబు వంటి లక్షణాలతో బాధపడుతున్న వారిని గుర్తించి వెంటనే సంబంధిత వైద్యాధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. అవసరమైన ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సకాలంలో చికిత్స అందించాలని సూచించారు.

ప్రతి మంగళవారం, శుక్రవారం కార్యాచరణ ప్రణాళిక ప్రకారం నిర్వహించే కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి వారాంత నివేదికలను సంబంధిత అధికారులకు సమర్పించాలని చెప్పారు. ఆ నివేదికల ఆధారంగా వ్యాధులు అధికంగా నమోదవుతున్న గ్రామాలను గుర్తించి తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ప్రజారోగ్య కార్యక్రమాల బాధ్య అధికారులు తమ పరిధిలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల నివారణ చర్యలు, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం, అంటువ్యాధులు కాని దీర్ఘకాలిక వంటి కార్యక్రమాలను నిరంతరం సిబ్బందికి అవసరమైన మార్గదర్శకాలు అందిస్తూ నిరంతర సమీక్షలు నిర్వహించాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని, అన్ని ఆరోగ్య కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యం లేదా అలసత్వం ప్రదర్శించిన సిబ్బందిపై శాఖాపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలి: జిల్లా కలెక్టర్ అంకిత్




**జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో అధికారులకు ఆదేశాలు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (వుదయం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రహదారి భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్ జిల్లాలో నమోదవుతున్న రోడ్డు ప్రమాదాలు, ప్రమాదాలు అధికంగా జరుగుతున్న బ్లాక్ స్పాట్ల పరిస్థితిపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈసందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారులపై పశువుల సంచారం అధికంగా ఉండటం వల్ల, ముఖ్యంగా రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. రహదారులపై పశువులను నిర్లక్ష్యంగా వదిలే యజమానులపై నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అతివేగంగా వాహనాలు నడపడం, మైనర్లకు వాహనాలు అప్పగించడం, సీటుబెల్టులు ధరించకపోవడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్లు వినియోగించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలను అరికట్టేందుకు విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు కట్టుదిట్టమైన అమలు చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లాలో గుర్తించిన 42 బ్లాక్ స్పాట్లలో భద్రతా చర్యలకు సంబంధించిన పనులను వచ్చే నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, సూచిక ఫలకాలు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేసి అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలను అమలు చేయాలని తెలిపారు.జిల్లా వ్యాప్తంగా రహదారులపై ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చివేయడంతో పాటు, రహదారుల ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించి వాహనదారులకు స్పష్టమైన దృశ్యమానత కల్పించాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు.జాతీయ రహదారులపై ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి, అక్కడ ప్రమాదాల నివారణకు అవసరమైన భద్రతా చర్యలను వెంటనే చేపట్టాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు సంభవించినప్పుడు క్షతగాత్రులకు 'గోల్డెన్ అవర్'లో సకాలంలో వైద్య సేవలు అందేలా బ్లాక్ స్పాట్లకు సమీపంలోని ఆసుపత్రులను మ్యాపింగ్ చేయాలని, అత్యవసర వైద్య సేవలు అందుబాటులో ఉండేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు 289 రోడ్డు ప్రమాద కేసులు నమోదైనట్లు అధికారులు తెలిపారు. రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు నమోదు చేసి నవీకరించాలని సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్ అండ్ బి ఈఈ నాగేశ్వరరావు, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటరమణ, జిల్లా వైద్య & ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్, జిల్లా పంచాయతీ అధికారి అనూషతో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అత్యాధునిక వసతుల కల్పన

**ఖమ్మం, వుదయం బ్యూరో జూలై - 29**

ప్రభుత్వ విద్యా రంగంలో విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించి, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. పాలేరు నియోజకవర్గంలో బుధవారం విస్తృతంగా పర్యటించిన మంత్రి ఖమ్మం రూరల్ మండలం, ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని గొల్లగూడెం ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలలో రూ.4 కోట్ల 85 లక్షల వ్యయంతో అదనపు వసతి గృహం, డైనింగ్ హాల్, వంటగది, అదనపు తరగతి గదులు, టాయిలెట్ బ్లాక్‌లు, వంట షెడ్లు, ఓవర్ హెడ్ ట్యాంక్, సోలార్ ఫెన్సింగ్ తదితర మౌళిక వసతుల నిర్మాణ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులకు అత్యుత్తమ విద్యతో పాటు అన్ని వసతులు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. పేద కుటుంబాల్లో జన్మించిన పిల్లలు కూడా కార్పొరేట్ పాఠశాలల విద్యార్థులతో సమానంగా పోటీపడే స్థాయికి ఎదగాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ప్రభుత్వ విద్యాసంస్థలను నాణ్యమైన విద్యకు కేంద్రాలుగా తీర్చిదిద్దుతున్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా విద్య అందించాలనే సంకల్పంతో భారీ స్థాయిలో నిధులు కేటాయించామని అన్నారు. ఈ పాఠశాలలో రూ.4.85 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులు పూర్తయిన తర్వాత విద్యార్థినులకు మరింత మెరుగైన వసతి, భద్రత, పరిశుభ్రత, విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుపై పూర్తి దృష్టి సారించేలా అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు.పేదరికం కారణంగా చదువు ఆగిపోవద్దనే సంకల్పంతో ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తల్లిదండ్రులు



ఎన్నో కష్టాలు పడి తమ పిల్లలను మంచి చదువులు చదివించాలని ఆశతో ఆశ్రమ పాఠశాలలకు పంపుతున్నారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత విద్యార్థులు, ఉపాధ్యాయులపై ఉందన్నారు. విద్యార్థినులు తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తుంచుకుని చదువును జీవిత లక్ష్యంగా తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని, విద్య మాత్రమే జీవితాన్ని మార్చగల శక్తి అని అన్నారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి నాణ్యమైన విద్య, మంచి విలువలు అందించాలని కోరారు. ప్రతి విద్యార్థిని సమాజానికి ఆదర్శంగా నిలిచే వ్యక్తిగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. ఐటీడీఏ అధికారులు ప్రత్యేక శ్రద్ధతో ఆశ్రమ పాఠశాలల అభివృద్ధికి కృషి చేస్తున్నారని మంత్రి అభినందించారు. వ్యక్తిగత ఆసక్తితో పాఠశాలల్లో దశలవారీగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు అధికారులు కృషి చేయడం అభినందనీయం అని అన్నారు.ప్రభుత్వం విద్యను సంక్షేమ కార్యక్రమంగా మాత్రమే కాకుండా రాష్ట్ర భవిష్యత్తును నిర్మించే పెట్టుబడిగా భావిస్తోందని, పేద కుటుంబాల పిల్లలు కూడా ఉన్నత స్థానాలకు చేరేలా అవసరమైన అన్ని వసతులు కల్పించేందుకు కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు.

కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతుల కల్పన జరుగుతున్నట్లు, విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధి చేసుకొని బయటకు వెళ్లి బ్రతికేవిధంగా పాఠశాలలు తీర్చిదిద్దుతామన్నారు. పిల్లలు ఆకాశమే హద్దుగా ముందుకు వెళ్లాలని, చదువుపై దృష్టి పెట్టాలని అన్నారు. చదువు సమాజంలో గౌరవం, గుర్తింపు ఇస్తుందని అదనపు కలెక్టర్ అన్నారు.

ఐటిడిఎ, భద్రాచలం పీవో బి. రాహుల్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు అన్ని విధాలా అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టామని అన్నారు. ప్రైమరీ పిల్లలకు ఉద్దీపకం కార్యక్రమం చేపట్టామని, దీనికి సంబంధించి ఉద్దీపకం 1, 2 పుస్తకాలు మంత్రివర్యులు ఆవిష్కరించారని, ఉద్దీపకం 3 పుస్తకాన్ని ఇప్పుడు ఆవిష్కరిస్తారని అన్నారు. పిల్లల చదువు తర్వాత ఉపాధి దిశగా గైడెన్స్ కి వారధి కార్యక్రమం చేపట్టనున్నట్లు పీవో తెలిపారు. పిల్లల...

# పట్టాలిచ్చిన భూమి చదునులో నిర్లక్ష్యం

**యాదాద్రి భువనగిరి జిల్లా . 29 జూలై 2026**

700 సర్వే నెంబర్లు పట్టాలిచ్చి సంవత్సరాలు గడుస్తున్నా ప్లాట్లు చూపించడంలో అధికారుల నిర్లక్ష్యం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ఈ రోజు సి పి యం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య భవనం లో భూ పోరాట కమిటీ సమావేశం గంధ మల్ల మాతయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం లో రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ గత సంవత్సరము 700 సర్వే నెంబర్ లో పట్టాలు ఇచ్చిన వారందరూ ఆ స్థలంలో గుడిసెలు వేసుకున్నారు. అధికారులు నెల రోజులలో స్థలాలు చూపిస్తామని హామీ ఇవ్వడంతో అక్కడ గుడిసెలు వేసుకున్న వారంతా తీసివేయడం జరిగింది సంవత్సరం అయినా ఎలాంటి భూమిని చదును చేయకపోవడం మాట తప్పిన




అధికారులు అని అన్నారు. వారం రోజులలో భూమిని చదును చేసి ప్లాట్లు చూపించడంలో నిర్లక్ష్యం వహిస్తే గుడిసె వాసుల పోరాట కమిటీలో సమావేశంలో మరల గుడిసెలు వేస్తామని అన్నారు. భువనగిరి పట్టణంలోని అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక కిరాయి ఇండ్లలో ఉండి కుటుంబంలో ఎవరైనా మరణించినచో ఇంటిముందు శవాన్ని వెయ్యకుండా స్మశాన వాటికి నేరుగా తీసుకపోవడం జరుగుతుంది చాలా బాధ కలిగిస్తుంది. ఈ పోరాటాన్ని ప్లాట్లు ఇచ్చేంతవరకు దశలవారీగా ఉద్యమిస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో సిపిఐఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ సిపిఐఎం పట్టణ కార్యదర్శి కార్యవర్గ సభ్యులు బండెల ఎల్లయ్య వనం రాజు కమిటీ సభ్యుడు వలదాస్ అంజయ్య చింతల శివ కొత్త లక్ష్మయ్య లలిత భూ పోరాట కన్వీనర్ దొడ్డి శంకర్ కో కన్వీనర్ నారకలమ్మ పిట్టల చంద్రశేఖర్ కన్యబోయిన అరుణ స్రవంతి నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటుపై పరిశీలన*



**- ప్రజల ప్రయాణ సౌకర్యం – ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం మా లక్ష్యం: రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**

**సూర్యాపేట జూలై 29;వుదయం ప్రతినిధి**

సూర్యాపేట పట్టణంలోని 60 ఫీట్ల రోడ్డు నుంచి కలెక్టరేట్ వైపు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం* కనుగొనే దిశగా కాంగ్రెస్ నాయకులు చర్యలు చేపట్టారు.బుధవారం 60 ఫీట్ల రోడ్డులోని నాలా బ్రిడ్జి కింది భాగం నుంచి ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేసే అవకాశాన్ని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు గుడిపాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు మొరిశెట్టి లక్షాది, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అధికారులతో చర్చఈ సందర్భంగా ఆర్&బి అధికారులు, మున్సిపల్ అధికారులతో కలిసి రోడ్డు ఏర్పాటుకు అవసరమైన సాంకేతిక అంశాలు, ప్రజలకు కలిగే ప్రయోజనాలపై చర్చించారు.ట్రాఫిక్ ఒత్తిడి తగ్గుతుందిఈ మార్గాన్ని అభివృద్ధి చేయడం ద్వారా కలెక్టరేట్ వైపు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి తగ్గి విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలకు ఎంతో సౌకర్యం కలుగుతుందని రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి పేర్కొన్నారు."ప్రజల ప్రయాణ సౌకర్యం - ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం మా లక్ష్యం" అని ఆయన స్పష్టం చేశారు. పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, స్థానిక కౌన్సిలర్ నాగుల వాసు, మున్సిపల్ కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి, చిలుముల సునీల్ రెడ్డి, గుణగంటి హేమ సతీష్, శ్రీ దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేల్లి అరుణ్ కుమార్, సాజిద్ ఖాన్, నరేందర్ నాయుడు, రాచకొండ శ్రీనివాస్, సైదిరెడ్డి (మార్బుల్) తదితరులు పాల్గొన్నారు.

# కొత్త కార్యాలయ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే



**యాదాద్రి భువనగిరి జిల్లా . 29 జూలై 2026.**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (MGNREGS) నిధులతో వలిగొండ మండలం వెంకటాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయ భవనాన్ని భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు మాట్లాడుతూ, గ్రామాల సమగ్ర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయాలు గ్రామ పాలనకు కేంద్ర బిందువులుగా పనిచేస్తాయని,ప్రజలకు అవసరమైన ప్రభుత్వ సేవలను మరింత సులభంగా, వేగంగా, పారదర్శకంగా అందించడంలో నూతన కార్యాలయ భవనం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను ప్రభుత్వం చేపడుతోందని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని, గ్రామాభివృద్ధికి సంబంధించిన కార్యక్రమాల అమలు కూడా మరింత సమర్థవంతంగా జరుగుతుందని ఎమ్మెల్యే గారు అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ సర్పంచ్ శ్రీమతి కర్నెకంటి కమలమ్మ-యాదయ్య గారు, మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ సీనియర్ పార్టీ నాయకులు,వార్డు సభ్యులు,అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# యాదగిరిగుట్టలో ఏఐవైఎఫ్ మహాసభలు

**యాదాద్రి భువనగిరి జిల్లా . 29 జూలై 2026**

MLC నెల్లికంటి సత్యంఈరోజు అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ యాదగిరిగుట్టలో జరిగే రాష్ట్ర 3వ మహా సభల పోస్టర్ ను MLC నెల్లికంటి సత్యం గారు ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా MLC నెల్లికంటి సత్యం గారు మాట్లాడుతూ మన దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనది యువతరంలో ప్రగతిశీల అభ్యుదయ భావాలను దేశభక్తి లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను నైతిక విలువలను మానవత్వాన్ని పాదుకోల్పడానికి అఖిలభారత యువజన సమైక్య నిరంతరం కృషి చేస్తుందన్నారు యువత అనుకుంటే ఏదైనా సాధించవచ్చు అని ఢిల్లీ జంతర్ మంతర్ దగ్గర విద్యార్థి యువకుల పోరాటం స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు జులై 20న ఢిల్లీలో విద్యార్థులు, యువకులపై జరిగిన దాడి పైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు యువకులు ఇదే స్ఫూర్తితో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న యువజన వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. విద్యా వైద్యం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 8వ తేదీన యాదగిరిగుట్టలో అఖిలభారత యువజన సమైక్య రాష్ట్ర 3వ మహా సభ సందర్భంగా జరిగే యువజన ప్రదర్శన, బహిరంగ సభకు యువత పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బొలగని సత్యనారాయణ, చెడే చంద్రయ్య, సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు గోదా శ్రీరాములు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎల్లంకి మహేష్,పేరబోయిన మహేందర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎండి నహీం CPI జిల్లా కార్యవర్గ సభ్యులు md ఇమ్రాన్, కళ్లెం కృష్ణ, ఏశాల అశోక్ ,గాలయ్య, శేఖర్ రెడ్డి, హరిచంద్ర,జంగమ్మ,చెక్క వెంకటేష్, చిగుళ్ళ లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసీలకు ఏం భరోసా ఇస్తారు సీఎం సారూ..?

**గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ"**

**చర్ల, జూలై 29: (వుదయం ప్రతినిధి)**

జీవో నెంబర్-3 అంశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఆదివాసీలకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చినట్లుగానే, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ఆదివాసీలకు ఏ హామీ ఇస్తారో తక్షణమే ప్రకటించాలని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు. చర్ల మండలంలోని పెద్దమిడిసిలేరు గ్రామంలో బుధవారం బీరబోయిన శేఖర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆదివాసీలకు న్యాయం చేసే సంకల్పం



ఉందా లేదా అనే విషయాన్ని స్పష్టం చేయాలని ప్రశ్నించారు.షెడ్యూల్ ప్రాంతాల్లో ఆదివాసీలకు తీవ్ర అన్యాయం జరుగుతున్నప్పటికీ, సంబంధిత జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. జీవో నెంబర్-3 అంశంపై సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులతో చర్చించి, ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లో 100 శాతం రిజర్వేషన్ ఫలాలు స్థానిక ఆదివాసీలకే అందేలా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.ఈ అంశంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పష్టమైన ప్రకటన చేయాలని పాయం సత్యనారాయణ డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో గోండ్వానా సంక్షేమ పరిషత్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గౌంది లీలాప్రసాద్, గౌంది శ్రావణ్ కుమార్, గౌంది కార్తీక్, భవ్య, బెండబోయిన మధుశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# వీడ్కోలు వేళ జీఎం శాలెం రాజు కు ఘన సన్మానం

**పదవీ విరమణ సందర్భంగా జీఎం శాలెం రాజుకు ఐఎన్‌టీయూసీ ఘన సన్మానం**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (వుదయం ప్రతినిధి)**

సింగరేణి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్‌గా సేవలందించి జూలై 31న పదవీ విరమణ చేయనున్న శ్రీ శాలెం రాజును ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా సన్మానించారు. కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎం.డి. రజాక్ ఆధ్వర్యంలో కేంద్ర, బ్రాంచ్, ఫిట్ యూనియన్ ప్రతినిధులు, ఆర్గనైజర్లు, ఇన్‌చార్జులు, నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూల బొకేలు, శాలువాలతో జీఎంను సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎం.డి. రజాక్ మాట్లాడుతూ, శాలెం రాజు మూడేళ్లపాటు కొత్తగూడెం ఏరియా అభివృద్ధికి విశేష కృషి చేశారని కొనియాడారు. రుద్రంపూర్ డిస్పెన్సరీలో ఫిజియోథెరపీ సేవలు ప్రారంభించడం, రామవరం డిస్పెన్సరీని పునఃప్రారంభించడం, గౌతంపూర్, రామవరం కమ్యూనిటీ హాళ్లలో మౌలిక వసతులు కల్పించడం, ప్రొఫెసర్ జయశంకర్ మైదానంలో లైటింగ్ టవర్లు, ప్రహరీ గోడ నిర్మాణం, కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీల నిర్వహణ, ప్రగతి వనంలో దసరా, సింగరేణి దినోత్సవ సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి అవసరమైన అనేక కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. కార్మికులకు కొత్త క్వార్టర్ల నిర్మాణం, వివిధ మత ప్రార్థనా స్థలాలకు సహాయ సహకారాలు అందించడం వంటి కార్యక్రమాల్లో కూడా ఆయన ప్రత్యేక శ్రద్ధ చూపారని పేర్కొన్నారు. అనంతరం శాలెం రాజు మాట్లాడుతూ, సింగరేణి అభివృద్ధికి ప్రతి ఉద్యోగి సమిష్టి కృషి, నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని సూచించారు. అందరూ బాధ్యతాయుతంగా పనిచేస్తే సంస్థ మరింత పురోగతి సాధిస్తుందని అన్నారు.ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ నాయకులు శాలెం రాజుకు పదవీ విరమణ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ఆయురారోగ్యాలతో కుటుంబ సభ్యులతో సుఖశాంతులతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు బుటిక్ రాజేశ్వరరావు, జిదుల రాజేశ్వరరావు, పోచం శ్రీనివాస్ విప్లవ్, భీముడు, నాగార్జున, కాసర్ల సమ్మయ్య, మేంగాని అశోక్, గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎం.డి. సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, కె. నటరాజ్, సీహెచ్. సాగర్, మల్లికార్జున్, భరత్, భాను కమల్, కె. శ్రీనివాస్, సలిగంటి తిరుపతి, ఎస్.డి. యాకుబుద్దీన్‌తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

# బాచుపల్లిలో భక్తి శ్రద్ధాలతో గురు పౌర్ణమి వేడుకలు

**బాచుపల్లి, జులై 29,(వుదయం ప్రతినిధి ),**

సిఎంసీ నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి కె అర్ సి అర్ కాలనీ లోని శ్రీ సాయి బాబా ఆలయంలో ఆలయ చైర్మన్ కోలన్ వెంకట్ రెడ్డి, బాచుపల్లి మాజీ ఉప సర్పంచ్, ఎన్ఎంసి 18వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, బాల్ రెడ్డి ఆధ్వర్యంలో గురు పౌర్ణమి వేడుకలు భక్తి శ్రద్ధాలతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాచుపల్లి సీఐ నాయుడు,ముఖ్య అతిథులుగా పాల్గొని సాయి బాబా ను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసారు. ప్రజలందరికి సాయి బాబా ఆశీస్సులు ఉండాలని సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ప్రజలు ఉండాలని కోరుకున్నారు. ఈ వేడుకలో కాలనీ ప్రజలు, భక్తులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు : మంత్రి పొంగులేటి

**ఖమ్మం వుదయం బ్యూరో జూలై 29**

రూరల్ : ప్రజా ప్రభుత్వం ఇచ్చిన ప్రతి మాటనూ తూచా తప్పకుండా అమలు చేస్తుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చెప్పారు. ప్రజల ఆశీస్సులతో ఏర్పడిన తమ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లుగా భావిస్తూ ముందుకు సాగుతోందన్నారు.ఏధవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజతో కలిసి ఖమ్మం రూరల్ మండల పరిధిలో రూ.7.21 కోట్ల వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి భూమిపూజ చేశారు. డాక్యా తండాలో రూ.1.41 కోట్లతో మంగళగూడెం-డాక్యాతండా రోడ్డు, పల్లెగూడెంలో రూ.5.80 కోట్లతో గొల్లగూడెం నుంచి ఎన్.ఎస్.పీ. మీదుగా పల్లెగూడెం వరకు నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపనలు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడారు. రైతుల సంక్షేమానికి తమ ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి అన్నారు. రైతు భరోసా ద్వారా ప్రతి ఎకరానికి రూ.6 వేల చొప్పున కేవలం 9 రోజుల్లోనే రూ.9,200 కోట్లను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేశామని చెప్పారు. రూ.2 లక్షల వరకు ఉన్న రుణమాఫీ ద్వారా 25 లక్షల మంది రైతులకు రూ.21,000 కోట్ల మేర ఆర్థిక భారం తగ్గించామని వివరించారు. సన్న వరిధాన్యానికి మద్దతు ధరతో పాటు అదనంగా రూ.500 బోనస్ అందిస్తున్నామని తెలిపారు. నాలుగు విడతల్లో : నిరుపేదల సొంతింటి



కలను నిజం చేయడమే ఇందిరమ్మ ఇళ్ల పథకం లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. తొలి విడతలో 4.50 లక్షలు, రెండో విడతలో 2.50 లక్షలతో కలిపి ఇప్పటివరకు మొత్తం 7 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు వెల్లడించారు. రెండో విడతలో మిగిలిన గ్రామాలకు త్వరలోనే ఇళ్లు మంజూరు చేస్తామని, రాబోయే మూడో, నాలుగో విడతల్లో అర్హులైన ప్రతీ కుటుంబానికి దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళా సాధికారతే ధ్యేయం : రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. అర్హులైన కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు అందిస్తున్నామని, కొత్త రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీకి శ్రీకారం చుట్టామని అన్నారు. గ్రామీణ రహదారులు, విద్యాసంస్థలు, తాగునీరు, మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ రాష్ట్రంలో ఎక్కడా అభివృద్ధి ఆగిపోకుండా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, ఖమ్మం ఆర్‌డీవో ఎన్.శ్రీనివాస్, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, పీఆర్ ఈఈ మహేష్‌బాబు, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆరుతడి పంటలను సాగు చేసుకోవాలి :ఏఈఓ అన్వేష్



**వాయిలసింగవరం గ్రామంలో రైతులకు అవగాహన కార్యక్రమం**

**అనంతగిరి జులై 29 వుదయం**

ఎల్ నినో ప్రభావంతో వర్షపాతం తగ్గి నీటి కొరత ఏర్పడుతున్న నేపథ్యంలో రైతులు సంప్రదాయ వరి సాగుపైనే ఆధారపడకుడా తక్కువ నీటితో అధిక లాభాలు అందించే ఆరుతడి ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఏఈవో అన్వేష్ సూచించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక ఎకరం వరి సాగుకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని నీటి లభ్యత తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో వరి సాగుపైనే ఆధారపడకుండా స్థానిక వాతావరణం నీటి వనరులకు అనుగుణంగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడమే శ్రేయస్కరమన్నారు నీటికొరత కారణంగా ఆరుతడి పంటలైన అలసందలు పెసర్లు మినుములు జొన్న సజ్జ రాగులు వంటి పంటల సాగు చేపట్టాలని నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో కూరగాయలు ఆయిల్ పామ్ సాగు ద్వారా రైతులు మెరుగైన ఆదాయం పొందవచ్చని తెలిపారుఈసందర్భంగా గ్రామ సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జలసిరి కార్యక్రమం భాగంగా రైతులు ఇంకుడు గుంతలు పొలాలలో నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని భూగర్భ జలాలు పెంచుకోవాలని రైతులకు సూచించారుఇట్టికార్యక్రమంలో గ్రామ పంచాయితీ కార్యదర్శి సౌమ్య రైతులు కొల్లు సుబ్బారావు గద్దె రామారావు గురవయ్య శ్రీకాంత్ పుల్లయ్య సత్యనారాయణ నాగేశ్వరరావు కుటుంబరావు వీరస్వామి వెంకటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# కుమ్మర్లును ఎస్టి జాబితాలోనికి మార్చాలి



**అనంతగిరి , జూలై 28 వుదయం**

ఆర్థికంగా విద్యారంగపరంగా వెనకబడ్డ కుమ్మరి కులాన్ని బిసి బి నుండి ఎస్టీ జాబితాలో కి మార్చాలని సూర్యాపేట జిల్లా కుమ్మరి (శాలివాహన) నాయకులు కొలిచలం శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం అయినా మాట్లాడుతూ..

70 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో కుమ్మరి కులాన్ని కేంద్ర ప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వాలు గానీ పట్టించుకోకపోవడంతో సంచారం జాతలు గా నివసిస్తున్న కుమ్మరులు ఆర్థికపరంగా విద్యారంగపరంగా రాజకీయంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు.మట్టినమ్ముకునిపనిచేస్తున్న కుమ్మరి కులాన్ని అవహేళన చేస్తూ కుమ్మరి వృత్తిని అవమానిస్తున్నారని, గ్రామీణ ప్రాంతాలలో నివసిస్తున్న కుమ్మర్లును కులం పేరుతో దూషిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ కులాన్ని అవహేళన చేస్తూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.మట్టిని కుండగా మార్చే నైపుణ్యం కొన్ని వందల వేల క్రితమే నాగరికత నేర్పిన కులం కుమ్మరులదని, కొన్ని వందల వేల క్రితం మట్టికుండ లేనిదే మనుగడ లేదు అని గుర్తు చేశారు. అలాంటి గొప్ప సంస్కృతి కుమ్మరి సంస్కృతి ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించి ఆర్థికంగా రాజకీయంగా విద్యారంగపరంగా వృత్తిపరంగా నష్టపోయిన కుమ్మరి కులం పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి, సంచార జాతులుగా ఉన్న కుమ్మరలను ఎస్టీ జాబితాలోనికి మార్చాలని కోరారు.

# పిఆర్సి ప్రకటించకుంటే ఉద్యమమే: పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు ఆర్ బ్రహ్మారెడ్డి.



**మధిర, జూలై 29, వుదయం ప్రతినిధి:**

అధికారం లోకి వస్తే నెలరోజుల్లోనే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరిస్తామన్న ప్రభుత్వ పెద్దలు మాట నిలబెట్టు కోవాలి.ఉపాధ్యాయ శిక్షణా తరగతులు ఇప్పుడు నిర్వహించడం విద్యార్థులకు నష్టదాయకమే.పిఆర్టియు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 30 నెలలు దాటినా కూడా ఉపాధ్యాయ పెండింగ్ సమస్యల పరిష్కారం లో సాచివేత ధోరణి అవలంభించడం శోచనీయమని ఉపాధ్యాయ పెండింగ్ సమస్యలు పరిష్కరించకుంటే పిఆర్టియు ఆధ్వర్యంలో త్వరలోనే పెద్ద ఎత్తున ఉద్యమ కార్యాచరణ చేపడతామని జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ఆర్ బ్రహ్మ రెడ్డి పేర్కొన్నారు.మధిర జడ్. పి.హెచ్.ఎస్ గర్ల్స్ లో జరుగుతున్న మండల స్థాయి మూడురోజుల ఎఫ్ ఎల్ ఎన్ ఉపాధ్యాయ శిక్షణా తరగతుల్లో ఉపాధ్యాయులనుద్దేశించి అయన మాట్లాడుతూ పిఆర్సి, పెండింగ్ డిఏ లు, సిపిఎస్ రద్దు, పెండింగ్ బిల్లుల విడుదల తదితర సమస్యలను అధికారం లోకి వచ్చిన నెల రోజుల్లోనే పరిష్కరిస్తామని నేడు అధికారం లోకి వచ్చిన ప్రభుత్వ పెద్దలు మాట ఇచ్చారని ముప్పై నెలలు దాటినా కూడా ఉపాధ్యాయులకు మేనిఫెస్టో లో పేర్కొన్న ఏ హామీని కూడా నెర వేర్చలేదని పేర్కొన్నారు.మూడు సంవత్సరాలు దాటినా కూడా పిఆర్సి ప్రకటించకపోవడం బాధాకరమని సెప్టెంబర్ ఒకటి లోగా పిఆర్సి ,ఇతర సమస్యలను పరిష్కరించకుంటే పిఆర్టియు ఆధ్వర్యంలో ఉద్యమం చేపడతామని ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి పిఆర్టియు రాష్ట్ర నాయకత్వం ఇప్పటికే ప్రకటన విడుదల చేసిన విషయం స్పష్టం చేసారు.హెల్త్ కార్డ్స్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేసారు.

చిల్డ్రన్ బ్రేక్ ఫాస్ట్ కార్యక్రమానికి విద్యార్థులనుండి,తల్లిదండ్రుల నుండి మంచి స్పందన కనపడుతుందని పేద విద్యార్థులకు బ్రేక్ ఫాస్ట్ అందించాలన్న ప్రభుత్వ ఆలోచన పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామని పే ర్కొ న్నా రు . పా ఠ శా ల లు ప్రారంభమై రెండు నెలలు కూడా గడవకముందే ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు నిర్వహించడం బోధనకు ఆటంకమేనని విద్యార్థులకు నష్టం కలిగించే ఇలాంటి నిర్ణయాలు విద్యా శాఖాధికారులు మానుకోవాలని వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయులకు ట్రైనింగ్స్ నిర్వహించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ వి రవికుమార్,మధిర మండల అధ్యక్షులు చిలుకూరి సత్యనారాయణ రెడ్డి,మండల బాధ్యులు పిల్లి నరసింహారావు, ఎం బాబురాజా,డి శ్యామలరావు,పిడిపి జ్యోతి,ఎం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# జగదీష్ రెడ్డి చేతుల మీదుగా సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**-అనారోగ్య, ప్రమాద బాధితులకు ఆర్థిక భరోసా**

**సూర్యాపేట జూలై 29; వుదయం ప్రతినిధి**

పేదలకు అన్ని వేళలా అండగా ఉంటామని మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని క్యాంపు కార్యాలయంలో ఆయన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు.94 మందికి తక్షణ సాయంఈ సందర్భంగా ఇటీవల సూర్యాపేట నియోజకవర్గం వ్యాప్తంగా పలు రకాల ప్రమాదాలకు గురైన వారు, దీర్ఘకాలిక అనారోగ్యాలతో వైద్య సేవలు పొందిన 94 మంది లబ్ధిదారులకు సంబంధిత సీఎంఆర్ఎఫ్ చెక్కులను జగదీష్ రెడ్డి అందజేశారు.పేదల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యంముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అవసరమైన వారికి తక్షణమే ఆర్థిక సహాయం అందేలా కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్యాలతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ద్వారా భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు సకాలంలో అందేలా చూస్తామని భరోసా ఇచ్చారు. లబ్ధిదారులు తమ సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని, ప్రభుత్వం తరపున అందాల్సిన సాయాన్ని అందిస్తామని జగదీష్ రెడ్డి హామీ ఇచ్చారు.

చెక్కులు అందుకున్న లబ్ధిదారులు మాజీ మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# బిజెపి ఉన్మాద రాజకీయాలను మానుకోవాలి



**- సీపీఎం నేత బొమ్మిడి లక్ష్మీనారాయణ**

**సూర్యాపేట జూలై 29;వుదయం ప్రతినిధి**

పేపర్ లీకేజీ వ్యవహారంపై న్యాయం కోసం ఆందోళన చేస్తున్న విద్యార్థులపై పోలీసులు దాడులు చేయడం అత్యంత నిరసనీయమని, బిజెపి ఉన్మాద రాజకీయాలను మానుకోవాలని సీపీఎం వాణిజ్య భవన్ శాఖ కార్యదర్శి బొమ్మిడి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సూర్యాపేట పట్టణంలోని వాణిజ్య భవన్ వద్ద సీపీఎం వాణిజ్య భవన్ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.విద్యార్థుల గొంతు నొక్కొద్దుపేపర్ లీకేజీకి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం, సమస్యను ప్రశ్నిస్తున్న విద్యార్థులను అణచివేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఆయన విమర్శించారు. దేశంలో విద్యా వ్యవస్థను పరిరక్షించడంతో పాటు విద్యార్థుల హక్కులను కాపాడాలని, అవినీతి, అక్రమాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాజీనామా చేసిన ధర్మేంద్ర ప్రధాన్ కు స్వాగతాలు దురదృష్టకరంకేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహించి రాజీనామా చేసిన తర్వాత, పార్లమెంట్ సమావేశాలకు హాజరైన సందర్భంలో కొందరు ప్రజాప్రతినిధులు ఆయనకు దండలు వేసి హారతులు పట్టి స్వాగతం పలకడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడిన వ్యక్తికి ఇలా స్వాగతాలు పలకడం ప్రజల మనోభావాలను దెబ్బతీస్తుందని పేర్కొన్నారు.ఇతర డిమాండ్లుఅయోధ్య రామ మందిర నిర్మాణానికి సంబంధించిన అవినీతి ఆరోపణలపై సమగ్ర, పారదర్శక విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న ట్రస్ట్ ప్రధాన కార్యదర్శిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.నటి, ఎంపీ కంగనా రనౌత్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని సూచించారు. ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా బాధ్యతారహిత వ్యాఖ్యలు చేయడం తగదని అన్నారు. పాల్గొన్నవారు

ఈ నిరసన కార్యక్రమంలో సీపీఎం నాయకులు సురేష్, త్రివేణి, జగన్, పాచ్చా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సాయి ట్రస్ట్ సేవలు అభినందనీయం



**మధిర, జూలై 29, వుదయం ప్రతినిధి:**

పవిత్ర గురు పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని షిరిడి సాయిబాబా దేవాలయంలో దివ్య సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాలు భక్తుల ప్రశంసలు అందుకున్నాయి. ఈ వేడుకలను తిలకించేందుకు విచ్చేసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవాలయం చైర్మన్ పల్లపోతు ప్రసాదరావును ట్రస్ట్ నిర్వాహకులు పబ్బతి వెంకట రవికుమార్ దంపతులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ,గురు పౌర్ణమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించడమే కాకుండా, విచ్చేసిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించడం చాలా అభినందనీయమన్నారు. ముఖ్యంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపట్టిన భారీ అన్నదాన కార్యక్రమం అత్యంత విజయవంతం కావడం పట్ల ఆయన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు. దివ్య సాయి ట్రస్ట్ నిర్వాహకులు పబ్బతి వెంకట రవికుమార్, పబ్బతి ప్రశాంత్‌లు తమ సేవాభావంతో చేపట్టిన ఏర్పాట్లు సమాజానికి ఆదర్శప్రాయమని కొనియాడారు. పవిత్రమైన గురు పౌర్ణమి రోజున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు త లె త్త కుం డా , ప్ర శాం త మై న ఆధ్యాత్మిక వాతావరణంలో స్వామివారి దర్శనం కల్పించేందుకు ట్రస్ట్ సభ్యులు, వాలంటీర్లు సమిష్టిగా చేసిన కృషి ఎంతో గొప్పదని ప్రశంసించారు.

# భువనగిరిలో నాలుగు ఎల్ఓసీలు అందజేత



**యాదాద్రి భువనగిరి జిల్లా. 29 జూలై 2026 .**

రూ .10,25,000/ విలువ గల నాలుగు ఎల్ఓసీలను అందజేసిన భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ఈ రోజు భువనగిరి నియోజకవర్గానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు వైద్య చికిత్సల నిమిత్తం మొత్తం రూ.10,25,000/ విలువ గల నాలుగు లెటర్ ఆఫ్ క్రెడిట్ (LOC) మంజూరు పత్రాలను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాలు వైద్య చికిత్సలకు దూరం కాకుండా అర్హులైన వారికి ప్రభుత్వ పరంగా అవసరమైన సహాయాన్ని అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.పేద ప్రజల ఆరోగ్య సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు పేర్కొన్నారు.

# ధర్మకర్తల ప్రమాణ స్వీకార వేడుక



**యాదాద్రి భువనగిరి జిల్లా. 29 జూలై 2026.**

ఈ రోజు వలిగొండ మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీ తుమ్మల శ్రీనివాస్ గారికి ఎమ్మెల్యే గారు శుభాకాంక్షలు తెలిపారు. నూతన ధర్మకర్తల మండలి సభ్యులు ఆలయ అభివృద్ధి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనతో పాటు దేవస్థాన ఆధ్యాత్మిక వైభవాన్ని మరింత పెంపొందించేందుకు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు.అనంతరం శ్రీ మత్స్యగిరి లక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వలిగొండ PACS చైర్మన్ గరిసె రవి గారు , మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ బత్తిని సహదేవ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పాశం సత్తిరెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్రీమతి వాకిటి పద్మ అనంతరెడ్డి, మాజీ ఎంపీపీ చిట్టెడి జనార్దన్ రెడ్డి .సీనియర్ కాంగ్రెస్ నాయకులు,, ధర్మకర్తల మండలి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు..

# ప్రజల అవగాహన, అప్రమత్తతతోనే సైబర్ మోసాల నుండి రక్షణ




**- సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

**సూర్యాపేట జూలై 29;వుదయం ప్రతినిధి**

సైబర్ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి, బాధితులకు త్వరగా నగదు రిఫండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని* సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయం నుండి సైబర్ వారియర్ సిబ్బంది, పోలీసు అధికారులతో ఎస్పీ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. దర్యాప్తు వేగవంతం, తక్షణ రిఫండ్సమావేశంలో మాట్లాడుతూ సైబర్ మోసాల కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలని, బాధితులకు త్వరగా నగదు రిఫండ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఫిర్యాదులు అందిన వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్‌లో మోదు చేయాలని, బ్యాంకులు, కోర్టు అధికారులతో సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.సైబర్ నేరాల పట్ల ప్రజల్లో అవగాహన, అప్రమత్తత పెరిగినప్పుడే మోసాల నుండి రక్షణ పొందుతారని ఎస్పీ పేర్కొన్నారు. సైబర్ మోసగాళ్ల ఎత్తుగడలు"సైబర్ మోసగాళ్లు వ్యక్తిగత వివరాలు, బ్యాంక్ ఖాతా సమాచారం, ఓటిపిలు, సీక్రెట్ పిన్ నంబర్లను దొంగిలించి ఆర్థిక నష్టానికి గురిచేస్తున్నారు" అని తెలిపారు.

అపరిచిత ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌ల ద్వారా డబ్బులు పంపాలని అడిగితే అది మోసమని గ్రహించాలని, అత్యాశకు పోతే తీవ్ర నష్టం జరుగుతుందని హెచ్చరించారు. మోసం జరిగినట్లు గుర్తించిన వెంటనే గోల్డెన్ అవర్ అంటే మొదటి గంటలోనే 1930 హెల్ప్ లైన్ కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు.ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తలు

సైబర్ మోసాలకు గురికాకుండా ఉండేందుకు ప్రజలు ఈ జాగ్రత్తలు పాటించాలని ఎస్పీ కోరారు:

# నంబి జలపాతం వద్ద ఐఈడీ పేలుడు..

**యువకుడికి తీవ్ర గాయాలు, పర్యాటకుల్లో భయాందోళన**

**చర్ల , జూలై 29 :(వుదయం ప్రతినిధి )**

ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో ఇటీవల పర్యాటక కేంద్రంగా ప్రాచుర్యం పొందిన నంబి జలపాతం ప్రాంతంలో బుధవారం ఐఈడీ పేలుడు కలకలం రేపింది. గతంలో నక్సల్స్ అమర్చినట్లు భావిస్తున్న ఐఈడీ పేలడంతో నంబి గ్రామానికి చెందిన కట్టం వినోద్ అనే యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనలో అతని కాలు నుజ్జునుజ్జు అయినట్లు సమాచారం.

గాయపడిన వినోద్‌ను స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

నంబి గ్రామం కర్రెగుట్టల దిగువ ప్రాంతంలో ఉండగా, గతంలో ఈ ప్రాంతం నక్సల్స్ కార్యకలాపాలకు కేంద్రంగా ఉండేది. దీంతో ఆ ప్రాంతంలో ఇంకా ఎన్ని మందుపాతరలు (ఐఈడీలు) పాతిపెట్టి ఉన్నాయో తెలియక స్థానికులు, పర్యాటకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఇటీవల నంబి జలపాతం అందాలను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో పర్యాటకులు వస్తుండటంతో, ఈ ఘటన ఒక్కసారిగా భయాందోళనలకు గురిచేసింది. ప్రమాదకర ప్రాంతాలను పూర్తిస్థాయిలో తనిఖీ చేసి, పర్యాటకుల భద్రతకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.

# డి.ఎన్.టి కులాలకు ప్రత్యేక రిజర్వేషన్స్ ఇవ్వాలి

ముషీరాబాద్, జూలై 29(వుదయం) : హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం సోయబ్ హాల్ లో డి.ఎన్.టి కులాల రాష్ట్ర కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్, శ్రీనివాస్ తిపిరిశెట్టి అధ్యక్షతన నిర్వహించగా ముఖ్య అతితులుగా రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఒంటెద్దు నరేందర్, మరియు వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రేణుక నారాయణ పాలుగోన్నారు.



అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ మధ్య తెలంగాణలోని 49 బిసి ఏ జాబితాలో కులాలు, అలాగే బిసి ఈ జాబితాలోని 2 కులాలను కలిపి 51 కులాలను డి.ఎన్.టి కులాలుగా ప్రభుత్వ గెజిట్ చేసి జిఓ ద్వారా అధికారిక ప్రకటన చేయడం జరిగింది. ఇంకా ఆ కులాలకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వలేదు. అందువల్ల ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం డి.ఎన్.టి కులాలుగా గుర్తింపు ఇచ్చినఈ కులాలను ప్రత్యేక జాబితాగా చేసి విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 6 శాతం రిజర్వేషన్స్ ఇవ్వాలని ఈ రోజు సమావేశంలో అన్ని కులాలు కలిసి తీర్మానం చేసి ప్రభుత్వాన్ని కోరడం జరిగింది.

అలాగే డి.ఎన్.టి కులాల బౌషత్ కార్యక్రమ ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగింది. ప్రణాళికలో భాగంగా వ్యవస్థాపక అధ్యక్షులు నరేందర్, రాష్ట్ర కార్యదర్శి, సింగజోగి శ్రీనివాస్, రాష్ట్ర కోశాధికారి, రవీందర్ మాట్లాడుతూ డి.ఎన్.టి 51 కులాలకు ఎస్సి, ఎస్టీ కమిషన్స్ ఉన్నట్టుగా డి.ఎన్.టి కమిషన్ ఏర్పాటు చేయాలని ఆగస్టు 31 రోజు నిర్వహించు విముక్త జాతుల దినోత్సవమును 50000/ వేల మందితో రాష్ట్ర ప్రభుత్వ అభినందన సభగా నిర్వహించుటకు రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షలు నిధులు సంఘమునకు విడుదల చేయాలని అన్నారు. అలాగే జాతీయ స్థాయిలో డి.ఎన్. టి లకు 10% రిజర్వేషన్స్ సాధన కోసం 15 నవంబర్ 2026 ఢిల్లీలో సమావేశమునకు వెళ్లాలని,రాష్ట్ర, జిల్లా కమిటీల పటిష్టతకు కృషి చేయాలని పలు కార్యక్రమాల ప్రణాళికలు చేయడం జరిగింది.

అనంతరం వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ రేణుక నారాయణ మాట్లాడుతూ నేను కూడ సంఘంలో బాద్యురాలును కాబట్టి సంఘము తరుపున అందరితో కలిసి డి.ఎన్.టి కులాల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకవెళ్లి పరిష్కరించే దిశగా ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సమావేశం యొక్క విషయాలను అందరు ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యాయన కమిటీ చైర్మన్ వెంకటనారాయణ, వైస్ చైర్మన్ పల్లపు సమ్మయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు, నాగేశ్వరావు, జాంగీర్ పాషా, జాతీయ కో ఆర్డినేటర్ కర్నె శివకుమార్, రాష్ట్ర నాయకులు, కావేటి లక్ష్మి,సత్యనారాయణ, పిల్లి సంజయ్ కిరణ్, మోహన్ చౌహన్, అశోక్ రెడ్డిక, కైలాష్, శరత్, చంద్రశేకర్, కృష్ణ, వెంకటేశ్వర్లు, వెంకటేష్,రాజు, రాజ్ కుమార్, రాము, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలి

## దీజీవీ ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి – BJP లడాయి' ఉద్యమం





బిజినపల్లి, జులై 29 (వుదయం ప్రతినిధి) : విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని దీజీవీ నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు ధన్నోజు నరేష్ చారి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో మరియు పాలెం గ్రామంలో బీజేపీ యువమోర్చా ఆధ్వర్యంలో 'ఫీజుల బకాయి – దీజీా లడాయి' ఉద్యమంలో భాగంగా సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా నరేష్ చారి మాట్లాడుతూ రాష్ట్రంలో 40 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి 15,000 కోట్ల రూపాయల ఫీజు బకాయిలు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో విద్యార్థినులకు స్కూటీలు, ల్యాప్‌టాప్‌లు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేసిందని విమర్శించారు. పాలెంలోని శ్రీ వెంకటేశ్వర జూనియర్ అండ్ డిగ్రీ కాలేజ్, జిల్లా కేంద్రంలోని స్ఫూర్తి, పద్మావతి, రవితేజ, ఉర్దూ, గీతాంజలి, ప్రభుత్వ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులను కలిసి వారికి రావలసిన బకాయిలపై సంతకాలు సేకరించినట్లు తెలిపారు. ఫీజులు సకాలంలో విడుదల కాకపోవడంతో విద్యార్థులు పరీక్షలు రాయలేక, సర్టిఫికెట్లు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని, పేద, మధ్యతరగతి కుటుంబాలపై ఆర్థిక భారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ాజ, ా, దీజ విద్యార్థుల భవిష్యత్తును కాపాడేందుకు పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, భవిష్యత్తులోనూ సకాలంలో విడుదల చేసేలా కార్యాచరణ ప్రకటించాలని కోరారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే రానున్న రోజుల్లో యువమోర్చా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు జాకీర్ హుస్సేన్, దీజీవీ రాష్ట్ర నాయకులు విజేందర్ రెడ్డి, జిల్లా నాయకులు నిశ్వంత్, మిద్దె రవి, సంతోష్, పరమేశ్, ప్రశాంత్, ప్రవీణ్, జయప్రకాష్, ఆనంద్ సింగ్, వెంకటేష్, సాయి, అరవింద్, భరత్, శివ, విష్ణు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డిని కలిసిన నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి



దుండిగల్, జులై 29,(వుదయం ప్రతినిధి ),

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బి అర్ ఎస్ పార్టీ నాయకులు నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి తాడేపల్లి లోని వారి నివాసంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి కలిసి దిగిన అరుదైన ఫోటోతో రూపొందించిన ఫ్రేమ్‌ను ఆయనకు జ్ఞాపికగా బహుకరించారు. ఆ ఫోటోను ఆసక్తిగా పరిశీలించిన జగన్ మోహన్ రెడ్డి ఆనందం వ్యక్తం చేస్తూ, జ్ఞాపికను అందించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దీ=ూ నాయకులు తెలంగాణ సాయి, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# నిత్యం ట్రాఫిక్ నరకం

సంగారెడ్డి వుదయం బసవేశ్వర విగ్రహం సమీప హైవే బ్రిడ్జి కింద వాహనదారుల అవస్థలు



సంగారెడ్డి: సంగారెడ్డి బైపాస్ రోడ్డులోని బసవేశ్వర విగ్రహం సమీపంలో ఉన్న హైవే బ్రిడ్జి కింద ప్రతిరోజూ ఉదయం వేళల్లో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుండటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఇరుకైన అండర్‌పాస్ కారణంగా వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. ఒకవైపు నుంచి మరోవైపు వెళ్లే వాహనాలు భారీగా నిలిచిపోవడంతో ట్రాఫిక్ క్రమంగా పెరిగి వాహనదారులు గంటల తరబడి ఇబ్బందులు పడాల్సి వస్తోంది.

ఉదయం పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు, వ్యాపారులు ఈ ట్రాఫిక్ సమస్యతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు, ఇతర అత్యవసర వాహనాలు సైతం ట్రాఫిక్‌లో చిక్కుకునే పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకూ వాహనాల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో అండర్‌పాస్ వద్ద ట్రాఫిక్ సమస్య మరింత తీవ్రమవుతోందని వాహనదారులు చెబుతున్నారు. ప్రతిరోజూ ఇదే పరిస్థితి కొనసాగుతున్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అధికారులు చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడంతో పాటు అండర్‌పాస్ విస్తరణ లేదా ప్రత్యామ్నాయ మార్గాల ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలని వాహనదారులు కోరుతున్నారు. సంబంధిత శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, పీక్ అవర్స్‌లో ట్రాఫిక్ సమస్యకు తక్షణ పరిష్కారం చూపడంతో పాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా శాశ్వత చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పట్టు పరిశ్రమతో రైతులకు నెలకు స్థిర ఆదాయం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**వరి కంటే తక్కువ నీటితో రెండు ఎకరాల్లో మల్బరీ సాగు సాధ్యం**

**ఎకరానికి ఏడాదికి ?2 లక్షల నుండి ?3 లక్షల వరకు సంపాదన**

**జిల్లాలో మార్కెటింగ్ వసతి కోసం భూమి కేటాయింపునకు కలెక్టర్ హామీ**

**'నా పట్టు నా అభిమానం 2.0' జిల్లా స్థాయి భాగస్వామ్య వర్గాల సమావేశం**



సిద్దిపేట, జులై 29 (వుదయం బ్యూరో) వ్యవసాయ అనుబంధ రంగాల్లో అత్యధిక, స్థిరమైన రాబడిని అందించే పట్టుపురుగుల పెంపకంపై జిల్లా రైతులు ప్రత్యేక దృష్టి సారించాలని సిద్దిపేట జిల్లా కలెక్టర్ కె. హైమావతి పిలుపునిచ్చారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మేరా రేషన్ మేరా అభియాన్–2.0' (నా పట్టు నా అభిమానం 2.0) కింద నిర్వహించిన జిల్లా స్థాయి భాగస్వామ్య వర్గాల సంప్రదింపుల సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సిద్దిపేట జిల్లా పట్టుపురుగుల పెంపకానికి ఎంతో అనుకూలమైనదని, మంచి మార్కెటింగ్ అవకాశాలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. నీటి వినియోగం విషయమై స్పందిస్తూ, ఒక్క ఎకరం వరి సాగుకు అయ్యే నీటితో రెండు ఎకరాల మల్బరీ తోటలను సమర్థవంతంగా పండించవచ్చని స్పష్టం చేశారు. మల్బరీ సాగు ద్వారా ఏడాదికి 5 సార్లు పంట చేతికి వస్తుంది ఒక ఎకరంలో ఏడాదికి ?2 లక్షల నుండి ?3 లక్షల వరకు ఆదాయం ఆర్జించవచ్చు. ప్రస్తుతం జిల్లాలోని 482 మంది రైతులు 1,313 ఎకరాల్లో మల్బరీ సాగు చేస్తున్నారు. 2026–27 సంవత్సరానికి గాను 200 ఎకరాల నూతన లక్ష్యానికి గానూ ఇప్పటికే 42 ఎకరాల సాగు పూర్తయింది. ప్రస్తుత ఎల్ నినో పరిస్థితుల్లో రైతులను లాభదాయకమైన పట్టు పరిశ్రమ వైపు మళ్లించడం సులువవుతుందని, ఆ దిశగా అధికారులు రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఇప్పటికే విజయవంతంగా పట్టు సాగు చేస్తున్న రైతుల అనుభవాలను ఇతరులతో పంచుకోవాలని, కొత్త రైతులకు అవగాహన కల్పించేందుకు విజయవంతమైన పట్టు క్షేత్రాలకు పర్యటనలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో పట్టుపురుగుల మార్కెటింగ్ సౌకర్యం కోసం అవసరమైతే లిభూమిని కేటాయిస్తాననిలి కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే భూగర్భ జలాల పెంపునకు రైతులు 'విబి జి రాంజీ' పథకం ద్వారా తమ పొలాల్లో ఉచితంగా ఫామ్ పాండ్లను నిర్మించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో పట్టు పరిశ్రమ తెలంగాణ రాష్ట్ర నోడల్ అధికారి లత, అసిస్టెంట్ డైరెక్టర్ ఇంద్రసేనారెడ్డి జిల్లాలో చేపట్టిన అభివృద్ధి చర్యలను వివరించారు. కాగా, ఈ కార్యక్రమంలో మేరా రేషన్ మేరా అభియాన్ 2.0 రాష్ట్ర నోడల్ అధికారి తిరుపం రెడ్డి, పట్టు పరిశ్రమ శాఖ అధికారులు, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన పట్టు రైతులు పాల్గొన్నారు.

# నిజాంపేట్ లో ఘనంగా గురు పౌర్ణమి వేడుకలు



నిజాంపేట్, జులై 29,(వుదయం ప్రతినిధి ),

గురు పౌర్ణమి సందర్భంగా ఆలయ ధర్మకర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని

నిజాంపేట్, రాజీవ్ గృహకల్ప, మధుర నగర్, నిజాంపేట్ వాటర్ ట్యాంక్ వద్ద వెలసిన శ్రీ సద్గురు సాయినాథ్ ఆలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాయి బాబా ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ నాయకులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, ఆలయ చైర్మన్ రమణబాబు, మేకల శివ, ప్రసాద్, ఎం. శ్రీనివాస్, బాలకృష్ణ, కిరణ్ కుమార్ గౌడ్, నాయబ్, మురళి చారి, గణేష్, సరిత రెడ్డి, ఉష, పద్మ, రాజేష్, మొరంపూడి శ్రీనివాస్, హరిబాబు, రఘు, రమేష్, కాలనీ వాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ మందా సురేఖ రెడ్డికి "కళారత్న అవార్డు"

## – ఘనంగా సన్మానం



నాగర్ కర్నూల్ జులై 29 (వుదయం ప్రతినిధి) జిల్లా కేంద్రానికి చెందిన ప్రధాన ఉపాధ్యాయురాలు డాక్టర్ మందా సురేఖ రెడ్డి కి "కళా రత్న" అవార్డుతో ఘనంగా సత్కరించారు. గురు పౌర్ణమి ని పురస్కరించుకొని హైదరాబాద్ లోని గ్లోబల్ ఫైన్ ఆర్ట్స్, యోగ ఎడ్యుకేషనల్ అకాడమీ తెలంగాణ భాషా సాంస్కృతిక, పర్యాటక శాఖ సౌజన్యంతో ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆమెను సన్మానించి కళారత్న అవార్డుతో సత్కరించారు. మంద సురేఖ రెడ్డి మోటివేషనల్ స్పీచ్ లు, ఆధ్యాత్మిక ప్రవచనాలు వంటి వాటితో సమాజాన్ని జాగృతం చేస్తున్నందుకుగాను ఆమెకు ఈ గుర్తింపు లభించింది. గురు పౌర్ణమి సందర్భంగా గురువు విశిష్టత,జాతి నిర్మాణంలో గురువు పాత్ర చాలా గొప్పదని సనాతన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలకు మూలం వేదాలు పురాణాలు ఇతిహాసాలు, ఉపనిషత్తులు వాఙ్మయ సంపద భారత జాతిని సత్యం ధర్మం అనే రెండు అంశాలపై నడిపిస్తుందని ఆమె విశ్లేషణాత్మకంగా అందించిన వ్యాసాలు ప్రసంగాలతో ఆమె ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. గురువుకు సమాజంలో ఉన్న స్థానాన్ని విశ్లేషణాత్మకంగా వివరించడంలో ఆమె చూపిన ప్రతిభ అందరిని ఆకట్టుకుంది. ప్రధాని మోడీ కలలు కన్నా విశ్వగురు స్థానాన్ని సాధించాలంటే గురువుల శిష్యుల శక్తి సామర్థ్యాలు దేశానికి అవసరమని శాస్త్ర సాంకేతిక విషయాలన్నీ వేదాలు ఉపనిషత్తులు భగవద్గీతలోనే ఉన్నాయని ఆమె వివరించారు. కార్యక్రమాన్ని నిర్వాహకులు డాక్టర్ మల్లెపూల వెంకటరమణ ఫౌండర్, చైర్మన్, బిజెపి కల్చరల్ సెల్ కన్వీనర్ మానవ హక్కుల పరిరక్షణ కమిటీ కల్చరల్ కోఆర్డినేటర్ దేవాజ్ఞ సరస్వతి శర్మ, కేవీఎల్ నరసింహారావు తేలు విజయ, ప్రేమలత క్షీరసాగర్ రామకృష్ణ తదితర చేతిలో మీదుగా కళారత్న అవార్డును అందించి గజమాలతో సత్కరించి మెమొంటోను అందించారు.

మంద సురేఖ రెడ్డి నాగర్ కర్నూల్ జిల్లా ముష్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన సంస్థలకు ఆమె ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. తనకు కళారత్న అవార్డు అందడం ఎంతగానో ఆనందం కలిగించిందని మంద సురేఖ రెడ్డి అన్నారు.

# సమస్యల పరిష్కార అభివృద్ధికి సర్వసభ్య సమావేశం చక్కటి వేదిక

## –ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి మండల ప్రత్యేక అధికారి శ్రీనివాస్

ఊర్కొండ న్యూస్ 29వుదయం ప్రతినిధి నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఈరోజు ఊరుకొండ మండల కేంద్రంలో రైతు వేదిక నందు సమస్యల పరిష్కార అభివృద్ధికి సర్వసభ్య సమావేశం చక్కటి వేదిక అవుతుందని, మండల పరిధిలోని గ్రామాల సమస్యలు పరిష్కరించబడుతాయని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణములోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సాధారణ సర్వ సభ్య సమావేశమును మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం ఈ సమావేశంలో వివిధ విభాగాలకు చెందిన అధికారులు సాధించిన ప్రగతి వివరాలను, ప్రభుత్వ సమాచారాన్ని వివరించారు. సమావేశంలో గ్రామాల సమస్యలు సర్పంచులు, ఎంపీడీవో దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం ఎంపీడీవో సర్పంచుల యొక్క సమస్యలు విన్న తర్వాత మాట్లాడుతూ ఏ ఒక్కరూ కూడా నిరాశ నిస్పృహలకు గురి కావద్దని తెలిపారు. ప్రభుత్వం చేపట్టే ప్రతి అంశాన్ని మండలంలోని అన్ని పంచాయతీలకు వర్తింపజేయడమే అధికారులుగా మా లక్ష్యము అని తెలిపారు. అదేవిధంగా అన్ని గ్రామాలు ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చాలని, యోగాను జీవనశైలిగా మార్చుకోవాలని తెలిపారు. ప్రతి గ్రామంలో చెత్త సేకరణ తప్పనిసరిగా జరగాలని, వీధిలైట్ల సమస్యను వెనివెంటనే పరిష్కరించే దిశలో తాము చర్యలు చేపడతామని తెలిపారు. సచివాలయ ఉద్యోగులందరూ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి ఉత్తమ సేవలను కొనసాగించాలని తెలిపారు.



అంతేకాకుండా సర్పంచులు,తగిన సలహాలతో సచివాలయ అభివృద్ధికి తోడ్పడాలని తెలిపారు. అపోహలకు తాగు ఇవ్వరాదని, సంతోషకరమైన ఆరోగ్యకరమైన ధర్మారముగా మార్చుకుందాం అని వారు విజ్ఞప్తి చేశారు. వర్షాలు ఉన్నందున రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అందరినీ సమన్వయపరిచి అభివృద్ధికి తోడ్పడాలని సర్పంచులకు వారు కోరారుప్రతి పంచాయతీ అభివృద్ధి సర్పంచుల యొక్క కీలకపాత్ర ఎంతో ఉందని తెలిపారు. అభివృద్ధికి సర్పంచులు సహకరించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్లు వేయుడానికి తగిన ప్రతిపాదనలు జిల్లా ఉన్నతాధికారులకు పంపడం జరిగిందని తెలిపారు. సర్వసభ్య సమావేశానికి ఇకనుంచి అన్ని విభాగాల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, అట్లు లేనియెడల జిల్లా కలెక్టర్కు నివేదిక పంపడం జరుగుతుందని వారు తెలిపారు. ఏ గ్రామంలో కూడా నీటి కొరత ఉండరాదని తెలిపారు. విద్య, వైద్య, నీరు తదితర అంశాలపై తప్పనిసరిగా దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామాలలో పరిశుభ్రత ఎంతో అవసరమని తెలిపారు. అంతేకాకుండా గ్రామాలలో ఉన్నటువంటి ట్యాంకులను శుభ్రం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు, సర్పంచులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# "ప్రతి ఓటరు ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొనాలి"

## బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్

నాగర్ కర్నూల్, జులై 29 (వుదయం ప్రతినిధి) : ఎస్ఐఆర్ – ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పోతుగంటి భరత్ ప్రసాద్ పిలుపునిచ్చారు. బుధవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని నాగనూలు మరియు దేశ్ ఇటిక్యాల్ బూత్‌లను సందర్శించిన ఆయన, ఎస్ఐఆర్ కార్యక్రమం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బీఎల్ఏలు, బూత్ కార్యకర్తలతో మాట్లాడుతూ, ప్రతి ఇంటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలు అందించాలని, ఓటరు వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడమే బీజేపీ బూత్ స్థాయి బలోపేతానికి బలమైన పునాది అని అన్నారు. అధికారులతో సమన్వయం చేసుకుని ఎలాంటి లోపాలు లేకుండా ప్రక్రియను పూర్తి చేయాలని కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు చెవ్వ ప్రమోద్ కుమార్, పార్టీ కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో అప్రమత్తంగా ఉండాలి

**ప్రజలకు అవగాహన కల్పించిన గౌడుగుపల్లి సర్పంచ్ వనజ స్వామి**




దౌల్తాబాద్ జులై 30(వుదయం):వర్షాకాలంలో సంభవించే ప్రమాదాల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని గౌడుగుపల్లి గ్రామ సర్పంచ్ మద్దెల వనజ స్వామి సూచించారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో వర్షాకాల భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక పోస్టర్‌ను బుధవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో ఎక్కడా వర్షపు నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, దోమల వ్యాప్తిని అరికట్టేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. కరెంట్ స్తంభాలు, తెగిపోయిన విద్యుత్ వైర్లు, ఇంట్లోని స్విచ్‌బోర్డులు, ప్లగ్ పాయింట్లను తడి చేతులతో తాకరాదని హెచ్చరించారు.వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ మోటార్లు, స్టార్టర్ బాక్స్‌ల వద్ద పాములు, విషపురుగులు ఉండే అవకాశం ఉన్నందున రైతులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. శిథిలావస్థలో ఉన్న లేదా పగుళ్లు ఏర్పడిన ఇళ్లలో నివసించకుండా, అవసరమైతే వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు.అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే గ్రామపంచాయతీ లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని, ప్రతి కుటుంబం భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు. వర్షాకాలంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉంటే ప్రమాదాలను నివారించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించవచ్చని సర్పంచ్ మద్దెల వనజ స్వామి తెలిపారు.

# ఫామ్‌పాండ్ పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ పాండు సమీక్ష



సంగారెడ్డి వుదయం కొండాపూర్ మండలంలో ఫామ్‌పాండ్ పనులను వేగవంతం చేయాలి -- నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలికొండాపూర్: మండలంలో కొనసాగుతున్న ఫామ్‌పాండ్ పనుల పురోగతిపై అదనపు కలెక్టర్ పాండు సమీక్ష నిర్వహించారు. ఫామ్‌పాండ్ పనులను నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. పనుల పురోగతి, అమలు తీరుతో పాటు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.జిల్లా పరిషత్ సీఈవో, డిప్యూటీ సీఈవో, అసిస్టెంట్ పీడీలతో కలిసి ఫామ్‌పాండ్ పనుల పురోగతిని సమీక్షించిన అదనపు కలెక్టర్ పాండు, గ్రామీణ ప్రాంతాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫామ్‌పాండ్‌ల నిర్మాణం ద్వారా రైతులకు, గ్రామీణ ప్రజలకు కలిగే ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పనుల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగం పెంచాలని ఆదేశించారు.అనంతరం గంగారం గ్రామంలో కొనసాగుతున్న ఫామ్‌పాండ్ పనులను అదనపు కలెక్టర్ పాండు అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనుల నాణ్యతను పరిశీలించి, నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులకు సూచించారు. పనులు వేగంగా కొనసాగడంతో పాటు నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని తెలిపారు.ఫామ్‌పాండ్ పనులలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం చోటుచేసుకోకుండా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని, క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అదనపు కలెక్టర్ పాండు సూచించారు. రైతులకు ఉపయోగపడే విధంగా పనులను నాణ్యతతో పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఏపీవో, ఈసీలు, టీఏలు, ఏపీఎం, సీసీలు తదితర అధికారులు పాల్గొన్నారు.

# మూడున్నరేళ్ల క్రితం రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటను నేటికీ నిలబెట్టుకుంటున్న జగ్గారెడ్డి



సంగారెడ్డి వుదయం.: మూడున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటకు కట్టుబడి ఇప్పటి వరకు పార్టీ, ప్రభుత్వ రాజకీయ వ్యవహారాలపై తాను బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి స్పష్టం చేశారు. తన మనసులో ఒకటి పెట్టుకుని బయట మరొకటి మాట్లాడే వ్యక్తిని కాదని, ఏదైనా అంశంపై మాట్లాడాల్సిన అవసరం వస్తే ముందుగా ఢిల్లీ వెళ్లి రాహుల్ గాంధీతో చర్చించిన తర్వాతే బహిరంగంగా మాట్లాడతానని తెలిపారు.మూడున్నరేళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీలో లోపాలు ఉన్నప్పుడు తాను వాటిపై బహిరంగంగానే మాట్లాడానని జగ్గారెడ్డి గుర్తుచేశారు. పార్టీ కార్యకర్తలకు సంబంధించిన వ్యవహారాలు, పార్టీ అంతర్గత అంశాలపై అప్పట్లో అంతర్గతంగా, అవసరమైన సందర్భాల్లో బహిరంగంగానూ చర్చించానని చెప్పారు. అయితే ఇటీవల పీఏసీ సమావేశాల్లో అంతర్గతంగా చర్చించే విషయాలు కూడా బయటకు వస్తున్నాయని, అందుకే పీఏసీ సమావేశాలకు హాజరు కావడం మానుకున్నానని వెల్లడించారు.
తాను పీఏసీ సమావేశాలకు హాజరై ఉంటే పార్టీలో జరుగుతున్న పరిణామాలను ఏఐసీసీ ఇన్‌చార్జి, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లేవాడినని అన్నారు. అయితే తాను సమావేశాల్లో మాట్లాడిన అంశాలు మళ్లీ బయటకు వచ్చే అవకాశం ఉండటంతోనే సమావేశాలకు దూరంగా ఉన్నానని జగ్గారెడ్డి వివరించారు. గత మూడున్నరేళ్లుగా కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన రాజకీయ, ప్రభుత్వ వ్యవహారాలపై తాను ఎక్కడా బహిరంగంగా కానీ, అంతర్గతంగా కానీ చర్చించలేదని స్పష్టం చేశారు.

**రాహుల్ గాంధీతో 15 నిమిషాల భేటీ**

ఎన్నికలకు ముందు రాహుల్ గాంధీ సుమారు 40 మంది కాంగ్రెస్ నాయకులను ఢిల్లీకి ఆహ్వానించిన సమయంలో తనకు కూడా ఆహ్వానం అందిందని జగ్గారెడ్డి తెలిపారు. ఆ సమావేశంలో రాహుల్ గాంధీతో సుమారు 15 నిమిషాల పాటు మాట్లాడే అవకాశం లభించిందన్నారు.
తన రాజకీయ ప్రయాణం సంగారెడ్డి రాంనగర్‌లోని రాంమందిర్ నుంచి విద్యార్థి నాయకుడిగా ప్రారంభమైందని, అక్కడి నుంచి రాజకీయంగా ఎదుగుతూ చివరకు ఢిల్లీలో రాహుల్ గాంధీ నివాసానికి వచ్చి ఆయన ఎదుట కూర్చొని మాట్లాడే స్థాయికి చేరుకున్నానని చెప్పినట్లు జగ్గారెడ్డి వివరించారు. ఒకరోజు రాహుల్ గాంధీ ఎదుట కూర్చొని మాట్లాడాలని తాను అనుకున్నానని, ఆ రోజు తన కోరిక నెరవేరిందని ఆయనతో చెప్పానన్నారు.దేశంలో ఏ పార్టీకి చెందిన నాయకుడు ప్రధానమంత్రిగా ఉన్నా, అధికారంలో ఉన్నంతకాలమే ప్రజలు ఎక్కువగా గుర్తుంచుకుంటారని తాను రాహుల్ గాంధీతో చెప్పానని జగ్గారెడ్డి తెలిపారు. అయితే ఎలాంటి పదవులు లేకపోయినా ప్రజలు చిరకాలం గుర్తుంచుకునే కుటుంబాల్లో రాహుల్ గాంధీ కుటుంబం ఒకటని తాను చెప్పినట్లు వెల్లడించారు.

**'మీకు ఎవరిపై కోపం ఉన్నా మీడియా ముందు మాట్లాడకండి'**

ఆ సమయంలో రాహుల్ గాంధీ తనను పక్కకు పిలిచి ఒక మాట చెబుతాను వింటావా అని అడిగారని జగ్గారెడ్డి తెలిపారు. మీకు ఎవరిపైనైనా కోపం ఉన్నా, ఏదైనా అసంతృప్తి ఉన్నా మీడియా ముందు మాట్లాడవద్దని, ఢిల్లీకి వచ్చి తనతో నేరుగా మాట్లాడాలని రాహుల్ గాంధీ సూచించారని చెప్పారు.ఆ రోజు రాహుల్ గాంధీకి ఇచ్చిన మాటకు కట్టుబడే తాను గత మూడున్నరేళ్లుగా కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం, రాజకీయ వ్యవహారాలపై బహిరంగంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని జగ్గారెడ్డి పేర్కొన్నారు. ఇకపై కూడా ఏదైనా ముఖ్యమైన అంశంపై మాట్లాడాల్సిన అవసరం వస్తే ముందుగా ఢిల్లీకి వెళ్లి రాహుల్ గాంధీతో మాట్లాడిన తర్వాతే బయటకు వచ్చి తన అభిప్రాయాన్ని వెల్లడిస్తానని స్పష్టం చేశారు.

**'నాకు ఓ పొలిటికల్ డిజైన్ ఉంది.. నవంబర్‌లో చెబుతా'**

ఇదిలా ఉండగా, తన రాజకీయ భవిష్యత్తుపై జగ్గారెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయంగా తన మనసులో ఒక కోరిక ఉందని, తనకు ఒక పొలిటికల్ డిజైన్ కూడా ఉందని అన్నారు. అయితే ఆ విషయాన్ని ఇప్పుడే వెల్లడించబోనని, నవంబర్‌లో తన రాజకీయ ప్రణాళికను ప్రకటిస్తానని తెలిపారు.రాబోయే మూడు నెలల కాలంలో రాజకీయంగా తనకు మరింత క్లారిటీ వస్తుందని జగ్గారెడ్డి పేర్కొన్నారు. తనకు కుటుంబం కంటే ప్రజలు, రాజకీయాలే ముఖ్యమని అన్నారు. తాను 24 గంటలూ ప్రజలు, రాజకీయాల గురించే ఆలోచిస్తానని తెలిపారు.
జగ్గారెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి. ముఖ్యంగా నవంబర్‌లో తన 'పొలిటికల్ డిజైన్'ను వెల్లడిస్తానన్న వ్యాఖ్యలపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. అయితే ఆయన ఉద్దేశం ఏమిటి, రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ నిర్ణయాలు తీసుకోబోతున్నారనే విషయంపై స్పష్టత రావాలంటే నవంబర్ వరకు వేచి చూడాల్సిందే.



# దేవాలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

**భక్తుల సహకారంతో శ్రీ నవరత్నాలయ దేవస్థానం అభివృద్ధి చేయండి.**
**రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పిలుపు**

సంగారెడ్డి ,వుదయం :: సంగారెడ్డి పట్టణంలోని శ్రీ నవరత్నాలయ దేవస్థానం పునర్నిర్మాణ పనుల్లో భక్తులందరూ భాగస్వాములు కావాలని రంగంపేట పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పిలుపునిచ్చారు. దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణం కేవలం ఆలయ కమిటీ బాధ్యత మాత్రమే కాదని, భక్తులందరూ తమ వంతు సహకారం అందించినప్పుడే ఆలయ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని ఆయన అన్నారు.మంగళవారం శ్రీ నవరత్నాలయ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆలయ పునర్నిర్మాణ పనుల పురోగతి, భవిష్యత్‌లో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ఆలయ కమిటీ సభ్యులతో చర్చించారు. దేవాలయం ఆధ్యాత్మికతకు, భక్తిభావానికి ప్రతీకగా నిలుస్తుందని, ఆలయ పునర్నిర్మాణం పూర్తయితే భక్తులకు మరింత ఆహ్లాదకరమైన, ప్రశాంతమైన ఆధ్యాత్మిక వాతావరణం అందుబాటులోకి వస్తుందని పేర్కొన్నారు.దేవాలయ నిర్మాణం, పునర్నిర్మాణం వంటి పవిత్రమైన కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన సూచించారు. భక్తుల సహకారం, దాతల చేయూత, ఆలయ కమిటీ సభ్యుల సమన్వయంతో శ్రీ నవరత్నాలయ దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసి, భక్తులకు మెరుగైన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు కృషి చేయాలని అన్నారు.
దేవాలయాల అభివృద్ధి ద్వారా సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందడంతో పాటు ప్రజల్లో ప్రశాంతత, భక్తిభావం, సనాతన ధర్మంపై విశ్వాసం మరింత బలపడుతుందని శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి పేర్కొన్నారు. ఆలయ పునర్నిర్మాణ పనులకు భక్తులు, ప్రజలు తమ వంతు సహాయ సహకారాలు అందించి పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.
ఈ సమావేశంలో శ్రీ నవరత్నాలయ దేవస్థానం ఆలయ కమిటీ సభ్యులు పాల్గొని పునర్నిర్మాణ పనులు, ఆలయ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. ఆలయ పునర్నిర్మాణ కార్యక్రమాన్ని భక్తుల సహకారంతో విజయవంతంగా పూర్తి చేసేందుకు సమష్టిగా కృషి చేయాలని నిర్ణయించారు.

# వన్య ప్రాణులను వేటాడి చంపినా వేటగాళ్ల కు రిమాండ్

అచ్చంపేట జులై 29 (వుదయం ప్రతినిధి)నియోజకవర్గంలోని పద్మారం తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పీర్ల దేవుని చెలక అటవీ ప్రాంతంలో పద్మారం, గోనబోయిన పల్లి గ్రామానికి చెందిన వ్యక్తులు వన్య ప్రాణి సాంబార్ జింక మాంసాన్ని ముక్కలుగా చేసి పరస్పరం పంచుకొని భుజించిన ఘటన ఆలస్యం గా వెలుగులోకి వచ్చింది.జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర తెలిపిన వివరాల ప్రకారం
అటవీశాఖ అధికారులు అత్యంత స్పందించి సంఘటన స్థలాన్ని పరిశీలించి, ఆధారాలను సేకరించి సమగ్ర విచారణ చేపట్టారని విచారణలో ఘటనకు సంబంధించి 17 మంది నిందితులను గుర్తించి అరెస్టు చేసి,బుధవారం న్యాయస్థానంలో హాజరుపరచగా, న్యాయస్థానం వారిని 14 రోజుల జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపుతూ కల్వకుర్తి సబ్‌జైలుకు తరలించాలని ఆదేశించింది.
ఈ దాడుల్లో అచ్చంపేట ఫారెస్ట్ రేంజ్ అధికారులు ఎఫ్ డి వో చంద్ర శేఖర్,ఎం.ఏ. సుబూర్, ఈశ్వర్, మగ్దూం హుస్సేన్ పాల్గొన్నారు.డి ఎఫ్ వో రేవంత్ చంద్ర మాట్లాడుతూ వన్యప్రాణులు ప్రకృతి సమతుల్యతకు మూలస్తంభాలని, వాటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్నారు. వన్యప్రాణులను వేటాడడం, చంపడం, గాయపరచడం, ఉచ్చులు ఏర్పాటు చేయడం, విషప్రయోగం చేయడం, మాంసం లేదా ఇతర అవయవాలను స్వాధీనం చేసుకోవడం, నిల్వ చేయడం, కొనుగోలు చేయడం, విక్రయించడం, రవాణా చేయడం లేదా వినియోగించడం వంటి చర్యలన్నీ వన్యప్రాణి (సంరక్షణ) చట్టం, 1972 ప్రకారం తీవ్రమైన శిక్షార్హమైన నేరాలని స్పష్టం చేశారు.అటవీ జంతువులపై జరిగే ప్రతి నేరాన్ని






అటవీశాఖ అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. నేరస్థులపై చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద కఠిన చర్యలు తీసుకొని, అరెస్టు చేసి న్యాయస్థానం ముందు హాజరుపరుస్తామని తెలిపారు.అడవుల్లో ఎక్కడైనా వేట, ఉచ్చులు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం లేదా వన్యప్రాణులకు సంబంధించిన అక్రమ కార్యకలాపాలు గమనించిన వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లో అక్రమ వేటను పూర్తిగా అరికట్టి, వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ నిరంతరం కట్టుబడి పనిచేస్తుందని అయన తెలిపారు.

# ఓటర్ల జాబితా సవరణపై బీఆర్ఎస్ ఆరోపణలు

**అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసిన ప్రజాప్రతినిధులు**

నాగర్‌కర్నూల్, జులై 29 (వుదయం ప్రతినిధి) : నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ – ూ×= ప్రక్రియలో అవకతవకలు జరుగుతున్నాయని, అధికార యంత్రాంగం అధికార పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఆరోపించారు.
బుధవారం నాడు జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ జెడ్పీటీసీ చికోండ్ర శ్రీశైలం, మున్సిపల్ కౌన్సిలర్ తిమ్మాజీపేట పాండు, పార్టీ సమన్వయకర్త అతినారపు విష్ణు తదితరులు మాట్లాడారు.ఆగస్టు 3వ తేదీ వరకు ఎన్యుమరేషన్ ఫారాలు ఇచ్చేందుకు ఈసీ గడువు ఇచ్చినప్పటికీ, ూజు=ాలు అత్యుత్సాహం చూపి పెద్ద ఎత్తున ఓటర్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంలో సుమారు 16 వేల మంది ఓటర్లను "వలస ఓటర్లు"గా, మరో 6 వేల మందిని "ూఎ-ంవత్"గా మార్చారని అనుమానం వ్యక్తం చేశారు. ఇదంతా అధికార పార్టీ నేతల ఒత్తిడితోనే



జరుగుతుందని, దీూలకు మౌఖిక ఆదేశాలు ఇచ్చారని విమర్శించారు.స్థానిక ఎమ్మెల్యే ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ దీూ, కార్యకర్తల సమీక్ష సమావేశానికి ూజు=ాలు హాజరయ్యారని, ఎంపీడీవో కార్యాలయాలు కాంగ్రెస్ పార్టీ సమావేశాలకు వేదికలుగా మారాయని ఆరోపించారు. ఇది ఎన్నికల సంఘం నిబంధనలకు విరుద్ధమని, రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈనెల 25న =ఖూ, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు చర్యలు లేవని పేర్కొన్నారు.ప్రతిపక్షాలు ఆందోళన చేస్తే అక్రమ కేసులు పెడుతున్నారని, అదే అధికార పార్టీ చేస్తే సహకారం అందిస్తున్నారని ఆరోపించారు. తిమ్మాజీపేటలో సీఎం దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే కేసులు పెట్టారని, అదే నాగర్‌కర్నూల్‌లో ప్రధాని దిష్టిబొమ్మ కాలిస్తే అగ్గిపెట్టె కూడా ఇచ్చారని పోలీసుల ద్వంద్వ వైఖరిని విమర్శించారు.
పోలీసులు, అధికారులు ద్వంద్వ వైఖరి విడనాడి రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని, బీఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమ కేసులు నమోదు చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు. ూ×= ప్రక్రియలో జరుగుతున్న అవకతవకలపై త్వరలో మరింత కార్యాచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లగంటి వెంకటయ్య, బీఆర్ఎస్ నాయకులు కేశవులు గౌడ్, ముమ్మడి నాగేష్ చారి, రామకృష్ణ రెడ్డి, ఎం.డి. గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంఘాల అభివృద్ధికి కార్యాచరణే బాట

*ఐదేళ్ల యాక్షన్ ప్లాన్ రూపకల్పనపై మహిళా సంఘాల ప్రతినిధులకు శిక్షణ*
*మోడల్ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం*
*సభ్యుల కలలు, గ్రామ సంఘాల లక్ష్యాలకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలి: ఏపీయం శంకుంతల*



(వూదయం)పెద్ద శంకరంపేట ప్రతినిధి జులై 29
మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసి, గ్రామాల అభివృద్ధిలో వారి భాగస్వామ్యాన్ని పెంచే లక్ష్యంతో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మోడల్ క్లస్టర్ లెవల్ ఫెడరేషన్ (ఎం.సీ.ఎల్.ఎఫ్) ఆధ్వర్యంలో వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సభ్యుల వ్యక్తిగత కలలు, గ్రామ సంఘాల లక్ష్యాలను వచ్చే లిఐదేళ్ల వార్షిక కార్యాచరణ ప్రణాళిక (యాన్యువల్ యాక్షన్ ప్లాన్)లిలో పొందుపరిచి వాటిని కార్యరూపంలోకి తీసుకువచ్చే విధానంపై సవివరంగా అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి, మహిళల ఆర్థిక సాధికారత, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు కార్యాచరణ ప్రణాళిక కీలకమని వివరించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శకుంతల, సీసీలు అబేద్, వీరచారి, స్వరూప, అనసూయ, అకౌంటెంట్ సాయిరెడ్డి, వీఓఏలు, గ్రామ సంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

# వైభవంగా గురు పౌర్ణమి కార్యక్రమం

**కోకట్ రోడ్డు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు.**
**ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తుల సందడి.**

యాలాల జులై 29 వుదయం ప్రతినిధి:- గురు పౌర్ణమి సందర్భంగా కోకట్ రోడ్డు మార్గంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాలల మండలం కోకట్ సమీపంలోని శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో బుధవారం భక్తులు గురు పౌర్ణమి కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తాండూర్ నియోజవర్గ పరిసరాల గ్రామాల భక్తులు పెద్ద ఎత్తున హాజరై మొక్కులు తీర్చుకున్నారు. అదేవిధంగా తాండూరు మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, దంపతులు పూజలో పాల్గొన్నారు. తాండూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దీప నర్సింలు,




తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సింలు పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద తాండూరు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి భావనల్ల శంకర్ యాదవ్ దంపతులు, వారి కుమారుడు అభినవ్ సాయి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ శిరిడి సాయిబాబా ఆలయం వద్ద ఉదయం నుండి సాయంత్రం వరకు భక్తులు పెద్ద ఎత్తున హాజరై పూజలు నిర్వహించారు. శ్రీ షిరిడి సాయిబాబా సేవకులు అక్కడికి వచ్చిన భక్తులకు ఏ లాంటి ఇబ్బందులు ఏర్పడకుండా అన్ని ఏర్పాట్లు చేశారు.

# పనులు ఎన్నో.. జీతాలు సున్నా..!

**మూడు నెలలుగా వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్లు**
**బకాయి జీతాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**



(వూదయం)పెద్ద శంకరంపేట ప్రతినిధి జులై 29 మెదక్ జిల్లా పెద్ద శంకరాపేట మండల కేంద్రంలో మూడు నెలలుగా వేతనాలు అందక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని పెద్ద శంకరంపేట మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు ఆవేదన వ్యక్తం చేశారు. బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని కోరుతూ బుధవారం ఎంపీడీవోకు వినతిపత్రం సమర్పించారు. అనంతరం నిరసనగా నిర్వహించిన సమీక్ష సమావేశాన్ని బహిష్కరించారు. ఫీల్డ్ అసిస్టెంట్లు మాట్లాడుతూ.. వీబీజీ రాంజీ (జలసిరి) పనులు, ఇందిరమ్మ ఇళ్ల ఫోటో క్యాప్చర్, కార్మికుల హాజరు నమోదు, వనమహోత్సవ కార్యక్రమాలు తదితర అనేక ప్రభుత్వ బాధ్యతలను నిరంతరం నిర్వర్తిస్తున్నప్పటికీ, మూడు నెలలుగా జీతాలు చెల్లించకపోవడం వల్ల కుటుంబ పోషణ భారంగా మారిందని వాపోయారు.
ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం వెంటనే గుర్తించి, పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని కోరారు. ఇకపై వేతనాల చెల్లింపులో జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు విజ్ఞప్తి చేశారు.

# శిథిల భవనాలను వెంటనే ఖాళీ చేయించాలి

**: మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్**
**– వర్షాకాలంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి**
**– అధికారులకు పలు కీలక ఆదేశాలు**



వుదయం, సిద్దిపేట ప్రతినిధి వర్షాకాలంలో ప్రజల భద్రత, పట్టణ పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున్ అధికారులను ఆదేశించారు. బుధవారం సిద్దిపేట పురపాలక సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మున్సిపల్ అధికారులు, సిబ్బందితో వర్షాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.
పట్టణంలోని శిథిలావస్థలో ఉన్న భవనాలను వెంటనే గుర్తించి, వాటిలో నివసిస్తున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు చేపట్టాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణను క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ, మురుగునీరు ఎక్కడా నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని, నాళాలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సానిటరీ సిబ్బందికి ఆదేశించారు.
ప్రజలు చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ వాహనాలకే అందించాలని అవగాహన కల్పించాలని సూచించారు. వార్డు అధికారులంతా తమకు కేటాయించిన వార్డుల్లో ప్రత్యేక దృష్టి సారించి బ్లాక్ స్పాట్లను గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశించారు. అన్ని 43 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌లు నిర్వహించాలని పేర్కొన్నారు.
మున్సిపల్ అధికారులు సమయపాలన పాటించాలని, అనుమతి లేకుండా సెలవులకు వెళ్లరాదని స్పష్టం చేశారు. పన్నుల వసూళ్లను వేగవంతం చేయడంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన గృహాల పురోగతిని సమీక్షించారు. పెండింగ్ పింఛన్ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు.అలాగే 200, 300 చదరపు అడుగుల నివాస సముదాయాలు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇంకుడు గుంతల నిర్మాణంపై అవగాహన కల్పించి, నిర్మించిన ప్రతి ఇంకుడు గుంతను సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో మేనేజర్ శ్రీనివాస్, డీఈ ప్రేరణ, ఆర్వో శ్రీకాంత్, టీపీవో ప్రవీణ్, ఏఈలు పృథ్వి, జమీల్ అహ్మద్, ఆర్ఐలు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# బస్టాండ్ లోకి ప్రైవేట్ వాహనాలు నిషేధం



నారాయణపేట జూలై 29 (వుదయం ప్రతినిధి)నారాయణపేట కొత్త ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ క్రమబద్ధీ కరణ, బస్సుల రాకపోకల కు ఎలాంటి ఆటంకం కలగ కుండా ఉండేందుకు బస్టాండ్ ఆవరణలోకి ప్రైవేటు వాహనాల ప్రవేశాన్ని పూర్తిగా నిషేధించినట్లు ఆర్టీసీ డీఎం ఆర్. రామ్మోహన్, ఆర్టీవో గౌతమ్, ట్రాఫిక్ ఎస్ఐ కృష్ణ చైతన్య తెలిపారు.
బుధవారం ఆర్టీసీ, ట్రాఫిక్ పోలీసు, రవాణా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో నారాయణపేట నూతన బస్టాండ్‌లో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలలో మొత్తం 50 ప్రైవేటు వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోగా, నిబంధనలు తీవ్రంగా ఉల్లం ఘించిన 9 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అలాగే మిగిలిన 41 వాహనాలకు మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగాఅధికారులు మాట్లాడుతూ బస్టాండ్‌లోకి అనుమతి లేని ప్రైవేటు వాహనాలు ప్రవేశించడం వల్ల బస్సుల రాకపోకలకు అంతరాయం ఏర్పడటంతో పాటు ప్రయాణికుల ప్రాణా లకు ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు, మహిళలు, వృద్ధులు అధిక సంఖ్యలో బస్టాండ్‌ను వినియోగిస్తున్నందున వారి భద్రతను దృష్టిలో ఉంచుకొ ని ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివే యడం, బస్టాండ్‌లోకి ప్రైవేటు వాహనాలను తీసుకురావడం, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించ డం వంటి చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబో మన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై వాహ నాలను సీజ్ చేయడంతో పాటు చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రజలు, వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ అధికారులకు సహకరించా లని, బస్టాండ్‌లోకి అనవ సరంగా ప్రైవేటు వాహనాలుతీసుకురాకుండా ప్రత్యామ్నాయ పార్కిం గ్ స్థలాలను వినియోగిం చాలని సూచించారు. ప్రయాణికుల భద్రత, ట్రాఫిక్ సౌలభ్యం కోసం చేపడుతున్న ఈ చర్యలకు ప్రజలు సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అధికారిణి కి బెదిరింపులకు పాల్పడిన వారిపై కేసు నమోదు....

వుదయం న్యూస్ శివ్వంపేట జూలై 29:... విద్యుత్ చోరీ పై తనిఖీలకు వెళ్లిన ట్రాన్స్‌కో సహాయ ఇంజనీర్ విధులకు ఆటంకం కలిగించి, దాడికి యత్నించి, చంపేస్తామని బెదిరించిన ఘటన శివంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం తూప్రాన్ ఉపవిభాగ ట్రాన్స్‌కో సహాయ ఇంజనీర్ కొమ్ము శివ స్రవంతి ఈ నెల 28న మధ్యాహ్నం సమయంలో పెద్ద గొట్టిముక్ల పరిధిలోని దేవమ్మగూడెం తండాలో కోళ్ల పారాలకు అక్రమంగా విద్యుత్ వినియోగిస్తున్నారనే సమాచారంతో తనిఖీలకు వెళ్లారు. ఈ సందర్భంగా దేవమ్మగూడెం తండాకు చెందిన కొర్ర చందర్, విఠల్‌తో పాటు మరికొందరు కలిసి ఆమె విధులకు ఆటంకం కలిగించి, చంపేస్తామని బెదిరిస్తూ రాళ్లతో దాడికి యత్నించినట్లు పేర్కొన్నారు. ఈ ఘటనపై సహాయ ఇంజనీర్ ఫిర్యాదు మేరకు శివంపేట పోలీసులు సంబంధిత వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

## సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యేకు కనిపించని ప్రోటోకాల్.. సమీక్షకు వచ్చింది భర్తలు - మిన్నకున్న ఎమ్మెల్యే



దుబ్బాక, జూలై 29 వుదయం : దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన మండల అభివృద్ధి సమీక్ష సమావేశం వివాదానికి దారితీసింది. ఈ సమీక్ష సమావేశానికి సర్పంచ్‌లుగా ఎన్నికైన మహిళలకు బదులుగా వారి భర్తలు హాజరయ్యారు. ప్రజాప్రతినిధులుగా ఉన్న మహిళలు రాకుండా పురుషులు రావడంపై అధికారులు, ఎమ్మెల్యే ఎలాంటి అభ్యంతరం వ్యక్తం చేయలేదు. ప్రతి చిన్న కార్యక్రమంలోనూ ప్రోటోకాల్ ఉల్లంఘన జరిగిందంటూ అధికారులపై, నాయకులపై రగడ చేసే ఎమ్మెల్యే, తన సొంత సమీక్ష సమావేశంలోనే ప్రోటోకాల్ పాటించకపోవడంపై కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా విమర్శించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో పదవిలో ఉన్న వ్యక్తులనే రావాలని చెప్పే ఎమ్మెల్యే, ఇప్పుడు భర్తలను హక్కున చేర్చుకోవడం ఏమిటి? తనకు నచ్చితే ఒక రకం, నచ్చకపోతే ప్రోటోకాల్ ఉల్లంఘన అంటూ గొడవ చేయడం ఎమ్మెల్యేకు అలవాటైంది అని కాంగ్రెస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రోటోకాల్ విషయంలో రెండు నాల్కల ధోరణిని మానుకోవాలని వారు హితవు పలికారు. లేదంటే "దొంగనే దొంగ దొంగ అని అరిచినట్టు ఉంటుంది" అంటూ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# డబ్బులు ఇస్తేనే పనులు అధికారుల కొరతతో ఇబ్బందులు

**– డబ్బులు ఇస్తేనే వారసులకు పట్టా మార్పిడి.**
**– ఉపాధి హామీ అధికారుల కొరతతో తీవ్ర సమస్యలు.**
**– అధికారులు, సర్పంచ్లు సమన్వయంతో పని చేస్తేనే మండల అభివృద్ధి.**
**– మండల ప్రత్యేక అధికారి, ఏడిఏ బాబు నాయక్.**



దౌల్తాబాద్ జులై 30(వుదయం)ప్రభుత్వం అందించే సంక్షేమ అభివృద్ధి పథకాలు గ్రామస్థాయి వరకు వెళ్లాలన్న ప్రజల సమస్యలను పరిష్కారం చేయాలన్న సర్పంచులు అధికారులు సమన్వయంతో పని చేస్తేనే సాధ్యమవుతుందని మండల ప్రత్యేక అధికారి, గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్ అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం రైతు వేదికలో ఎంపీడీవో శ్రీనివాస్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు.సమావేశంలో అధికారులు శాఖల వారిగా నివేదికను సభ దృష్టికి తీసుకువచ్చారు.తహసిల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని, డబ్బులు ఇవ్వకపోతే నిబంధనలు అడ్డువస్తాయని సర్పంచులు ఆగ్రహం వ్యక్తం చేశారు.సర్పంచ్ రేకుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ చిన్నమాసాన్‌పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు ఆరు గుంటల భూమి రిజిస్ట్రేషన్ కోసం తహసీల్దార్ కార్యాలయానికి వెళ్లగా, బ్యాంకులో అప్పు ఉందనే కారణంతో రిజిస్ట్రేషన్ చేయలేమని చెప్పారని, అయితే డబ్బులు ఇస్తే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పినట్లు ఆరోపించారు.ఈ విషయం తన దృష్టికి రాగానే తహసీల్దార్‌ను ఫోన్‌లో సంప్రదించగా అడిగిన మొత్తానికి రెట్టింపు డబ్బులు తీసుకుని రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. ఇదే విషయంలో ఏఎంసీ చైర్మన్ కనకయ్య కలగజేసుకుని తహసిల్దార్ కార్యాలయంలో డబ్బులు ఇస్తేనే పనులు చేస్తున్నారని నా దృష్టికి కూడా వచ్చిందని విద్యార్థులకు సర్టిఫికెట్లు జారీ చేయడానికి కూడా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఈ పద్ధతి సరైనది కాదని మార్చుకోవాలని హితవు పలికారు.అదేవిధంగా గతంలో చౌకధర దుకాణాలకు సరఫరా చేసిన దొడ్డు బియ్యం అలాగే నిల్వ ఉండటంతో పురుగులు పట్టిన పరిస్థితి ఉందని, వాటిని పట్టించుకునే వారు లేరని ఆయన సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. గ్రామంలో మాజీ సర్పంచ్ సొక్కం బుచ్చమ్మ క్రీడా ప్రాంగణం పనులు పూర్తి చేసినప్పటికీ ఇప్పటివరకు బిల్లు చెల్లించలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే ఉపాధి హామీ శాఖలో అధికారుల కొరతతో తీవ్ర సమస్యలు తలెత్తుతున్నాయని వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అధికారులను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మండలంలో రోడ్ల పరిస్థితి చాలా అధ్వానంగా ఉందని వెంటనే రోడ్లను పూర్తి అయ్యేలా చూడాలని సర్పంచ్లు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆర్అండ్ బి ఏఏఈ రాజేశ్వరి మాట్లాడుతూ మండలంలో సూరంపల్లి నుంచి నాచారం, మొండిచింత నుంచి బేగంపేట, చిన్న మాసాన్ పల్లి నుంచి అనాజిపూర్, కొత్తపల్లి నుంచి గొల్లపల్లి రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, టెండర్ పూర్తి అవగానే తనలో ప్రారంభిస్తారని తెలిపారు. అలాగే గ్రామాలలో మిషన్ భగీరథ నీటి సరఫరాలో సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని పరిష్కరించాలని సూచించారు. విద్యుత్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని వర్షాకాలంలో విద్యుత్ శాఖ సంభవించే ప్రభావం ఉంటుందని వాటిని కూడా వెంటనే పరిష్కరించాలని సర్పంచులు సభ దృష్టికి తీసుకువచ్చారు. అలాగే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సంభవించే అవకాశం ఉంది కాబట్టి పారిశుద్ధ్యం, పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారించాలన్నారు. గత కొద్దిరోజులుగా వర్షాలు కురుస్తున్నాయని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ గొల్లపల్లి కనకయ్య, పీఏసిఎస్ చైర్మన్ వెంకట్ రెడ్డి,తహసిల్దార్ కృష్ణ మోహన్,ఎఓ నరేష్, ఆయా శాఖల మండలస్థాయి అధికారులు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందే ... జగ్గారెడ్డి

***సంగారెడ్డి పట్టణం లో జగ్గారెడ్డి,నిర్మల ఆధ్వర్యం లో కాంగ్రెస్ బిఎల్ఏ లతో సమీక్ష సమావేశం***

సంగారెడ్డి వుదయం మన శత్రువు అయినా సరే ఓటు మిస్ అవుతుంది అంటే ఆ ఓటు నమోదు చేయించాల్సిందేనన్నారు టీపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి. ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోవద్దని,ఓటు హక్కు కోల్పోతే ప్రభుత్వ పథకాలు అందవ న్నారు.ఓట్ల కోసం, రాజకీయాల కోసం కాకుండా ప్రజలను కాపాడటానికి సర్ ప్రక్రియకు తోడ్పడాలని రాహుల్ గాంధీ అన్నారని గుర్తు చేశారు.నెల రోజుల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా కష్టపడుతున్నారని,సర్ పై 5 సమావేశాలు పెడితే ప్రతి ఒక్క దీూా వచ్చారని అభినందించారు.చివరిగా ఆగస్ట్ 2న మరో సమావేశం ఉంటుందని తెలిపారు.రాష్ట్రంలో మన ప్రభుత్వం ఉందని
నెల రోజుల నుంచిూా×జజ ఇంచార్జి మీనాక్షి, సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ూ×= పై జూమ్ సమావేశాలు నిర్వహిస్తున్నారన్నారు. ఏ ఒక్క ఓటు మిస్ కావద్దని,బీజేపీ కుట్రలు ఎటు నుంచి ఎటు పోతాయోతెలియదన్నారు.ఎన్నికల సంఘం మోడీ ప్రభుత్వ నేతృత్వంలో పని చేస్తున్నదని ఆరోపించారు.బోనాల పండుగ ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు.ఓటు హక్కు పోతే మళ్ళీ రాదని,మనకి ఓట్లు వేస్తారా లేదా అని ఆలోచన చేయొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి, నియోజవర్గ కన్వీనర్ జూలకంటి ఆంజనేయులు, టీపిసిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, టౌన్ ప్రెసిడెంట్ కిరణ్ గౌడ్, నాయకులు కూన సంతోష్ వివిధ మండలాల పార్టీ ప్రెసిడెంట్ లు, బ్లాక్ ప్రెసిడెంట్ లు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఓటరు గుర్తింపు కార్డు ఏ సంక్షేమ పథకానికీ అనుసంధానం కాదు: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**ఎన్యూమరేషన్ నమూనా పత్రం సమర్పిస్తే పథకాలు ఆగిపోతాయనేది అవాస్తవం**
**ఓటరు కార్డు కేవలం ఓటు హక్కు వినియోగం కోసం మాత్రమే**
**అర్హులైన ఓటర్లు వెంటనే తమ వివరాల పత్రాన్ని బూత్ స్థాయి అధికారికి అందించాలి**
**సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి**



సిద్దిపేట, జులై 29 (వుదయం బ్యూరో)ఓటరు గుర్తింపు కార్డు ఏ ప్రభుత్వ సంక్షేమ పథకానీ, రేషన్ కార్డు, పింఛను, రైతు భరోసా, ఆరోగ్య పథకాలతో ఎలాంటి రీతిలోనూ అనుసంధానం కాదని సిద్దిపేట జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ కె. హైమావతి స్పష్టం చేశారు. ఓటరు కార్డు కేవలం ఓటు హక్కును వినియోగించుకోవడం కోసం మాత్రమేనని తెలిపారు.సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ 2026 కార్యక్రమం కొనసాగుతున్న నేపథ్యంలో కలెక్టర్ మాట్లాడారు. ఎన్యూమరేషన్ పత్రం సమర్పిస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు నిలిచిపోతాయని, ఓటరు కార్డు ఇతర పథకాలతో లంకె వేయబడుతుందని వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని స్పష్టం చేశారు. ఇప్పటివరకు ఎన్యూమరేషన్ పత్రం అందించని అర్హులైన ఓటర్లు, తమకు కేటాయించిన బూత్ స్థాయి అధికారికి లేదా సమీప సహాయ కేంద్రంలో వివరాలు తెలుసుకొని వీలైనంత త్వరగా తమ పత్రాన్ని అందజేయాలని సూచించారు. ఈ వివరాలు కేవలం ఓటరు జాబితాలో వివరాలను సరైన రీతిలో నమోదు చేయడానికి, తప్పులు సరిదిద్దడానికి మరియు ఎన్నికల సంఘం సేకరించే నమోదులను నవీకరించడానికి మాత్రమే ఉపయోగపడతాయని తెలిపారు. సందేహాలు ఉన్న పౌరులు తమ బూత్ స్థాయి అధికారిని, ఎన్నికల నమోదు అధికారి కార్యాలయాన్ని లేదా సహాయ కేంద్రాన్ని సంప్రదించి సరైన సమాచారం తెలుసుకోవాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు వార్తలను నమ్మవద్దని కలెక్టర్ కోరారు.

# ఓటరు జాబితా సవరణ వేగవంతం చేయాలి

సిద్దిపేట, జులై 29 (వుదయం బ్యూరో) ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల డిజిటైజేషన్‌ను నిశితంగా పర్యవేక్షించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఈఆర్ఓలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి పౌరుడి పేరు జాబితాలో ఉండేలా చూడాలని, అనర్హుల తొలగింపు పారదర్శకంగా జరగాలన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 1,200 మందికి మించకుండా, ఒకే కుటుంబ ఓటర్లందరికీ ఒకే కేంద్రం వచ్చేలా హేతుబద్ధీకరణ చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ూ×=) ప్రక్రియ ఇప్పటివరకు 87.54 శాతంలిలి పూర్తయిందని, మరో 11.32 శాతం చిరునామా మారిన వారు, మరణించిన వారి జాబితాలో ఉందన్నారు. పెండింగ్‌లో ఉన్న 1.14 శాతం ప్రక్రియను నిర్దేశిత సమయానికి 100 శాతం పూర్తి చేస్తామని కలెక్టర్ వివరించారు.

# అభివృద్ధి, సంక్షేమ పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా ఉపాధి, రవాణా, వ్యవసాయ రంగాల పురోగతిపై సమీక్షలు**
**పట్టు పరిశ్రమతో రైతులకు నెలకు స్థిర ఆదాయం: జిల్లా కలెక్టర్ కె. హైమావతి**
**హుస్నాబాద్ గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక: మంత్రి పొన్నం ప్రభాకర్**




సిద్దిపేట/హుస్నాబాద్, జులై 29 (వుదయం బ్యూరో)సిద్దిపేట జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, గ్రామీణాభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో పట్టు పరిశ్రమపై కలెక్టర్ కె. హైమావతి, హుస్నాబాద్ మండల అభివృద్ధిపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వేర్వేరు సమీక్షా సమావేశాలు నిర్వహించి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. సమావేశంలో కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ, రైతులకు నెలకు స్థిర ఆదాయం అందించే పట్టుపురుగుల పెంపకంపై ఆసక్తి పెంచాలన్నారు. ఒక్క ఎకరం వరి సాగు చేసే నీటితో రెండు ఎకరాల మల్బరీ తోటలు పండించవచ్చని, ఒక ఎకరానికి ఏడాదికి ?2 లక్షల నుంచి ?3 లక్షల వరకు ఆదాయం లభిస్తుందని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 1,313 ఎకరాల్లో మల్బరీ సాగు జరుగుతోందని, పట్టు పరిశ్రమ మార్కెటింగ్ సౌకర్యం కోసం అవసరమైతే భూమి కేటాయిస్తామని హామీ ఇచ్చారు. విజయవంతమైన పట్టు క్షేత్రాలకు రైతులతో టూర్లు నిర్వహించాలని సూచించారు. హుస్నాబాద్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన సమీక్షలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గ్రామీణాభివృద్ధి పనుల్లో అధికారులు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ముందస్తు అనుమతి లేకుండా సమావేశానికి గైర్హాజరైన విద్యుత్ శాఖ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండని అధికారులపై చర్యలు తప్పవన్నారు. శాతవాహన వర్సిటీకి వెంటనే విద్యుత్ కనెక్షన్ ఇవ్వాలని ఆదేశించారు. మంజూరైన 240 ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లేదంటే మంజూరు రద్దు చేస్తామన్నారు. పొట్లపల్లి, పందిళ్ళ, కోహెడ రూట్లలో తక్షణమే ఆర్టీసీ బస్సు సర్వీసులు ప్రారంభించాలని సూచించారు. ఎల్ నినో ప్రభావంతో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నర్మేట వద్ద ఫ్యాక్టరీ ఉన్నందున మండలంలో ఆయిల్ పామ్ సాగును విస్తరించాలని, ఆరుతడి పంటలను ప్రోత్సహించాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశాలలో శాతవాహన వర్సిటీ పట్టు పరిశ్రమ అధికారులు, నోడల్ అధికారులు, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు రైతులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళలకు పారిశ్రామిక శిక్షణ: ఏడీఆర్డీవో సుధీర్

**సెర్ప్, బిట్స్ పిలానీ సంయుక్త ఆధ్వర్యంలో సహాయక ప్రాజెక్ట్ నిర్వాహకులకు, సముదాయ సమన్వయకర్తలకు శిక్షణ**
**సిద్దిపేట సమాచార సాంకేతిక కేంద్రంలో ఒకరోజు ప్రత్యేక కార్యక్రమం**
**రుణాల స్థాయి నుంచి వ్యాపారవేత్తలుగా ఎదిగేలా ప్రోత్సాహం**



సిద్దిపేట, జులై 29 (వుదయం బ్యూరో) గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సాధికారత, స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో సూక్ష్మ, చిన్న తరహా ఉపాధి రంగాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా సెర్ప్ మరియు బిట్స్ పిలానీ సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని బుధవారం సిద్దిపేటలోని సమాచార సాంకేతిక కేంద్రంలో నిర్వహించారు. ఈ శిక్షణలో జిల్లాకు చెందిన సహాయక ప్రాజెక్ట్ నిర్వాహకులు సముదాయ సమన్వయకర్తలు , సమాఖ్య ప్రతినిధులు, వ్యాపార ప్రచారకులు పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడీఆర్డీవో సుధీర్ మాట్లాడుతూ, గ్రామీణ మహిళలను కేవలం రుణాలు తీసుకునే స్థాయి నుంచి సొంతంగా వ్యాపారాలు నిర్వహించే పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. గ్రామీణ ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించడంలో సిబ్బంది పాత్ర కీలకమన్నారు. బిట్స్ పిలానీ సంస్థ ప్రతినిధులు వ్యాపార నిర్వహణపై క్షేత్రస్థాయి సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించారు. గ్రామీణ మహిళల వద్ద ఉన్న వినూత్న ఆలోచనలను లాభదాయక వ్యాపారాలుగా మార్చే విధానాలు, ఆధునిక డిజిటల్ మార్కెటింగ్ విధానాలు, ప్రభుత్వ ప్రోత్సాహకాలు మరియు పెట్టుబడులను సమకూర్చుకునే మార్గాలపై దృశ్య శ్రవణ ప్రదర్శన ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో సెర్ప్ అధికారులు, ఉద్యోగులు, బిట్స్ పిలానీ ప్రతినిధులు వినోద్, అలీ, శివ తదితరులు పాల్గొన్నారు.

# భారతీయ సనాతన సంస్కృతికి మూలం గురువు



**నారాయణపేట టౌన్ జూలై 29 (వుదయం ప్రతినిధి)**

భారతీయ సనాతన సంస్కృతికి మూలం గురువు అని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావ్ నామాజీ అన్నారు. పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో స్థానిక సిటిజన్ క్లబ్ ఆవరణలో యోగ గురువు సురేష్ కు షాలువ కపి ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారతీయ సనాతన సంస్కృతికి మూలస్తంభమైన గురు-శిష్య పరంపరను స్మరించుకునే పవిత్ర పర్వదినం గురు పౌర్ణమి అన్నారు. గురువులను, ధర్మాచార్యులను, సాధు-సంతులను గౌరవించడం భారతీయ సంస్కృతికి జీవనాధారం అన్నారు. గురువుల ఆశీస్సులే ధర్మరక్షణకు, సమాజ శ్రేయస్సుకు, వ్యక్తిత్వ వికాసానికి పునాది అన్నారు.జిల్లా పతాంజలి యోగ సమితి ఆధ్వర్యంలో దేవ యజ్ఞం నిర్వహించి అనంతరం యోగా గురువు కే సురేష్ వారితో పాటు బల్వీర్,బి.మల్లికార్జున్, కే.నరసింహ ను సన్మానించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ జయచంద్ర మోహన్, రాజు లాహోటి ,పతాంజలి యోగా సభ్యులు క్యాతన్ రఘు, చంద్రశేఖర్, చంద్ర మోహన్, నటరాజ్, యశ్వంత్, వెంకటేష్, రమేష్, ఆనంద్ లతో పాటు మహిళలు పాల్గొన్నారు.

# వర్షాలతో పులకించిన అన్నదాతలు.. జోరందుకున్న వరి నాట్లు



- మూడు రోజుల వర్షా లకు ఊపందుకున్న సాగు పనులు
- యూరియా కోసం రైతుల పరుగులు
- సేంద్రియ ఎరువులు, నానో యూరియా వినియోగించాలంటున్న వ్యవసాయ శాఖ అధికారులు

**మిరుదొడ్డి, జూలై 29 (వుదయం )**

గత నెల రోజులుగా వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఇటీవల కురుస్తున్న వర్షాలు కొత్త ఆశలు నింపాయి. మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో దుబ్బాక నియోజకవర్గంలోని మిరుదొడ్డి, దుబ్బాక, తొగుట, దౌల్తాబాద్, అక్బర్‌పేటభూంపల్లి మండలాల్లో వరి నాట్లు జోరందుకున్నాయి. జూన్‌లో వర్షాభావంతో సాగుపై సందిగ్ధంలో ఉన్న రైతులు ఇప్పుడు పొలాల్లోకి దిగి ఉత్సాహంగా నాట్లు వేస్తున్నారు. ట్రాక్టర్లతో భూములను దున్నుతూ, మహిళా రైతులు గుంపులుగా వరి నాట్లలో పాల్గొంటూ గ్రామాల్లో సాగు సందడి నెలకొంది. అయితే సాగు పనులు వేగం పుంజుకున్న వేళ యూరియా కొరత రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఎరువుల దుకాణాల వద్ద రద్దీ పెరగడంతో ఎక్కడ స్టాక్ వస్తుందో తెలుసుకుని ముందస్తుగా బుకింగ్ చేసుకుంటూ రైతులు పరుగులు పెడుతున్నారు. వర్షాలు బాగా కురుస్తున్నా యూరియా అందుబాటులో లేకపోతే సాగుకు ఇబ్బందులు తప్పవని, ప్రభుత్వం వెంటనే అదనపు నిల్వలను పంపించాలని రైతులు కోరుతున్నారు. గత ఏడాది మాదిరిగా యూరియా కోసం ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. వరికి బదులుగా ఆరుతడి పంటలు సాగుచేయాలి :మిరుదొడ్డి వ్యవసాయ అధికారి మల్లేశం ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తక్కువగా ఉండే అవకాశం ఉందని మిరుదొడ్డి వ్యవసాయ అధికారి మల్లేశం తెలిపారు. వరికి బదులుగా మొక్కజొన్న, కంది, పెసర వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. నీటి పొదుపు కోసం బిందు, తుంపర సేద్యాన్ని ప్రోత్సహించాలని, అధికంగా యూరియా వాడకుండా సేంద్రియ ఎరువులు, నానో యూరియా వినియోగించాలని సూచించారు. అవసరానికి మించి యూరియా వాడితే భూసారం దెబ్బతింటుందని హెచ్చరిస్తూ, వ్యవసాయ అధికారుల సలహాల మేరకే ఎరువులు, పురుగుమందులు వినియోగించాలని రైతులకు సూచించారు.

# సెప్టెంబర్ 8 'చలో హైదరాబాద్' ఎం ఎఫ్ ఎస్ జాతీయ మహాసభలను విజయవంతం చేయాలి



చైతన్య జూనియర్ కాలేజీలో ఎం ఎఫ్ ఎస్ నూతన కమిటీ ఎన్నిక

**తాండూరు జులై 29 వుదయం ప్రతినిధి :**

వచ్చే సెప్టెంబర్ 8న హైదరాబాద్‌లో నిర్వహించ తలపెట్టిన (మాదిగ స్టూడెంట్స్ ఫెడరేషన్) జాతీయ మహాసభల విజయవంతానికై నూతన కమిటీల నిర్మాణం శరవేగంగా సాగుతోంది. ఇందులో భాగంగా తాండూరులోని చైతన్య జూనియర్ కాలేజీలో, ఎం ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ శివాజీ రావణ్ మాదిగ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఘనంగా ఎన్నుకున్నారు. ఎం ఎస్ ఎఫ్ నూతన కార్యవర్గం వివరాలు:అధ్యక్షులు: K. శివ మాదిగఉపాధ్యక్షులు: K. శ్రవణ్ మాదిగ ప్రధాన కార్యదర్శి: S. నరేష్ మాదిగ కార్యదర్శి: B. ఆదిత్య మాదిగ(వీరితో పాటు పలువురిని నూతన కార్యవర్గ సభ్యులుగా నియమించారు)విద్యార్థి సమస్యల పరిష్కారమే లక్ష్యం: కమిటీ ఎన్నిక అనంతరం జిల్లా కన్వీనర్ శివాజీ రావణ్ మాదిగ, మండల కన్వీనర్లు మాట్లాడుతూ— తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, విద్యా రంగంలో నెలకొన్న సవాళ్ల పరిష్కారం కోసం నిరంతరం పోరాడతామని స్పష్టం చేశారు.

ఎం ఆర్ పి ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ దిశానిర్దేశంలో సెప్టెంబర్ 8న హైదరాబాద్‌లో నిర్వహించే "మాదిగ విద్యార్థుల జాతీయ మహాసభ"ను విద్యార్థులందరూ ఏకమై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభకు సబ్బండ వర్గాల విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కోకన్వీనర్ వెంకట్ మాదిగ, యాలాల మండల కన్వీనర్ జానీ మాదిగ, బషీరాబాద్ మండల కన్వీనర్ శ్రీరామ్ మాదిగ, శేఖర్ మాదిగలతో పాటు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి. బీఆర్ఎస్ నాయకులడిమాండ్



**పూడూర్ (వూదయం )జూలై 30,**

వికారాబాద్ జిల్లా పరిగి పట్టణంలో నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలను అరికట్టాలని కోరుతూ బీఆర్ఎస్ నాయకులు బుధవారం పరిగి వ్యవసాయ అధికారికి, పరిగి సబ్ ఇన్‌స్పెక్టర్ కి వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ప్రభుత్వం రైతులకు అవసరమైన డీఏపీ ఎరువులను సకాలంలో అందుబాటులో ఉంచడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఎరువుల కొరత ఏర్పడి, దానిని ఆసరాగా చేసుకుని కొందరు దళారులు నకిలీ డీఏపీ ఎరువులను రైతులకు విక్రయిస్తున్నారు అని,రైతులు కష్టపడి సంపాదించిన డబ్బుతో కొనుగోలు చేస్తున్న ఎరువులు నకిలీవని తెలిసి తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని, దీనివల్ల పంటల దిగుబడి దెబ్బతిని రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. నకిలీ ఎరువుల తయారీ, నిల్వ, విక్రయాల్లో పాల్గొంటున్న వారిని వెంటనే గుర్తించి కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఇబ్బంద్దులు ఎదుర్కొంటున్నప్పటికి వ్యవసాయ శాఖ, పోలీసు శాఖలు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించి నకిలీ డీఏపీ ఎరువుల విక్రయాలను వెంటనే అరికట్టాలని, రైతులకు నాణ్యమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు చేపట్టాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు.ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులకు డీఏపీ ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు, నకిలీ ఎరువుల విక్రయాలపై కఠిన చర్యలు తీసుకోకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని బీఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, రైతులు ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లాలో సత్తా చాటిన బ్రైట్ స్టార్ విద్యార్థులు..



- రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఘన ఎంపిక

**అయిజ జూలై 29 (వు దయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో ఈ నెల 26న నిర్వహించిన జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో అయిజ బ్రైట్ స్టార్ మారుతి తైక్వాండో అకాడమీ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి పలు పతకాలను కైవసం చేసుకున్నారు. తమ అత్యుత్తమ ప్రదర్శనతో రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి జిల్లాకు గర్వకారణంగా నిలిచారు. సబ్ జూనియర్, క్యాడెట్, జూనియర్ విభాగాల్లో అయిజకు చెందిన నంద కిషోర్, అఫాన్, తలారి, గొర్ల మిన్ను, అజిత్, ధర్మతేజ, వీరేంద్ర, తేజసాయి పోటీల్లో మెరుగైన ఆటతీరును ప్రదర్శించి పతకాలు సాధించారు. వీరంతా ఆగస్టు 8, 9, 10 తేదీలలో కరీంనగర్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను బ్రైట్ స్టార్ స్కూల్ హెడ్‌మాస్టర్ అభినందిస్తూ, రాష్ట్రస్థాయిలోనూ ప్రతిభ కనబర్చి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జోగులాంబ గద్వాల జిల్లా తైక్వాండో అసోసియేషన్ అధ్యక్షులు మాస్టర్ షేక్షావలి ఆచారి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విజేతలుగా నిలిచి మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోచ్ నవదీప్ సాగర్ పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు.బ్రైట్ స్టార్ మారుతి తైక్వాండో అకాడమీ విద్యార్థుల ఈ విజయం పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు, క్రీడాభిమానుల్లో ఆనందాన్ని నింపింది. రాష్ట్రస్థాయిలోనూ ఇదే జోరును కొనసాగించి జిల్లాకు కీర్తి తీసుకురావాలని అందరూ ఆశాభావం వ్యక్తం చేశారు.


# ముమ్మరంగా తపస్ సభ్యత్వ నమోదు



**యాలాల జులై 29 వుదయం ప్రతినిధి:-**

తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం యాలాల శాఖ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం యాలాల మండల పరిధిలోని వివిధ పాఠశాలలో తాపస్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఉపాధ్యాయుల నుండి మంచి స్పందన లభించిందని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ లో ఇందిరా పార్కులో ఆగస్టు 1న నిర్వహించతలపెట్టినమహా ధర్నా గోడపత్రిక ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు వంగను భాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీశైలం మాట్లాడుతూ ఉపాధ్యాయుల కు రావలసిన పి.ఆర్.సి మరియు ఆర్ డి ఏ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యలను త్వరలోనే పరిష్కరించాలని సిపిఎస్ ను రద్దు చేసి ఓ పి ఎస్ ను పునరుద్దీంచాలని కోరారు. 2003 ఉపాధ్యాయులకు ఓ పి ఎస్ ను పునరుద్దించాలని డిమాండ్ చేశారు. యాలాల మండలంలోని అగ్గనూర్ , జుంటుపల్లి,యాలాల, కేజీబీవీ మరియు ప్రాథమిక స్కూల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను చేయడం జరిగిందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మండల గౌరవాధ్యక్షులు పిట్టల శ్రీనివాసరావు , జిల్లా ఉపాధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మండల బాధ్యులు పల్లె రవి, చంద్రశేఖర్, నియోజకవర్గ కన్వీనర్ చంద్రశేఖర్ ,కోశాధికారి శ్రీనివాస్, ఎల్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ మందిర్ నిర్మాణానికి రూ. 2 లక్షల విరాళం



**నారాయణపేట టౌన్ జూలై 29 (వుదయం ప్రతినిధి)**

ప్రజలకు సేవచేయడమేపరమాత్మను ప్రసన్నం చేసుకునే మార్గమనే నమ్మకంతో సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నామని లయన్స్ క్లబ్ ఆఫ్ నారాయణపేట అధ్యక్షులు రవికుమార్ గౌడ్ అన్నారు.గురుపౌర్ణమి సందర్భంగా నారాయణపేట పట్టణంలోని బూరుడువాడి హనుమాన్ మందిర్ పునర్నిర్మాణానికి రూ.2 లక్షల విరాళాన్ని తన తండ్రి తిమ్మయ్య గౌడ్ చేతుల మీదుగా ఆలయ కమిటీ కోశాధికారి మార్తాండ్ రావు సక్రెకు అందజేశారు.ఈ సందర్భంగా రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల సమయంలో ఆలయ కమిటీ సభ్యులు హనుమాన్ మందిర్ పునర్నిర్మాణానికి సహకరించాలని కోరారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం బుధవారం రూ.2 లక్షల విరాళాన్ని అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. దేవుని ఆశీస్సులతో భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు.అనంతరం తన కుటుంబ సభ్యులతో కలిసి ఆలయ ప్రాంగణంలో భక్తులకు, స్థానిక ప్రజలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గత ఏడాది కాలంగా ప్రతిరోజూ పేదలు, నిరాశ్రయులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్నామని, నారాయణపేట వ్యవసాయ మార్కెట్‌లో ప్రతి బుధవారం రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. చదువులో, క్రీడల్లో ప్రతిభ కనబరిచే విద్యార్థులతో పాటు అగ్నివీర్ అభ్యర్థులకు ఉచిత కోచింగ్, అవసరమైన ఆర్థిక సహాయం అందిస్తూ వారి ఉన్నత భవిష్యత్తుకు తోడ్పాటునందిస్తున్నామని చెప్పారు. సమాజ సేవే తమ ధ్యేయమని, భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని రవికుమార్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావ్ నామాజీ,మున్సిపల్ కౌన్సిలర్లు ప్రభాకర్ కమలాపూర్,రాఘవేంద్ర,లయన్స్ క్లబ్ కార్యదర్శి కోన. మోహన్,కోశాధికారి పోలేపల్లి రాజేష్, స్థానిక పెద్దలు కాశ్మీస్ కాలప్ప,అనంతయ్య, సంతోష్, మధుసూదన్, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బీఎల్‌వో యాప్‌లో ఓటర్ల వివరాలు తప్పులు లేకుండా నమోదు చేయాలి

- డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేసి నాణ్యతతో పూర్తి చేయాలి
- జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్

**గద్వాల జూలై 29 వుదయం కరస్పాండెంట్)**



ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పారదర్శకంగా ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ మధు మోహన్ అధికారులను ఆదేశించారు. బీఎల్‌వో యాప్‌లో ప్రతి ఓటరు వివరాన్ని అత్యంత జాగ్రత్తగా నమోదు చేయడంతో పాటు డిజిటలైజేషన్ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా వంద శాతం పూర్తి చేయాలని సూచించారు. బుధవారం ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్)పై రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటర్ల డిజిటలైజేషన్ ప్రక్రియ పురోగతిపై సమీక్షించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, బీఎల్‌వో యాప్‌లో నమోదు చేసిన వివరాలే ముసాయిదా ఓటరు జాబితాలో ప్రతిబింబిస్తాయని, అందువల్ల ప్రతి నమోదును క్షుణ్ణంగా పరిశీలించి ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. సూపర్వైజర్లు ప్రతి నమోదును పరిశీలించి ధృవీకరించాలని, నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. గైర్హాజరు, వలస వెళ్లిన, మృతి చెందిన ఓటర్ల వివరాలకు సంబంధించిన జాబితాలపై బీఎల్‌ఏల సంతకాలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణను కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ఓటర్ల సంఖ్య, భౌగోళిక పరిస్థితులు, ప్రజలకు అందుబాటు ఒకే నిర్వహణ కోసం మాత్రమే రూపొందించబడుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అర్హతతో దీనికి ఎలాంటి సంబంధం లేదని ప్రజలకు స్పష్టంగా అవగాహన నమోదు చేసి సూపర్వైజర్లు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. పోలింగ్ స్టేషన్ల హేతుబద్ధీకరణ కూడా ఎన్నికల సంఘం నిబంధనల మేరకు చేపట్టాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆర్డీవో శ్రీనివాసరావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మనోజ్ కుమార్ రెడ్డి, రాజ్ కుమార్, ఎన్నికల విభాగం అధికారి మంజుల, వివిధ మండలాల తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బూత్‌ల పరిశీలనలో బీజేపీ నాయకులు



* ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని సూచన

**దౌల్తాబాద్ జులై 30(వుదయం)**

దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో ఎస్ఐఆర్ (SIR) ప్రక్రియలో భాగంగా బూత్‌ల పర్యవేక్షణ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని 140, 141, 144, 145, 146, 147, 197, 198, 199, 200 బూత్‌లను నాయకులు పరిశీలించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణమ్మనేని సుభాష్‌రెడ్డి హాజరై బూత్ స్థాయి కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని, ప్రతి ఓటరు వివరాలను పరిశీలించి ఎలాంటి లోపాలు లేకుండా పూర్తి చేయాలని సూచించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు, పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ అధ్యక్షులు పోతురాజు కిషన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు సర్వుగారి భూపాల్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రామస్వామిగౌడ్, మాజీ మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షులు బోట్కా లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి చిక్కుడు స్వామి, పట్టణ అధ్యక్షులు ఆది మహేష్, నాయకులు దేవుడు నరసింహారెడ్డి, కురుమ గణేష్, బోరింగ్ శ్రీనివాస్, పిట్ల మల్లేష్, ముత్యంగారి రాములు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మహిళ మృతి

- మరో మహిళకు తీవ్ర గాయాలు..
- అనాజీపూర్‌లో విషాదం

**దౌల్తాబాద్ జులై 30(వుదయం)**

ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై ఓ మహిళ మృతి చెందగా, మరో మహిళ తీవ్రంగా గాయపడిన సంఘటన రాయపోల్ మండలం అనాజీపూర్ గ్రామంలో బుధవారం చోటుచేసుకుంది.రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం.. అనాజీపూర్ గ్రామానికి చెందిన రాచకొండ లక్ష్మి (55)వ్యవసాయ కూలీగా పనిచేస్తోంది. బుధవారం అదే గ్రామానికి చెందిన రాచకొండ యాదగిరి పొలంలో నాట్లు వేసేందుకు లక్ష్మితో పాటు పలువురు మహిళా కూలీలు వెళ్తున్నారు.ఈ క్రమంలో గ్రామంలోని పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన ఫెన్సింగ్ సమీపంలో విద్యుత్ స్తంభం ఉండగా, విద్యుత్ తీగలు ఫెన్సింగ్‌కు తగిలి సరఫరా అవుతున్నాయి. ఈ విషయం గమనించని లక్ష్మి ఫెన్సింగ్ వైర్లను పట్టుకోవడంతో విద్యుత్ షాక్‌కు గురై కిందపడిపోయింది. ఆమెను కాపాడే ప్రయత్నంలో మరో మహిళ పోచవ్వకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. వెంటనే అప్రమత్తమైన తోటి కూలీలు, స్థానికులు ఇద్దరినీ గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి లక్ష్మి అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. గాయపడిన పోచవ్వకు చికిత్స అందిస్తున్నారు. మృతురాలి భర్త బాలమల్లు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రాయపోల్ ఎస్ఐ కె. మానస తెలిపారు.

# పులుల పరిరక్షణతోనే ప్రకృతి సమతుల్యత విద్యార్థుల్లో పర్యావరణ చైతన్యం పెంపొందించాలి



ఎఫ్ఆర్‌వో పర్వేజ్ అహ్మద్

**గద్వాల జూలై 29 (వుదయం కరస్పాండెంట్)**

ప్రపంచ పులుల దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీశాఖ ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమిక అభ్యాస పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించి పులుల సంరక్షణ, జీవవైవిధ్య పరిరక్షణ, అడవుల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎఫ్ఆర్‌వో పర్వేజ్ అహ్మద్ మాట్లాడుతూ, పులులు ప్రకృతి సమతుల్యతను కాపాడడంలో అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తాయని తెలిపారు. పులుల మనుగడ సురక్షితంగా ఉంటేనే అడవుల పర్యావరణ వ్యవస్థ సమతుల్యంగా కొనసాగుతుందని, వన్యప్రాణులు మరియు అడవులను పరిరక్షించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత అని అన్నారు.విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే పర్యావరణ పరిరక్షణపై అవగాహన, బాధ్యత పెంపొందించాలని, జీవవైవిధ్యాన్ని కాపాడే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులు పులుల సంరక్షణ, అడవుల పరిరక్షణ కోసం తమ వంతు బాధ్యతను నిర్వర్తిస్తామని ప్రతిజ్ఞ చేశారు. నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖన పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పులుల పరిరక్షణ, ప్రకృతి సంరక్షణపై తమ సృజనాత్మక ఆలోచనలను వ్యాసాలు, చిత్రాల రూపంలో ఆవిష్కరించారు. పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేసి అభినందించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ రేంజ్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టలు మాయం... ఎర్రమట్టి మాఫియా రాజ్యం!

**వికారాబాద్ జూలై 29 (వుదయం బ్యూరో)**

వికారాబాద్ జిల్లాలో సహజ సంపదగా ఉన్న ఎర్రమట్టి గుట్టలు క్రమంగా కనుమరుగవుతున్నాయనే ఆందోళన వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రానికి ఆనుకుని ఉన్న గ్రామాలతో పాటు మండలంలోని పలు ప్రాంతాల్లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలు, రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండానే కొండలు, గుట్టలను తవ్వి టిప్పర్లలో ఎర్రమట్టిని తరలిస్తున్నారని గ్రామస్థులు చెబుతున్నారు.స్థానికుల సమాచారం ప్రకారం వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని గెరిగేటిపల్లి, దన్నారం, కొంపల్లి, అనంతగిరిపల్లి, పులుసుమామిడి పరిసర ప్రాంతాలతో పాటు వికారాబాద్ మండలంలోని మరికొన్ని గ్రామాల్లో ఈ అక్రమ కార్యకలాపాలు ఎక్కువగా జరుగుతున్నాయని అంటున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా టిప్పర్లు తిరుగుతూ ఎర్రమట్టిని ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నాయని ఆరోపిస్తున్నారు.సెలవు రోజుల్లోనే ఎక్కువ దందా?ముఖ్యంగా శనివారం, ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలకు సె సంబంధిత అధికారుల పాత్రపై వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత శాఖల అధికారిక స్పందన ఇంకా అందాల్సి ఉంది.ఉన్నతస్థాయి విచారణకు డిమాండ్ఎర్రమట్టి అక్రమ తవ్వకాలపై జిల్లా యంత్రాంగం వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని, ఉన్నతస్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. సహజ వనరులను పరిరక్షించి, ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న అక్రమ మట్టి మాఫియాను పూర్తిగా అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు. సహజ సంపదను కబళిస్తున్న మట్టి దందా గ్రామాల్లో ప్రజలకు ప్రాణభయం.

# బాలీవుడ్ నటుడు సోనీ సూద్ కు శుభాకాంక్షలు



**టోల్గేట్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**వెల్దండ**

**జూలై 29 (వు దయం )**

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంఘ సేవకుడు కరోనా సమయంలో వేలాదిమంది నిరాశ్రయులకు అండగా నిలిచి చేయూతను అందించిన సోనీ సూద నీ శిరిడి సాయి మందిర్లో బుధవారం పెద్దాపూర్ గ్రామ నివాసి టోల్గేట్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఆలయంలో పూజారులు ఇరువురిని సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు పెద్దాపూర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# అమాయకత్వంపై కేటుగాళ్ల కన్ను.. అప్రమత్తతే రక్షణ పొన్ను!



*** మానవ అక్రమ రవాణాను అంతమొందిద్దాం**

*** విదేశీ కొలువులు, పెళ్లిళ్ల పేరిట మోసపోవద్దు: డీడబ్ల్యూఓ సునంద**

**అలంపూర్**

**జులై 29 (వుదయం కరస్పాండెంట్)**

సామాజిక భద్రతకే పెనుముప్పుగా మారిన మానవ అక్రమ రవాణా నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా సంక్షేమ అధికారిణి డి. సునంద పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా అలంపూర్ కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేటుగాళ్ల మాయవలలో పడకుండా స్వీయ రక్షణ, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. పోక్సో, బాల్య వివాహాల నిరోధక చట్టాలు బాలికలకు శ్రీరామరక్ష అని వివరించారు. (గమనిక: మూడు ఆప్షన్లలోనూ అధికారుల హాజరు జాబితాను దిగువన యథాతథంగా జోడించుకోవచ్చు: డీసీపీఓ నరసింహ, ఎస్ఐ రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐ మమత, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అరుణ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శివలీల, కేజీబీవీ ఎస్వో స్వప్న తదితరులు పాల్గొన్నారు

# కల్వకుంట లో విత్తన మేళ




**మెదక్ జిల్లా వుదయం**

మండల పరిధిలోని కల్వకుంట రైతు వేదిక లో బుధ వారం సీడ్ మేళ మరియు ఆయిల్ పామ్ పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయిల్ పామ్ పంట ను పండించడం ద్వారా రైతులు నిర్ణీత ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ పంట కు అధిక మొత్తంలో సబ్సిడీలు ఇస్తుండడం ,అలాగే నిజాంపేట మండలంలోని చెల్మెడ గ్రామ శివారులో ఆయిల్ పామ్ నర్సరీ ఉండడం అలాగే సిద్దిపేట జిల్లా నేర్మెట్ట నందు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ప్రారంభం కావడం లాంటి సదవకాశాలను పరిగణలోకి తీసుకొని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ పంట ను సాగు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి , వ్యవసాయ విస్తీర్ణాధికారి మౌనిక, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ రైతులు నేరెళ్ల కిష్టయ్య, రామచంద్ర రెడ్డి ,మాధవరెడ్డి , నరసింహారెడ్డి,ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# పారిశుధ్ధ్య కార్మికులకు వాన కాగితాల పంపిణీ..



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నరేందర్ ఆధ్వర్యంలో పారిశుధ్ధ్య కార్మికులకు వాన కాగితాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,కార్యదర్శి సరిత దేవి,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్,బండారి ఎల్లం,గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుధ్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జెడ్ చెరువు తండా లో వర్షా లకు కూలిన ఇంటి గోడ...



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలో జడ్ చెరువు తాండ గ్రామంలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన రమావత్ చిల్లి మంతులాల్ యొక్క ఇల్లు గోడ కూలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. కానీ బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని బాధితురాలు అధికారులను వేడుకుంది.

# రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధి పరచి ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**తెలకపల్లి**

**జులై 29 (వుదయం ప్రతినిధి)**



రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధిపరిచి ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కోరారు.తెలకపల్లి రైతు వేదికలో బుధవారం జరిగిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తిని, కోళ్ల పెంపకాన్ని చేపట్టి ఆర్థిక పుష్టిని సాధించాలని కోరారు. ఇందుకు తగిన విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రైతు,అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశుగ్రాసం కొరత ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ లచ్చిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్,తహసిల్దార్ విజయకుమార్, సర్పంచులు శేఖర్,శ్రీదేవి తోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన పాల ఉత్పత్తిదారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

**జాతీయ రహదారులపై ఆక్రమణలు తొలగించాలి : కలెక్టర్**

**నాగర్‌కర్నూల్, జులై 29 :**



జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి.లో జరిగిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వ హిం చా రు . ర హ దా రు ల పై ఆక్రమణలు, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై ఉన్న అక్రమ దాబాలు, దుకాణాలు, ఇతర నిర్మాణాలను ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.కల్వకుర్తి ప్రాంతంలో రెండు జాతీయ రహదారులు ఉన్నందున అక్కడ భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, దిశా నిర్దేశక బోర్డులు, బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు.జాతీయ రహదారులపై గాయపడిన వారికి తక్షణ వైద్యం కోసం ట్రామా కేర్ సెంటర్, కల్వకుర్తి బైపాస్‌పై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అచ్చంపేట సంత వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నూతన మార్కెట్ ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు

వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా

**సత్యసాయి, రామాలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు, అన్నప్రసాదాలు**

**నాగర్ కర్నూల్,**

**జులై 29 (వుదయం ప్రతినిధి) :**





బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. తృసాయి మందిరంలో విశేష పూజలు కేసరి సముద్రము పక్కనగల సత్యసాయి మందిరంలో బుధవారం స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు, అర్చనలు, అష్టోత్తర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కే. బాలరాజ్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ పూజలు ని ర్వ హిం చా రు . తె ల్ల వా రు జా ము న భక్తులచే సామూహిక అభిషేకాలు, నగర సంకీర్తన, భజనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ప్రదోషకాలం వరకు స్వామివారిని దర్శించుకుని అర్చనలు చేశారు. గురు పౌర్ణమి నాడు గురువులను దర్శించుకుంటే విశేష ఫలితం ఉంటుందని, గురు బలం పెరుగుతుందని అర్చకులు తెలిపారు. సాయంత్రం ప్రత్యేక భజనలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు హకిం విశ్వ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సేవాదళ్, మహిళా కన్వీనర్లు, బాలవికాస్ గురువులు, విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పా ల్గొ న్నా రు . రా మా ల యం లో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఇదేక్రమంలోరామ్‌నగర్‌కాలనీలోనిశ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ, పౌర్ణమి రోజు విష్ణు స్వరూపమైన సీతారామచంద్ర స్వామి సన్నిధిలో వ్రతాలు చేయడం మోక్షమార్గం పొందుటకు సులువైన మార్గమని అన్నారు.ఆలయంలో 12 మంది జంటలచే సామూహికంగా వ్రతాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి నెల పౌర్ణమికి ఉచితంగా సామూహిక వ్రతాలు నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 480 మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. రామాలయ భజన మండలి, నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులచే ప్రత్యేక భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, మల్లేష్, రమాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో గురుపౌర్ణమి ఉత్సవాలు

**పెద్ద శంకరంపేట జులై 29.**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బుధవారం గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వి శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువులు చూపిన మార్గంలో పయనించాలన్నారు. సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే వ్యక్తి గురువని గురువు యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల ప్రబంధ కారిని మండల విద్యాధికారి మీ శేఖర్ రిటైర్డ్ విద్యాధికారి వెంకటేశం లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు బొడ్ల ప్రకాశం. రవి వర్మ ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ. ఆచార్యులు శ్రీనివాస్ మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదు సత్ఫలితం..

**- విద్యార్థికి టీసీ, ఎస్ఎస్సీ మెమో అందజేత**

**అయిజ**

**జూలై 29 (వుదయం ప్రతినిధి)**

అయిజ మండలంలో ప్రజావాణిలో అందిన విద్యార్థి ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించారు. విద్యార్థి విద్యాభ్యాసానికి అవసరమైన టీసీ, ఎస్ఎస్సీ మెమో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజావాణిలో ఫిర్యాదు అందడంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ఈ మేరకు సంబంధిత బీజీఆర్ కరస్పాండెంట్ బాల వెంకట రెడ్డితో సంప్రదింపులు జరిపి, విద్యార్థికి సంబంధించిన టీసీ, ఎస్ఎస్సీ మెమోలను సేకరించారు. అనంతరం ఎంఆర్సీ అయిజ సిబ్బంది ద్వారా ఆ ధ్రువపత్రాలను విద్యార్థి తండ్రికి అందజేశారు. దీంతో విద్యార్థి ఉన్నత విద్యలో చేరేందుకు ఎదురవుతున్న అవరోధాలు తొలగిపోయాయి.

ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు విద్యాశాఖ నిరంతరం కృషి చేస్తోందని మండల విద్యాధికారి దయాల్ రాములు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల అనేక సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తోందని, ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రాములు సూచించారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద

**చెట్టు కూలి దెబ్బతిన్న వాహనాలు**

**దుబ్బాక,**

**జూలై 29, వుదయం :**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దుబ్బాక ఎంపీడీవో కార్యాలయం వద్ద పెను ప్రమాదం తప్పింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరుగుతోంది. ఈ క్రమంలో కార్యాలయం ముందు ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా నేలకూలింది. అక్కడ పార్కు చేసిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగి కూలిన చెట్టును తొలగించే పనులు చేపట్టారు. అనంతరం సమీక్ష సమావేశం యథావిధిగా కొనసాగింది.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రతి చెంచు, గిరిజన కుటుంబానికి ఆధార్ కార్డు అందించాలి

**ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆధార్ నమోదు వేగవంతం చేయాలి**

**0-5 సంవత్సరాల చిన్నారులు, విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్‌పై ప్రత్యేక దృష్టి**

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్,**

**జులై 29 (వుదయం బ్యూరో) :**




ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆధార్ కార్డు లేని ప్రతి చెంచు, గిరిజన కుటుంబానికి ఆధార్ కార్డు అందించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు.

బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చెన్నయ్యతో కలిసి జిల్లా ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదు, అప్‌డేషన్, చిన్నారుల నమోదు, విద్యార్థుల ఆధార్ వివరాల సవరణలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని లింగాల, అమ్రాబాద్, పదర, బల్మూర్, అచ్చంపేట మండలాల పరిధిలోని చెంచు గూడాలు, గిరిజన గ్రామాల్లో ఇంకా ఆధార్ నమోదు పూర్తికాని కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆధార్ నమోదు కేంద్రాలకు రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున అధికారులు వారి వద్దకే వెళ్లి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించి, ముందస్తు సమాచారం ఇచ్చి ప్రతి కుటుంబాన్ని నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలన్నారు.ఆయా మండలాల పరిధిలో పనిచేస్తున్న బ్యాంకులు తప్పనిసరిగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు ఆధార్ కిట్లను ఏర్పాటు చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేకంగా చెంచు కుటుంబాల్లో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వయస్సులోనే ఆధార్ నమోదు పూర్తి కావడం వల్ల భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పోషకాహార పథకాలు, ఇతర ప్రభుత్వ సేవలు సులభంగా అందుతాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 28 ఆధార్ నమోదు యంత్రాలను ప్రత్యేకంగా వినియోగించి ప్రత్యేక నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల చెంచు, గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా పోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆధార్ కార్డు అందించడం ద్వారా రేషన్, పింఛన్లు, విద్యాపథకాలు, ఆరోగ్య సేవలు, ఉపాధి హామీ, ఇతర సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ఎలాంటి ఆటంకం లేకుండా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఆశ్రమ తదితర 1,066 పాఠశాలల్లో చదువుతున్న 16,514 మంది విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్ ఇంకా పెండింగ్‌లో ఉందని, ప్రతి పాఠశాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి తక్షణమే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్‌ను ఆదేశించారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే ఆధార్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జి జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా సిబ్బంది సమన్వయంతో ఒక్క చిన్నారి కూడా ఆధార్ నమోదు నుంచి మిగిలిపోకుండా చూడాలని సూచించారు.జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా, ప్రతి అర్హుడికి సేవలు అందేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని చెంచు, గిరిజన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, డీఆర్వో పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, ఈడీఎం నరేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి అభ్యసనపై ప్రత్యేక దృష్టి

*** వెనుకబడిన వారికి అదనపు బోధన అందించాలి: ఎంఈఓ గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్**

**జూలై 30(వుదయం):**



విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించడం ద్వారా అభ్యసన స్థాయిని పెంచాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు ఉపాధ్యాయులకు సూచించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన సమీకృత ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, వెనుకబడిన వారికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల పెంపుతో పాటు సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేలా బోధన సాగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్కరణలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, శిక్షణలో పొందిన అనుభవాలను పాఠశాలల్లో ఆచరణలో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అయిజ పెద్దవాగుపై ఆక్రమణల ఆరోపణలు.. హద్దులు తేల్చాలని ప్రజల డిమాండ్

**సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవాలు వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి**

**అయిజ**

**జూలై 29 (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణానికి ఒకప్పుడు జీవనాడిగా, వర్షపు నీటి సహజ పారుదల మార్గంగా పేరొందిన పెద్దవాగు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాగు పరిధిలో ఆక్రమణలు జరిగి ఉండవచ్చనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో అసలు వాగు హద్దులను గుర్తించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణ అభివృద్ధితో పాటు పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు పెరగడంతో వాగు సహజ స్వరూపం మారిపోయిందని పలువురు అభిప్రాయపడు తున్నారు. గతంలో విశాలంగా ప్రవహించిన వాగు ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో కుంచించుకు పోయిందని, వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో నీరు సాఫీగా వెళ్లే మార్గాలు తగ్గిపోవడం వల్ల లోతట్టు ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పెద్దవాగు అసలు సరిహద్దులను గుర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో వాగు పరిధిలో జరిగిన భూ రిజిస్ట్రేషన్లు, లేఅవుట్లు, నిర్మాణాలు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా జరిగాయా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఒకవేళ విచారణలో వాగు భూములపై ఆక్రమణలు లేదా ఇతర అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ ప్రభుత్వ శాఖల బాధ్యత అని పేర్కొంటున్న స్థానికులు, పెద్దవాగు హద్దులపై నెలకొన్న సందిగ్ధతను

ఈ అంశంపై సంబంధిత శాఖలు సమగ్ర పరిశీలన చేపట్టి ప్రజలకు అధికారిక సమాచారం అందించాలని, అవసరమైతే సంయుక్త సర్వే నివేదికను ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# బాలీవుడ్ నటుడు సోనీ సూద్ కు శుభాకాంక్షలు



**టోల్గేట్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్**

**వెల్దండ**
**జూలై 29 (వు దయం )**

ప్రముఖ బాలీవుడ్ నటుడు సంఘ సేవకుడు కరోనా సమయంలో వేలాదిమంది నిరాశ్రయులకు అండగా నిలిచి చేయూతను అందించిన సోనీ సూద నీ శిరిడి సాయి మందిర్లో బుధవారం పెద్దాపూర్ గ్రామ నివాసి టోల్గేట్ కాంట్రాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా శుభాకాంక్షలు తెలిపారు ఆలయంలో పూజారులు ఇరువురిని సత్కరించి స్వామివారి ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వదించారు పెద్దాపూర్ గ్రామస్తులు తదితరులు ఉన్నారు

# రైతులు పాడి పరిశ్రమను అభివృద్ధి పరచి ఆర్థికంగా ఎదగాలి

**జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్**

**తెలకపల్లి**
**జులై 29 (వుదయం ప్రతినిధి)**



రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమ అభివృద్ధిపరిచి ఆర్థికంగా ఎదగాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కోరారు.తెలకపల్లి రైతు వేదికలో బుధవారం జరిగిన పాడి రైతుల అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు వ్యవసాయానికి అనుబంధంగా పాల ఉత్పత్తిని, కోళ్ల పెంపకాన్ని చేపట్టి ఆర్థిక పుష్టిని సాధించాలని కోరారు. ఇందుకు తగిన విధంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. రైతు,అభివృద్ధి చెందుతేనే దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని పశుగ్రాసం కొరత ఏర్పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఆయనతోపాటు రాష్ట్ర పశుసంవర్ధక శాఖ రిటైర్డ్ డైరెక్టర్ డాక్టర్ లచ్చిరెడ్డి, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జ్ఞాన శేఖర్,తహసిల్దార్ విజయకుమార్, సర్పంచులు శేఖర్,శ్రీదేవి తోపాటు వివిధ మండలాల నుంచి వచ్చిన పాల ఉత్పత్తిదారులు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం వద్ద

**చెట్టు కూలి దెబ్బతిన్న వాహనాలు**

**దుబ్బాక,**
**జూలై 29, వుదయం :**



గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దుబ్బాక ఎంపీడీవో కార్యాలయం వద్ద పెను ప్రమాదం తప్పింది. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం జరుగుతోంది. ఈ క్రమంలో కార్యాలయం ముందు ఉన్న భారీ వృక్షం ఒక్కసారిగా నేలకూలింది. అక్కడ పార్కు చేసిన పలు వాహనాలు ధ్వంసమయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో ఆ ప్రాంతంలో ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది. ఎవరికీ ఎలాంటి ప్రాణాపాయం జరగలేదు. సమాచారం అందుకున్న వెంటనే అధికారులు, సిబ్బంది అప్రమత్తమయ్యారు. మున్సిపల్ సిబ్బంది రంగంలోకి దిగి కూలిన చెట్టును తొలగించే పనులు చేపట్టారు. అనంతరం సమీక్ష సమావేశం యథావిధిగా కొనసాగింది.

# అమాయకత్వంపై కేటుగాళ్ల కన్ను.. అప్రమత్తతే రక్షణ పొన్ను!



*** మానవ అక్రమ రవాణాను అంతమొందిద్దాం**
*** విదేశీ కొలువులు, పెళ్లిళ్ల పేరిట మోసపోవద్దు: డీడబ్ల్యూఓ సునంద**

**అలంపూర్**
**జులై 29 (వుదయం కరస్పాండెంట్)**

సామాజిక భద్రతకే పెనుముప్పుగా మారిన మానవ అక్రమ రవాణా నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ నడుం బిగించాలని జిల్లా సంక్షేమ అధికారిణి డి. సునంద పిలుపునిచ్చారు. ప్రపంచ మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా అలంపూర్ కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కేటుగాళ్ల మాయవలలో పడకుండా స్వీయ రక్షణ, చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. పోక్సో, బాల్య వివాహాల నిరోధక చట్టాలు బాలికలకు శ్రీరామరక్ష అని వివరించారు. (గమనిక: మూడు ఆప్షన్లలోనూ అధికారుల హాజరు జాబితాను దిగువన యథాతథంగా జోడించుకోవచ్చు: డీసీపీఓ నరసింహ, ఎస్ఐ రామకృష్ణ, ఎక్సైజ్ ఎస్ఐ మమత, డీహెచ్ఈడబ్ల్యూ కోఆర్డినేటర్ సరోజ, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ అరుణ, చైల్డ్‌లైన్ కోఆర్డినేటర్ శివలీల, కేజీబీవీ ఎస్‌వో స్వప్న తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టాలి

**జాతీయ రహదారులపై ఆక్రమణలు తొలగించాలి : కలెక్టర్**

**నాగర్‌కర్నూల్, జులై 29 :**



జిల్లాలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అన్నారు. మంగళవారం ఐ.డి.ఓ.సి.లో జరిగిన జిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశానికి ఆయన అధ్యక్షత వహించారు. రహదారులపై ఆక్రమణలు, అధిక వేగం, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. జాతీయ రహదారులపై ఉన్న అక్రమ దాబాలు, దుకాణాలు, ఇతర నిర్మాణాలను ఎలాంటి ఒత్తిళ్లకు తావివ్వకుండా వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు.కల్వకుర్తి ప్రాంతంలో రెండు జాతీయ రహదారులు ఉన్నందున అక్కడ భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, దిశా నిర్దేశక బోర్డులు, బ్లింకర్ లైట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పాఠశాల బస్సుల ఫిట్‌నెస్ పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, 8వ, 9వ, 10వ తరగతి విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని డీఈఓను ఆదేశించారు.జాతీయ రహదారులపై గాయపడిన వారికి తక్షణ వైద్యం కోసం ట్రామా కేర్ సెంటర్, కల్వకుర్తి బైపాస్‌పై వీధి దీపాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. అచ్చంపేట సంత వల్ల ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారంగా నూతన మార్కెట్ ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలన్నారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, నాగర్ కర్నూల్ డీఎస్పీ శ్రీనివాసులు
వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రతి చెంచు, గిరిజన కుటుంబానికి ఆధార్ కార్డు అందించాలి

**ప్రత్యేక క్యాంపులు నిర్వహించి ఆధార్ నమోదు వేగవంతం చేయాలి**
**0-5 సంవత్సరాల చిన్నారులు, విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్‌పై ప్రత్యేక దృష్టి**
**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**నాగర్ కర్నూల్,**
**జులై 29 (వుదయం బ్యూరో) :**




ఏజెన్సీ ప్రాంతాల్లోని ఆధార్ కార్డు లేని ప్రతి చెంచు, గిరిజన కుటుంబానికి ఆధార్ కార్డు అందించేందుకు ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధికారులను ఆదేశించారు.
బుధవారం జిల్లా కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ చెన్నయ్యతో కలిసి జిల్లా ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశానికి కలెక్టర్ అధ్యక్షత వహించారు. జిల్లా వ్యాప్తంగా ఆధార్ నమోదు, అప్‌డేషన్, చిన్నారుల నమోదు, విద్యార్థుల ఆధార్ వివరాల సవరణలపై శాఖల వారీగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని లింగాల, అమ్రాబాద్, పదర, బల్మూర్, అచ్చంపేట మండలాల పరిధిలోని చెంచు గూడాలు, గిరిజన గ్రామాల్లో ఇంకా ఆధార్ నమోదు పూర్తికాని కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న గిరిజనులు ఆధార్ నమోదు కేంద్రాలకు రావడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నందున అధికారులు వారి వద్దకే వెళ్లి ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని సూచించారు. గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందించి, ముందస్తు సమాచారం ఇచ్చి ప్రతి కుటుంబాన్ని నమోదు ప్రక్రియలో భాగస్వామ్యం చేయాలన్నారు.ఆయా మండలాల పరిధిలో పనిచేస్తున్న బ్యాంకులు తప్పనిసరిగా ఆధార్ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేయాలని లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్‌ను ఆదేశించారు. అవసరమైన చోట అదనపు ఆధార్ కిట్లను ఏర్పాటు చేసి నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని, ప్రత్యేకంగా చెంచు కుటుంబాల్లో 0 నుంచి 5 సంవత్సరాల వయస్సు గల చిన్నారుల ఆధార్ నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ వయస్సులోనే ఆధార్ నమోదు పూర్తి కావడం వల్ల భవిష్యత్తులో విద్య, ఆరోగ్యం, పోషకాహార పథకాలు, ఇతర ప్రభుత్వ సేవలు సులభంగా అందుతాయని తెలిపారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో అందుబాటులో ఉన్న 28 ఆధార్ నమోదు యంత్రాలను ప్రత్యేకంగా వినియోగించి ప్రత్యేక నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆదేశించారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల చెంచు, గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందకుండా పోతున్నాయని కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఆధార్ కార్డు అందించడం ద్వారా రేషన్, పింఛన్లు, విద్యాపథకాలు,ఆరోగ్య సేవలు,ఉపాధి హామీ, ఇతర సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు ఎలాంటి ఆటంకం లేకుండా అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని స్పష్టం చేశారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్, ఆశ్రమ తదితర 1,066 పాఠశాలల్లో చదువుతున్న 16,514 మంది విద్యార్థుల ఆధార్ అప్‌డేషన్ ఇంకా పెండింగ్‌లో ఉందని, ప్రతి పాఠశాల వారీగా ప్రత్యేక కార్యాచరణ రూపొందించి తక్షమే పూర్తి చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్‌ను ఆదేశించారు.ఐదు సంవత్సరాల లోపు చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాల ద్వారానే ఆధార్ నమోదు జరిగేలా చర్యలు తీసుకోవాలని ఇన్‌చార్జ్ జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిని కలెక్టర్ ఆదేశించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా సిబ్బంది సమన్వయంతో ఒక్క చిన్నారి కూడా ఆధార్ నమోదు నుంచి మిగిలిపోకుండా చూడాలని సూచించారు.జిల్లాలో ఆధార్ నమోదు, అప్‌డేషన్ ప్రక్రియను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా, ప్రతి అర్హుడికి సేవలు అందేలా క్షేత్రస్థాయిలో పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాల్లోని చెంచు, గిరిజన కుటుంబాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ చెన్నయ్య, అదనపు ఎస్పి వెంకటేశ్వర్లు, డీఆర్వో పాండు, జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్, లీడ్ బ్యాంకు డిస్ట్రిక్ట్ మేనేజర్ చంద్రశేఖర్, ఈడీఎం నరేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారులు, పోస్టల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంట లో విత్తన మేళ




**మెదక్ జిల్లా వుదయం**

మండల పరిధిలోని కల్వకుంట రైతు వేదిక లో బుధ వారం సీడ్ మేళ మరియు ఆయిల్ పామ్ పెంపకం పై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆయిల్ పామ్ పంట ను పండించడం ద్వారా రైతులు నిర్ణీత ఆదాయాన్ని పొందవచ్చని రైతులకు వివరించడం జరిగింది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆయిల్ పామ్ పంట కు అధిక మొత్తంలో సబ్సిడీలు ఇస్తుండడం ,అలాగే నిజాంపేట మండలంలోని చెల్మెడ గ్రామ శివారులో ఆయిల్ పామ్ నర్సరీ ఉండడం అలాగే సిద్దిపేట జిల్లా నేర్మెట్ట నందు ఆయిల్ ఫామ్ రిఫైనరీ ప్రారంభం కావడం లాంటి సదవకాశాలను పరిగణలోకి తీసుకొని రైతులు అధిక సంఖ్యలో ఆయిల్ పామ్ పంట ను సాగు చేయవలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సోమ లింగారెడ్డి , వ్యవసాయ విస్తీర్ణాధికారి మౌనిక, ఆయిల్ ఫామ్ కంపెనీ ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్ రైతులు నేరెళ్ల కిష్టయ్య, రామచంద్ర రెడ్డి ,మాధవరెడ్డి , నరసింహారెడ్డి,ఎల్లయ్య, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా

**సత్యసాయి, రామాలయాల్లో ప్రత్యేక పూజలు, వ్రతాలు, అన్నప్రసాదాలు**

**నాగర్ కర్నూల్,**
**జులై 29 (వుదయం ప్రతినిధి) :**





బుధవారం గురు పౌర్ణమి సందర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పలు దేవాలయాల్లో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు, వ్రతాలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివార్లను దర్శించుకున్నారు. తౌసాయి మందిరంలో విశేష పూజలు కేసరి సముద్రము పక్కనగల సత్యసాయి మందిరంలో బుధవారం స్వామివారికి విశేష ద్రవ్యాలతో అభిషేక పూజలు, అర్చనలు, అష్టోత్తర పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించినట్లు సత్యసాయి సేవా సమితి కన్వీనర్ కే. బాలరాజ్ తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు వావిలాల రాజశేఖర్ శర్మ పూజలు నిర్వహించారు.తెల్లవారుజామున భక్తులచే సామూహిక అభిషేకాలు, నగర సంకీర్తన, భజనలు చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ప్రదోషకాలం వరకు స్వామివారిని దర్శించుకుని అర్చనలు చేశారు. గురు పౌర్ణమి నాడు గురువులను దర్శించుకుంటే విశేష ఫలితం ఉంటుందని, గురు బలం పెరుగుతుందని అర్చకులు తెలిపారు. సాయంత్రం ప్రత్యేక భజనలు, మహా మంగళహారతి అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సాయి ప్రశాంతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు హకిం విశ్వ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్య, సేవాదళ్, మహిళా కన్వీనర్లు, బాలవికాస్ గురువులు, విద్యార్థులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రామాలయంలో సామూహిక సత్యనారాయణ వ్రతాలు ఇదేక్రమంలో రామ్‌నగర్ కాలనీలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో గురు పౌర్ణమి సందర్భంగా భక్తులచే సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు వైభవంగా జరిగాయి. రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ మాట్లాడుతూ, పౌర్ణమి రోజు విష్ణు స్వరూపమైన సీతారామచంద్ర స్వామి సన్నిధిలో వ్రతాలు చేయడం మోక్షమార్గం పొందుటకు సులువైన మార్గమని అన్నారు.ఆలయంలో 12 మంది జంటలచే సామూహికంగా వ్రతాలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. ప్రతి నెల పౌర్ణమికి ఉచితంగా సామూహిక వ్రతాలు నిర్వహిస్తామని తెలిపారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 480 మంది భక్తులకు అన్నప్రసాదం అందించారు. రామాలయ భజన మండలి, నిత్య విష్ణు సహస్ర పారాయణ కమిటీ సభ్యులచే ప్రత్యేక భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కందాడై శ్రీనివాసచార్యులు, కరుణశ్రీ, అర్థం రవీందర్, మల్లేష్, రమాదేవి, శారద తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి విద్యార్థి అభ్యసనపై ప్రత్యేక దృష్టి

*** వెనుకబడిన వారికి అదనపు బోధన అందించాలి: ఎంఈఓ గజ్జెల కనకరాజు**

**దౌల్తాబాద్**
**జూలై 30(వుదయం):**



విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారికి ప్రత్యేక బోధన అందించడం ద్వారా అభ్యసన స్థాయిని పెంచాలని మండల విద్యాధికారి గజ్జెల కనకరాజు ఉపాధ్యాయులకు సూచించారు. దౌల్తాబాద్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలలో నిర్వహించిన సమీకృత ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడారు.శిక్షణలో నేర్చుకున్న ఆధునిక బోధనా విధానాలను తరగతి గదిలో సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి నేర్చుకునే సామర్థ్యాన్ని ఎప్పటికప్పుడు అంచనా వేసి, వెనుకబడిన వారికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి మెరుగైన ఫలితాలు సాధించేలా కృషి చేయాలన్నారు.విద్యార్థుల్లో చదవడం, రాయడం, గణిత నైపుణ్యాల పెంపుతో పాటు సృజనాత్మక ఆలోచనలను ప్రోత్సహించేలా బోధన సాగించాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విద్యా సంస్కరణలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని, శిక్షణలో పొందిన అనుభవాలను పాఠశాలల్లో ఆచరణలో పెట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, రిసోర్స్ పర్సన్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు వాన కాగితాల పంపిణీ..



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ నరేందర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్మికులకు వాన కాగితాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గేరిగంటి బాబు,కార్యదర్శి సరిత దేవి,వార్డు సభ్యులు నాయిని లక్ష్మణ్,బండారి ఎల్లం,గ్రామపంచాయతీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# శిశు మందిర్ లో గురుపౌర్ణమి ఉత్సవాలు

**పెద్ద శంకరంపేట జులై 29.**



మెదక్ జిల్లా పెద్ద శంకరంపేట మండలం లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ లో బుధవారం గురు పౌర్ణమి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి వి శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గురువులు చూపిన మార్గంలో పయనించాలన్నారు. సమాజంలో గురువులకు ప్రత్యేక స్థానం ఉందని అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును ప్రసాదించే వ్యక్తి గురువని గురువు యొక్క విశిష్టతను వివరించారు. అనంతరం పాఠశాల ప్రబంధ కారిని మండల విద్యాధికారి మీ శేఖర్ రిటైర్డ్ విద్యాధికారి వెంకటేశం లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో శిశు మందిర్ పాఠశాల ప్రబంధ కారిని సభ్యులు జంగం రాఘవులు బొడ్ల ప్రకాశం. రవి వర్మ ప్రధానాచార్యులు లక్ష్మీనారాయణ. ఆచార్యులు శ్రీనివాస్ మాతాజీలు విద్యార్థులు పాల్గొన్నారు.

# జెడ్ చెరువు తండా లో వర్షా లకు కూలిన ఇంటి గోడ...



**మెదక్ జిల్లా వుదయం**

నిజాంపేట మండల పరిధిలో జడ్ చెరువు తాండ గ్రామంలో నిన్నటి నుండి కురుస్తున్న వర్షాలకు గ్రామానికి చెందిన రమావత్ చిల్లి మంతులాల్ యొక్క ఇల్లు గోడ కూలిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి హాని జరగలేదు. కానీ బాధిత కుటుంబానికి ఇల్లు మంజూరు అయ్యేలా చూడాలని బాధితురాలు అధికారులను వేడుకుంది.

# ప్రజావాణి ఫిర్యాదు సత్ఫలితం..

**- విద్యార్థికి టీసీ, ఎస్ఎస్‌సీ మెమో అందజేత**

**అయిజ**
**జూలై 29 (వుదయం ప్రతినిధి)**

అయిజ మండలంలో ప్రజావాణిలో అందిన విద్యార్థి ఫిర్యాదుపై విద్యాశాఖ అధికారులు వెంటనే స్పందించి సమస్యను సత్వరమే పరిష్కరించారు. విద్యార్థి విద్యాభ్యాసానికి అవసరమైన టీసీ, ఎస్ఎస్‌సీ మెమో అందక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ప్రజావాణిలో ఫిర్యాదు అందడంతో అధికారులు వెంటనే చర్యలు చేపట్టారు. ఈ మేరకు సంబంధిత బీజీఆర్ కరస్పాండెంట్ బాల వెంకట రెడ్డితో సంప్రదింపులు జరిపి, విద్యార్థికి సంబంధించిన టీసీ, ఎస్ఎస్‌సీ మెమోలను సేకరించారు. అనంతరం ఎంఆర్సీ అయిజ సిబ్బంది ద్వారా ఆ ధ్రువపత్రాలను విద్యార్థి తండ్రికి అందజేశారు. దీంతో విద్యార్థి ఉన్నత విద్యలో చేరేందుకు ఎదురవుతున్న అవరోధాలు తొలగిపోయాయి.
ప్రజావాణిలో వచ్చే ప్రతి ఫిర్యాదును బాధ్యతాయుతంగా పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు విద్యాశాఖ నిరంతరం కృషి చేస్తోందని మండల విద్యాధికారి దయాల్ రాములు తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజావాణి ద్వారా ప్రజలు తమ సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల అనేక సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తోందని, ప్రజలు ఈ వేదికను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ రాములు సూచించారు.

# అయిజ పెద్దవాగుపై ఆక్రమణల ఆరోపణలు.. హద్దులు తేల్చాలని ప్రజల డిమాండ్

**సంయుక్త సర్వే నిర్వహించి వాస్తవాలు వెలుగులోకి తేవాలని విజ్ఞప్తి**

**అయిజ**
**జూలై 29 (వుదయం ప్రతినిధి)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం లోని అయిజ పట్టణానికి ఒకప్పుడు జీవనాడిగా, వర్షపు నీటి సహజ పారుదల మార్గంగా పేరొందిన పెద్దవాగు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. వాగు పరిధిలో ఆక్రమణలు జరిగి ఉండవచ్చనే ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో అసలు వాగు హద్దులను గుర్తించి ప్రజలకు స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. పట్టణ అభివృద్ధితో పాటు పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో నిర్మాణాలు పెరగడంతో వాగు సహజ స్వరూపం మారిపోయిందని పలువురు అభిప్రాయపడు తున్నారు. గతంలో విశాలంగా ప్రవహించిన వాగు ప్రస్తుతం కొన్ని ప్రాంతాల్లో కుంచించుకు పోయిందని, వర్షాకాలంలో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడే పరిస్థితులు నెలకొంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిసే సమయంలో నీరు సాఫీగా వెళ్లే మార్గాలు తగ్గిపోవడం వల్ల లోతట్టు ప్రాంతాల్లో వరద ముప్పు పెరిగే అవకాశం ఉందనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రెవెన్యూ, మున్సిపల్, ఇరిగేషన్ శాఖలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి పెద్దవాగు అసలు సరిహద్దులను గుర్తించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. గతంలో వాగు పరిధిలో జరిగిన భూ రిజిస్ట్రేషన్లు, లేఅవుట్లు, నిర్మాణాలు సంబంధిత నిబంధనలకు అనుగుణంగా జరిగాయా లేదా అనే అంశంపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరుతున్నారు. ఒకవేళ విచారణలో వాగు భూములపై ఆక్రమణలు లేదా ఇతర అక్రమాలు జరిగినట్లు తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకుని ప్రభుత్వ భూములను పరిరక్షించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రజా ఆస్తుల పరిరక్షణ ప్రభుత్వ శాఖల బాధ్యత అని పేర్కొంటున్న స్థానికులు, పెద్దవాగు హద్దులపై నెలకొన్న సందిగ్ధతను
ఈ అంశంపై సంబంధిత శాఖలు సమగ్ర పరిశీలన చేపట్టి ప్రజలకు అధికారిక సమాచారం అందించాలని, అవసరమైతే సంయుక్త సర్వే నివేదికను ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన ఈ అంశంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# యాదాద్రి భువనగిరి ABDM ప్రారంభం



యాదాద్రి భువనగిరి జిల్లా

తేది. 29.7.2026. తెలంగాణలో కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక చేపట్టిన ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ABDM) కింద తెలంగాణ రాష్ట్రంలో తొలి మోడల్ జిల్లాగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపికైన సందర్భంగా, బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ABDM మోడల్ జిల్లా ప్రారంభోత్సవ వర్క్‌షాప్ ఘనంగా నిర్వహించబడింది.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, మిషన్ డైరెక్టర్ (NHM) మరియు రాష్ట్ర ABDM మిషన్ డైరెక్టర్ డా. సంగీత సత్యనారాయణ, IAS, జిల్లా కలెక్టర్ & జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ అనురాగ్ జయంతి, అడిషనల్ కలెక్టర్ శ్భాస్కర్ రావు, , యాదాద్రి భువనగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అవేజ్ చిష్తీ, భువనగిరి పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి పోతంశెట్టి మంజుల వెంకటేశం, నేషనల్ హెల్త్ అథారిటీ (NHA) ప్రతినిధులు, రాష్ట్ర ABDM బృంద సభ్యులు, వివిధ శాఖల అధికారులు, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు, మెడికల్ సూపరింటెండెంట్లు, మేనేజింగ్ డైరెక్టర్లు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్లు, ఫార్మసీల ప్రతినిధులు, వైద్యాధికారులు మరియు ఆరోగ్య సేవల నిపుణులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.కార్యక్రమ ప్రారంభంలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర గేయం "జయ జయహే తెలంగాణ" ఆలాపనతో కార్యక్రమం అధికారికంగా ప్రారంభమైంది.తదనంతరం రాష్ట్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, మిషన్ డైరెక్టర్ (NHM) మరియు రాష్ట్ర ABDM మిషన్ డైరెక్టర్ డా. సంగీత సత్యనారాయణ, IAS వర్క్‌షాప్‌ను ప్రారంభించగా, నేషనల్ హెల్త్ అథారిటీ డైరెక్టర్ డా. పంకజ్ కుమార్ అరోరా వర్చువల్ ద్వారా పాల్గొని ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ప్రాముఖ్యతపై కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఆరోగ్య & కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్, మిషన్ డైరెక్టర్ (NHM) మరియు రాష్ట్ర ABDM మిషన్ డైరెక్టర్ డా. సంగీత సత్యనారాయణ, IAS మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో యాదాద్రి భువనగిరి జిల్లాను తొలి ABDM మోడల్ జిల్లాగా ఎంపిక చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆరోగ్య సంస్థలు 100 శాతం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ అమలుకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. ప్రతి రోగికి సంబంధించిన ఆరోగ్య సమాచారాన్ని డిజిటల్ రూపంలో నమోదు చేయడం ద్వారా దేశంలో ఎక్కడి నుంచైనా వారి వైద్య చరిత్రను సులభంగా తెలుసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రతి పౌరునికి ఆధార్ కార్డు ఎంత ముఖ్యమో, అదే విధంగా ABHA (Ayushman Bharat Health Account) ID కూడా అంతే ముఖ్యమని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య సంస్థలు సమిష్టిగా కృషి చేసి ABDMను విజయవంతంగా అమలు చేసి తెలంగాణ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా Health Facility Registry (HFR) మరియు Health Professional Registry (HPR) నమోదులను విజయవంతంగా పూర్తి చేసి రాష్ట్రంలో ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. రాబోయే మూడు నెలలకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేసి ప్రతి అర్హుడికి ABHA ID సృష్టించడం, ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆరోగ్య సంస్థలన్నింటిలో డిజిటల్ ఆరోగ్య సేవలను పూర్తిస్థాయిలో అమలు చేయడం, ప్రతి పౌరుడి ఆరోగ్య వివరాలను ఆయుష్మాన్ భారత్ డిజిటల్ ప్లాట్‌ఫారమ్‌లో నమోదు చేయడం లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.స్థానిక సంస్థ ల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లాను రాష్ట్రంలో తొలి ABDM మోడల్ జిల్లాగా గుర్తించడం గర్వకారణమని పేర్కొన్నారు. డేటా ఎంట్రీ, సాంకేతిక మౌలిక సదుపాయాలు, పరిపాలనా సహకారం తదితర అన్ని అంశాల్లో జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆరోగ్య సంస్థలు ABDMలో చురుకుగా భాగస్వాములై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య & ఆరోగ్యశాఖ అధికారి డా. ఎం. మనోహర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో తొలి ABDM మోడల్ జిల్లాగా యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపిక కావడం జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 4,02,949 ABHA IDలు, 815 మంది ఆరోగ్య సేవల నిపుణుల (HPR) నమోదులు, 570 ఆరోగ్య స...

# సంత్ రవిదాస్ మహారాజ్ ఆశయాలు ఆదర్శప్రాయం

**- బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి**

**సూర్యాపేట, జూలై 29 : వుదయం ప్రతినిధి**

సంత్ రవిదాస్ మహారాజ్ బోధించిన సమానత్వం, సోదరభావం, మానవతా విలువలు సమాజ నిర్మాణానికి మార్గదర్శకాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అన్నారు.బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో సంత్ రవిదాస్ మహారాజ్ 650వ జయంతి దీపోత్సవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్ర రావు, దళిత మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్ సూచనల మేరకు బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షుడు బొజ్జ పరశురాములు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.సమానత్వ సమాజమే లక్ష్యంఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంత్ రవిదాస్ మహారాజ్ సమాజంలో కుల వివక్ష నిర్మూలన, సమానత్వం, మానవ సేవ కోసం కృషి చేశారని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక న్యాయం, సమరస సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.కేంద్ర



ప్రభుత్వ సంక్షేమ పథకాలుప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం పేదలు, దళితులు, బలహీన వర్గాల సంక్షేమానికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని పేర్కొన్నారు. "సబ్‌కా సాథ్ - సబ్‌కా వికాస్ - సబ్‌కా విశ్వాస్ - సబ్‌కా ప్రయాస్" అనే సిద్ధాంతంతో దేశాభివృద్ధి కొనసాగుతోందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న సమరసతా సంకల్ప్ అభియాన్ ద్వారా ఈ సందేశాన్ని ప్రతి గ్రామానికి, ప్రతి దళితవాడకు తీసుకెళ్తామని తెలిపారు. సమరసత, ఐక్యత, సేవాభావంతో సమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు.పాల్గొన్నవారుఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రంగరాజు రుక్మారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పణి నాయుడు, జిల్లా ఉపాధ్యక్షులు పాండురంగ చారి, రాష్ట్ర టీచర్ సెల్ కో కన్వీనర్ తికుళ్ళ సాయి రెడ్డి, జిల్లా నాయకులు బూర మల్సూర్ గౌడ్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు గుణగంటి పృధ్వి, సీనియర్ నాయకులు దాసరి వెంకన్న, జెల్లీ గణేష్, కందుల రమేష్, బోర రమేష్ యాదవ్, గణేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఈసీ సుదర్శన్ రెడ్డి ఆదేశాలు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలై 29 (వుదయం ప్రతినిధి)**

ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు కొద్ది రోజులే మిగిలి ఉన్న నేపథ్యంలో ఓటర్ల వివరాల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు నమోదు చేసిన ప్రతి వివరాన్ని నాణ్యతతో పూర్తి చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి జిల్లా ఎన్నికల అధికారులను ఆ దే శిం చా రు . బు ధ వా రం హైదరాబాద్ నుంచి ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతి, ఓటర్ల వివరాల డిజిటలైజేషన్, డేటా నమోదు, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ రేషనలైజేషన్ తదితర అంశాలపై అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు నాలుగు నుంచి ఐదు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉన్నందున బూత్ లెవల్ అధికారులు బీఎల్‌వోలు సేకరించిన అన్ని ఎన్యూమరేషన్ ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని సూచించారు. బీఎల్‌వోలు వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసే సమయంలో కొన్ని పొరపాట్లు చోటుచేసుకున్నట్లు గుర్తించామని, అర్హులైన ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి నమోదును క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు.బీఎల్‌వోలు నమోదు చేసిన ప్రతి వివరాన్ని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఈఆర్‌వోలు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు ఏఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు తప్పనిసరిగా పునఃధృవీకరణ చేయాలని ఆదేశించారు. యాదృచ్ఛిక తనిఖీలు నిర్వహించి లోపాలను మరో రెండు రోజుల్లోగా సరిదిద్దాలని, నిర్ణీత గడువులో నాణ్యతతో డిజిటలైజేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.పట్టణ ప్రాంతాల్లో డిజిటలైజేషన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్న ఆయన, సూపర్‌వైజర్లు బీఎల్‌వోలతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ పనులను పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 100



శాతం డిజిటలైజేషన్ పూర్తికాగా, 80 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 90 శాతానికి పైగా డిజిటలైజేషన్ పూర్తైనట్లు వెల్లడించారు.భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియను కూడా సమాంతరంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే పోలింగ్ స్టేషన్‌ల వారీగా ముసాయిదా ఓటరు జాబితాను బూత్ లెవల్ ఏజెంట్లకు బీఎల్‌ఏలు అందజేసి, వారి నుంచి తప్పనిసరిగా రసీదు లేదా సంతకం తీసుకోవాలని సూచించారు.ఎస్ఐఆర్ ప్రక్రియకు ప్రభుత్వ సంక్షేమ పథకాలతో ఎలాంటి సంబంధం లేదని, ఈ అంశంపై జరుగుతున్న తప్పుడు ప్రచారాన్ని వెంటనే ఖండిస్తూ ప్రజల్లో అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి స్పష్టం చేశారు. బీఎల్‌వోలు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో తరచూ సమావేశాలు నిర్వహిస్తూ ఎస్ఐఆర్ పురోగతిని వివరించాలని సూచించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడీఓసీ కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, అదనపు కలెక్టర్ రెవెన్యూ వేణుగోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎస్ఐఆర్ కార్యక్రమం పురోగతిని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో ఇప్పటివరకు 95 శాతం డిజిటలైజేషన్ పూర్తైందని, మిగిలిన ప్రక్రియను కూడా నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియ కూడా ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు కొనసాగుతోందని చెప్పారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అంకిత్ సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు నమోదు చేసిన ప్రతి వివరాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని, ఈఆర్‌వోలు, సూపర్‌వైజర్లు నిరంతర తనిఖీలు నిర్వహించి ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నిర్ణీత గడువులో డిజిటలైజేషన్, ధృవీకరణ, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ ప్రక్రియలను పూర్తి చేసి ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ రంగ ప్రసాద్, ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించిన పోలీసులు



**యాదాద్రి భువనగిరి జిల్లా . 29 జూలై 2026.**

యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ అక్షాన్ష్ యాదవ్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లా పరిధిలోని అన్ని పోలీసు స్టేషన్‌ల పరిధిలో విస్తృతంగా రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులు, విద్యార్థులు మరియు ప్రజలతో ప్రత్యక్షంగా మాట్లాడి రోడ్డు భద్రతా నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని, అతివేగంగా వాహనాలు నడపకూడదని, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదని, మద్యం సేవించి వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అవగాహన కల్పించారు.అదేవిధంగా ట్రాఫిక్ సిగ్నళ్లను తప్పనిసరిగా పాటించాలని, చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ మరియు ఇతర వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని, పాదచారుల భద్రతను దృష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్య కూడళ్ల వద్ద అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కరపత్రాలను పంపిణీ చేస్తూ ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృతంగా అవగాహన కల్పించారు. సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా పోలీసులు ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ, "రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత" అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు.

# విధులు సరిగా నిర్వహించకపోతే రాజీనామా చేసి వెళ్లండి!



**మునుగోడును విద్యుత్ రంగంలో రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతాం**

**సమీక్ష సమావేశంలో తీవ్ర ఆగ్రహం..**

**సమస్యలపై ట్రాన్స్‌కో సీఎండీతో ఫోన్‌లో సంభాషణ**

**మునుగోడు, జూలై 29( వుదయం):**

"నాణ్యమైన విద్యుత్ అందించడంలో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదు. బాధ్యతతో పనిచేస్తే ఉద్యోగాల్లో ఉండండి.. లేదంటే రాజీనామా చేసి వెళ్ళిపోండి!" అని మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విద్యుత్ శాఖ అధికారులను తీవ్రంగా హెచ్చరించారు. మునుగోడులోని క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న విద్యుత్ సమస్యలపై యాదాద్రి భువనగిరి, నల్గొండ జిల్లాల అధికారులతో ఆయన సుదీర్ఘ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో ఈసారి వర్షపాతం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వర్షాలు లేక నియోజకవర్గంలో వ్యవసాయం పూర్తిగా బోరుబావులపైనే ఆధారపడాల్సి వస్తుందని, అందుకే విద్యుత్ రంగానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. రైతాంగానికి ఎటువంటి విద్యుత్ కోతలు, సమస్యలు లేకుండా నిరంతర సరఫరా అందించే బాధ్యత అధికారులదేనన్నారు. పనిచేసేందుకు అవసరమైన మంచి వాతావరణం, నిధులు కల్పించే బాధ్యత తనదని.. క్షేత్రస్థాయిలో నాణ్యమైన సేవలు అందించే బాధ్యత అధికారులదేనని తేల్చిచెప్పారు. మునుగోడు నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే విద్యుత్ నిర్వహణలో రోల్ మోడల్‌గా మార్చడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు. ఇందులో భాగంగా మొదటగా మండల కేంద్రాలలో ఇళ్లపై ఉన్న విద్యుత్ తీగలను తొలగించి లైన్లను సురక్షితంగా షిఫ్ట్ చేయాలని, అనంతరం గ్రామాలు, వ్యవసాయ బావులకు ఇచ్చే విద్యుత్ లైన్లను విడతల వారీగా ఆధునీకరించేందుకు వెంటనే అంచనాలు రూపొందించాలని ఆదేశించారు. మరోవైపు వర్షభావ పరిస్థితుల వల్ల బోర్ల వినియోగం పెరిగి లోవోల్టేజీ సమస్య తలెత్తుతోందని, మంజూరైన సబ్ స్టేషన్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ సమీక్ష నుంచే ట్రాన్స్‌కో సీఎండీ కృష్ణ భాస్కర్‌తో ఎమ్మెల్యే ఫోన్‌లో మాట్లాడారు. నియోజకవర్గంలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి సీఎండీ సానుకూలంగా స్పందించారు. ప్రస్తుతం నియోజకవర్గంలో 31 సబ్ స్టేషన్లు అందుబాటులో ఉండగా, కొత్తగా 6 ప్రారంభమయ్యాయని, మరో 3 ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని, టెండర్ మరియు భూసేకరణ దశలో ఉన్న మిగతా సబ్ స్టేషన్ల పనులను కూడా వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఇదే సమావేశంలో ఇటీవల పని ఒత్తిడి వల్ల అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలైన మునుగోడు ఏఈ నరేందర్‌ను ఎమ్మెల్యే ఫోన్‌లో పరామర్శించి, తాను అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. క్రింది స్థాయి సిబ్బందిపై వేధింపులు జరగకుండా చూడాలని పైఅధికారులను హెచ్చరించారు. ఈ సమీక్షలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్ఈ సురేష్, నల్గొండ డీఈలు నరసింహ, బాల్య నాయక్, విద్యాసాగర్, మల్లికార్జున్, నాంపల్లి, మునుగోడు, చౌటుప్పల్ ఏడీఈలు, ఏఈలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్ బాధితురాలికి రూ.2.50 లక్షల ఎల్‌ఓసీ



**కాంగ్రెస్ నాయకుల చొరవతో వెనువెంటనే నిమ్స్‌లో బెడ్, వైద్యసాయం**

**బాధిత కుటుంబాన్ని పరామర్శించి పత్రాలు అందజేత**

**చండూరు, జూలై 29 (వుదయం):**

అత్యవసర సమయంలో ప్రజాప్రతినిధులు,నాయకులు స్పందిస్తే పేదలకు కొండంత అండ లభిస్తుందని మరోసారి నిరూపితమైంది. తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్‌తో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న ఓ నిరుపేద మహిళకు కాంగ్రెస్ నాయకుల చొరవ, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో సకాలంలో మెరుగైన వైద్యం అందడంతో పాటు రూ.2.50 లక్షల ఆర్థిక ఊరట లభించింది. స్థానిక వివరాల ప్రకారం... చండూరు మండలానికి చెందిన పందుల యాదయ్య భార్య పద్మ ఇటీవల తీవ్ర బ్రెయిన్ స్ట్రోక్‌కు గురై అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ పరిస్థితి అత్యంత దీనంగా ఉండటంతో వైద్య ఖర్చులు భరించలేక కుటుంబ సభ్యులు అల్లాడిపోయారు. ఈ విషయం తెలుసుకున్న గుండ్రేపల్లికి చెందిన కాంగ్రెస్ నాయకులు వెంటనే స్పందించి బాధితురాలిని పరామర్శించారు. ప్రమాద తీవ్రతను గుర్తించిన నాయకులు తక్షణం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. సమయానికి స్పందించిన ఎమ్మెల్యే వెంటనే హైదరాబాద్ నిమ్స్ ( బాధితురాలికి మెరుగైన ఉచిత వైద్యం అందించేందుకు రూ.2.50 లక్షల విలువైన ఎల్‌ఓసీ (Line of Credit) మంజూరు చేయించారు.ఈ జిల్లా నాయకుడు కాసాల జనార్దన్‌రెడ్డి, యువజన నాయకులు కాసాల నాగిరెడ్డి, ఉయ్యాల నరేందర్‌లు నిమ్స్ ఆస్పత్రికి స్వయంగా వెళ్ళి బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కష్టకాలంలో కొండంత అండగా నిలిచి ప్రాణాలు నిలిపిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి, శ్రమించిన కాంగ్రెస్ నాయకులకు బాధిత కుటుంబం కంటతడి పెడుతూ కృతజ్ఞతలు తెలిపారు.

# శబరిమల ప్రధాన తంత్రిగా కందరారు బ్రహ్మదత్తన్ నియామకం



దేశవ్యాప్తంగా కోట్లాది మంది భక్తులకు అత్యంత పవిత్రమైన క్షేత్రంగా పేరుగాంచిన శబరిమల శ్రీ ధర్మశాస్తా (అయ్యప్ప స్వామి) ఆలయంలో ప్రధాన తంత్రిగా కందరారు బ్రహ్మదత్తన్‌ను నియమిస్తూ ట్రావెన్‌కోర్ దేవస్వోమ్ బోర్డు చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. తిరువనంతపురంలోని ట్రావెన్‌కోర్ దేవస్వోమ్ బోర్డు ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఈ నిర్ణయానికి సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. ప్రస్తుతం ప్రధాన తంత్రిగా సేవలందిస్తున్న కందరారు రాజీవర్ తన ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా పదవి నుంచి తప్పుకోవాలని కోరడంతో, ఆయన వారసుడైన కుమారుడు బ్రహ్మదత్తన్‌ను కొత్త ప్రధాన తంత్రిగా ఎంపిక చేశారు.

ఈ నిర్ణయాన్ని సోమవారం కేరళ హైకోర్టుకు అధికారికంగా సమర్పించనున్నారు. శబరిమల ఆలయానికి సంబంధించిన సంప్రదాయ నియామకాలన్నింటికీ కేరళ హైకోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో, న్యాయస్థానం ఆమోదం అనంతరం మాత్రమే ఈ నియామకం అమల్లోకి రానుంది. మలయాళ క్యాలెండర్‌లో చింగం మాసం తొలి రోజు అయిన ఆగస్టు 16న బ్రహ్మదత్తన్ ప్రధాన తంత్రిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. నిపుణుల కమిటీ నివేదిక ఆధారంగానే నిర్ణయంబ్రహ్మదత్తన్‌కు తాంత్రిక విద్యలో సంపూర్ణ ప్రావీణ్యం ఉందని, ఆలయ ఆగమ సంప్రదాయాలపై విశేష అవగాహన కలిగి ఉన్నారని ముగ్గురు సభ్యులతో కూడిన నిపుణుల కమిటీ నివేదిక సమర్పించింది. అక్కిరామోన్ కాళిదాస్ భట్టతిరిపాడ్, తరాయిల్ కుజిక్కట్టు అగ్నిశర్మన్ వాసుదేవన్ భట్టతిరి, కడియకోల్ సుబ్రహ్మణ్యన్ నంబూతిరి సభ్యులుగా ఉన్న కమిటీ బ్రహ్మదత్తన్ విద్యాభ్యాసం, తాంత్రిక శిక్షణ, పూజా విధానాల నిర్వహణ సామర్థ్యాన్ని సమగ్రంగా పరిశీలించింది.ఆయన తాంత్రిక విద్యను సంప్రదాయ గురుకుల పద్ధతిలో అభ్యసించడమే కాకుండా, అనేక సంవత్సరాలుగా శబరిమలలో తన తండ్రికి సహాయకుడిగా సేవలందిస్తూ ఆలయ దినచర్యలు, మండల మకరవిళక్కు మహోత్సవాలు, ప్రత్యేక పూజలు, హోమాలు, యాగాలు, ప్రాయశ్చిత్త క్రతువుల నిర్వహణలో ప్రత్యక్ష అనుభవాన్ని సంపాదించినట్లు కమిటీ స్పష్టం చేసింది. ఆలయ సంప్రదాయాలను కొనసాగించే అర్హత పూర్తిగా ఉన్నందున ఆయన్నే ప్రధాన తంత్రిగా నియమించాలని కమిటీ ఏకగ్రీవంగా సిఫార్సు చేసింది. అనారోగ్యంతో పదవి నుంచి తప్పుకున్న రాజీవర్కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రస్తుత ప్రధాన తంత్రి కందరారు రాజీవర్, ఇకపై బాధ్యతలు నిర్వర్తించడం సాధ్యం కాదని పేర్కొంటూ ట్రావెన్‌కోర్ దేవస్వోమ్ బోర్డు అధ్యక్షుడు కె. జయకుమార్‌కు లేఖ రాశారు. తన స్థానంలో తన కుమారుడు బ్రహ్మదత్తన్‌ను నియమించాలని ఆయన అధికారికంగా విజ్ఞప్తి చేశారు. కుటుంబ సంప్రదాయం, ఆలయ ఆచారాలు, నిపుణుల కమిటీ నివేదికలను పరిగణనలోకి తీసుకున్న బోర్డు ఆయన విజ్ఞప్తిని ఆమోదించింది. తాబ్దాల సంప్రదాయానికి కొ న సా గిం పు గా శ బ రి మ ల లో ప్రధాన తంత్రి పదవి సాధారణ నియామకం కాదు. ఇది తళమోన్ మఠం కుటుంబానికి చెందిన వారసత్వ హక్కుగా కొనసాగుతున్న అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక బాధ్యత. ఈ కుటుంబానికి చెందిన అనంతరం కందరారు రాజీవర్ ప్రధాన తంత్రులుగా సేవలందించారు. ఇప్పుడు శబరిమల దేవప్రశ్నలో పేర్కొన్న పరిహార క్రతువులు, ప్రాయశ్చిత్త పూజలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని బోర్డు నిర్ణయించింది. ఆలయ పవిత్ర తీర్థకుళం (పుష్కరిణి) దిశ వాస్తు శాస్త్రానికి అనుగుణంగా లేదని, ఆలయ పరిసరాల్లో కొన్ని ఆధ్యాత్మిక ఉన్నాయని దేవప్రశ్నలో పేర్కొనబడింది.దేవప్రశ్న నివేదికలో సూచించిన దాదాపు 40 రకాల పరిహార క్రతువులు, ప్రాయశ్చిత్త పూజలు, ప్రత్యేక హోమాలు, శాంతి కర్మలు, వేద...

# వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**పెండింగ్ కూలీల వేతనాలు త్వరలో విడుదల - కలెక్టర్ హామీ**

**తాడూర్/నాగర్‌కర్నూల్, జులై 29 (వుదయం ప్రతినిధి) :**

నాగర్‌కర్నూల్ నియోజకవర్గ పరిధిలోని తాడూర్ మండలం గుంతకోడూరు గ్రామంలో వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ పథకం ద్వారా చేపడుతున్న ఫామ్ పౌండ్ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ బుధవారం పరిశీలించారు.రైతులకు వ్యవసాయానికి అనుబంధంగా అదనపు ఆదాయ వనరులు కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ కార్యక్రమం పురోగతిని క్షేత్రస్థాయిలో పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.గుంతకోడూరు గ్రామానికి చెందిన రైతు చంద్రయ్య వ్యవసాయ క్షేత్రంలో సుమారు 15×15 చదరపు పరిమాణంలో నిర్మిస్తున్న ఫామ్ పౌండ్‌ను కలెక్టర్ సందర్శించి పనుల నాణ్యత, పురోగతి, అమలు తీరును స్వయంగా పరిశీలించారు. సంబంధిత అధికారులను పనులు ఏ దశలో ఉన్నాయని, రోజువారీ ఎంతమంది కూలీలు పనిచేస్తున్నారని, నిర్ణీత గడువులోపు పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.పనుల్లో ఎలాంటి జాప్యం చోటుచేసుకోకుండా వేగవంతంగా, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ పనుల పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షించాలని సూచించారు.అనంతరం రైతు చంద్రయ్యతో మాట్లాడిన కలెక్టర్, ఫామ్ పౌండ్ పూర్తయిన తర్వాత అందులో చేపల పెంపకం చేపట్టే ప్రణాళిక గురించి తెలుసుకున్నారు. చేపల పెంపకానికి అవసరమైన సాంకేతిక సూచనలు, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, సబ్సిడీలపై సందేహాలు ఉంటే మత్స్యశాఖ, వ్యవసాయశాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు. ఫామ్ పౌండ్ల ద్వారా సాగునీటి వినియోగం మెరుగుపడటంతో పాటు చేపల పెంపకం ద్వారా రైతులకు అదనపు ఆదాయం లభిస్తుందని తెలిపారు. పనుల వద్ద విధులు నిర్వహిస్తున్న ఉపాధి కూలీలతో కూడా కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గత మూడు



నెలలుగా తమకు కూలి వేతనాలు అందడం లేదని కూలీలు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, MGNREGS నుంచి వికసిత్ భారత్ గ్యారెంటీ పథకానికి మార్పు జరిగిన నేపథ్యంలో నిధుల విడుదలలో జాప్యం ఏర్పడిందని కలెక్టర్ వివరించారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలను త్వరితగతిన విడుదల చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నామని, కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. కూలీల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.